RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 09 ఏప్రిల్ 2026 గురువారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:261

జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి)భారత్‌లో రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్ ప్రొఫెసర్ క్వాసి ఒబిరి-డాన్సో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హైకమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తొలిసారిగా హైదరాబాద్‌కు వచ్చారు.ఈ భేటీలో పరస్పర సహకారం, సుహృద్భావ సంబంధాలపై చర్చించారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని హైకమిషనర్ అభిలషించారు. ప్రధానంగా విద్య, శాస్త్ర సాంకేతిక, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

బిఆర్ఎస్ నేతల అవినీతి బురదను మాకు అంటించాలని చూస్తున్నారా?

వార్తా 3 లో

సమాజాభివృద్ధికి చేసే కార్యక్రమాలను ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సమాజాభివృద్ధికి చేసే కార్యక్రమాలను ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని ముఖ్యమంత్రి గారు అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని తెలిపారు.

రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలని కోరారు.

సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున దీని కోసమే తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నియమించామని ముఖ్యమంత్రి గారు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆ అధికారితో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్య, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని ముఖ్యమంత్రి గారు సూచించారు.ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు.

కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్య, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.

సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్ , రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షాయణి అళ్ల , యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి

సురేందర్ రావు , గోరుకంటి ఫల్గుణ్ రావు , మేఘా గ్రూప్ నుంచి సుధా రెడ్డి , అపోలో ఆసుపత్రుల గ్రూప్ నుంచి అపర్ణా రెడ్డి , కామినేని భాస్కర్ రెడ్డి ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి , NAADAM ఫౌండేషన్ నుంచి పగిడిపాటి దేవయ్య , రుద్రమదేవి , ఎంపీ వేం నరేందర్ రెడ్డి , సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి , విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా , విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే , సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేనపాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

కోఠిలో తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ల భవనాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

కోఠిలో తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ల భవనాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు.

మంత్రి మాట్లాడుతూ

ప్రభుత్వ డాక్టర్లు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.ముఖ్యంగా కోవిడ్ వంటి కష్ట సమయంలో వారి సేవలు మరువలేనివి.

ప్రజలకు సేవలు అందించే ప్రభుత్వ డాక్టర్లకు అవసరమైన సేవలను ప్రభుత్వం అందిస్తోంది.

తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మార్చాలని, ఉస్మానియా హాస్పిటల్‌కు నూతన భవనాన్ని నిర్మించాలని దశాబ్దాలుగా డాక్టర్లు అకాంక్షించారు.

వారి ఈ దశాబ్దాల ఆకాంక్షను నెరవేరుస్తూ.. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా మార్చాం.

గోషామహల్‌లో 26 ఎకరాల్లో సుమారు ?3000 కోట్లతో అత్యాధునిక ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపట్టాం. ఇది రాష్ట్ర ఆరోగ్య రంగంలో మరో మైలురాయి అవుతుంది.

గత రెండు సంవత్సరాల్లో ఆరోగ్య శాఖలో 10,327 నియామకాలు పూర్తి చేశాం. మరో 6,000 పైగా పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

నిన్ననే 174 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 692 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇచ్చాం.

భవిష్యత్తులో డాక్టర్లకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.

డీపీహెచ్, టీవీవీపీలో పనిచేస్తున్న స్పెషలిస్టులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అవకాశాలు కల్పించాం. జూనియర్ డాక్టర్ల స్టైపెండ్, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాలు 15% పెంచాం.

ట్రాన్స్‌ఫర్లు పారదర్శకంగా చేశాం. కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్స్ ఇస్తూ.. డాక్టర్లకు తమకు నచ్చిన పోస్టింగ్ ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాం.

కానీ, ప్రతి ఒక్కరూ హైదరాబాద్‌లోనే పోస్టింగ్ కావాలంటే ఎలా ఇవ్వగలం?

ట్రాన్స్‌ఫర్లు, డిప్యుటేషన్లు అంటూ వైద్య సేవలకు ఆటంకం కలిగించకండి.

హెచ్ఆర్, ఇన్‌ఫ్రా, ఎక్విప్‌మెంట్, డ్రగ్స్, డయాగ్నస్టిక్స్ వంటివన్నీ మేము సమకూర్చినా అంతిమంగా వైద్య సేవలు అందించాల్సింది మీరే. జిల్లాల్లో ఉన్న ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అందరం కలిసి కృషి చేద్దాం.డాక్టర్ల Genuine డిమాండ్లు అన్నీ మేము సానుకూలంగా పరిష్కరిస్తాం. మీరు ప్రజలకు సేవలు అందించడానికి సహకరించాలని మా విజ్ఞప్తి.

గిరిజన ప్రాంత సమస్యలపై అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయండి

హైదరాబాద్:.గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారంలో అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.

గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని, ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

మిగతా 2లో

ప్రజాబలం

09 ఏప్రిల్ 2026 గురువారం

హస్తినకు దీదీ...

ఈ దేశంలో మహిళా ప్రధానమంత్రిగా ఏకైక నాయకురాలు శ్ ఇందిరా గాంధీ ఉండేవారు. ఆమె ఐరన్ లేడీగా బలమైన ముద్ర వేసుకున్నారు. పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ మరోసారి అధికారంలోకి తీసుకురావాలని మమతా బెనర్జీ కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరుగుతున్నారు. ఆమెను ఎలాగైనా అధికారంలో నుంచి దించి కాషాయపు జెండా ఎగరేయాలని బీజేపీ ప్రతి వ్యూహాలతో ప్రయత్నాలు చేస్తోంది1966 నుంచి 1977 దాకా ఏకంగా 11 ఏళ్ళ పాటు కంటిన్యూస్ గా దేశాన్ని పాలించిన ఇందిర బలమైన నాయకురాలిగా జాతీయంగా అంతర్జాతీయంగా ఎదిగారు. ఇక 1980 నుంచి 1984లో మరణించేంతవరకు మరో అయిదేళ్ల పాటు ప్రధానిగా పాలించారు. మొత్తంగా 16 ఏళ్ల పాటు దేశాన్ని ఇందిరాగాంధీ ఏలారు. ఆమె తరువాత మరో మహిళ ఈ దేశంలో ప్రధాని పీఠం ఎక్కలేదు. అయితే ఇపుడు ఒక మహిళా నేత పేరు ఈ పదవి కోసం గట్టిగా వినిపిస్తోంది. ఆమె ఎవరో కాదు బెంగాల్ ప్రజల చేత దీదీ అని పిలిపించుకుని ముమ్మారు పశ్చిన బెంగాల్ కి ముఖ్యమంత్రిగా పనిచేసి వరుసగా నాలుగవ సారి గెలిచి రికార్డు బద్ధలు కొట్టాలని చూస్తున్న తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ. బెంగాల్ లో ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తృణమూల్ కాంగ్రెస్ కీలక నేత అభిషేక్ బెనర్జీ ఒక సభలో మాట్లాడుతూ పాకిస్తాన్ ని ఉద్దేశించి హెచ్చరికలు జారీ చేశారు. కోల్ కటా మీదకు వస్తామని ఇళ్లలో దాడి చేస్తామని పాక్ పాలకులు అంటున్నారని కానీ తామే పాకిస్తాన్ మీదకు వెళ్ళి వారి సంగతి తేలుస్తామని వార్నింగ్ ఇచ్చారు. మమతా బెనర్జీ ఇండియా కూటమి తరపున కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత ఇది తప్పకుండా జరుగుతుందని ఆయన స్పష్టంగా చెప్పారు. దీనిని బట్టి చూసిన వారు మమత ఇండియా కూటమి తరపున ప్రధాని అభ్యర్థిగా ముందుకు వస్తున్నారా అన్న చర్చిస్తున్నారు.మూడు సార్లు బెంగాల్ సీఎం గా ఉన్న మమత 2026 ఎన్నికల్లో కనుక గెలిస్తే 2029 నాటికి ఆమె జాతీయ రాజకీయాల్లోకి వస్తారు అన్న చర్చ సాగుతోంది. మమత చూపు అపుడు ఢిల్లీ మీదనే ఉంటుందని అంటున్నారు. ఆ మాటకు వస్తే చాలా కాలంగా మమత జాతీయ రాజకీయల మీద ఆసక్తిగా ఉన్నారని అంటున్నారు. ఇక ఇండియా కూటమిలో కాంగ్రెస్ పెద్ద పార్టీగా ఉంది. ఆ తరువాత తృణమూల్ కాంగ్రెస్ ఉంటుంది. అందులో మరో బలమైన పార్టీగా డీఎంకే ఉన్నా కూడా సీనియారిటీ అనుభవం అన్నీ కలసి మమత ఇండియా కూటమి నాయకత్వాన్ని కోరుకుంటారు అని అంటున్నారు. బెంగాల్ లో విజయం తరువాత ఆమె ఇండియా కూటమి బాధ్యతలు తీసుకుని మోడీ సర్కార్ మీద గట్టిగా పోరాడుతారు అని అంటున్న ఇక మహిళా రిజర్వేషన్ అన్నది 2029 ఎన్నికల్లో గెలిచేందుకు తమ పార్టీకి ట్రంప్ కార్డు అవుతుందని బీజేపీ భావిస్తోంది కానీ అదే సమయంలో దేశంలో లోక్ సభ సీట్లు 840 దాకా పెరిగితే మాత్రం అందులో మూడవ వంతు మహిళా ఎంపీలే ఉంటారు అన్నది మరచిపోరారు. అలా లెక్క తీస్తే 280 దాకా ఎంపీ సీట్లు మహిళలకు దఖలు పడతాయి. దాంతో మహిళలు కూడా ప్రధాని పీఠం మీద గురి పెట్టేందుకు అవకాశాలు అధికం అవుతాయని అంటున్నారు. ఇక ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా కూడా లీడ్ తీసుకుని బీజేపీ మీద పోరాటానికి మమత సిద్ధం అవుతారు అని అంటున్నారు. ఇండియా కూటమి నుంచి రేసులో : ఆ విధంగా డైనమిక్ లీడర్ షిప్ ని ఆమె ఇస్తారని తృణమూల్ కాంగ్రెస్ వర్గాలు అంటున్నారు. 292 సీట్లు ఉన్న పశ్చిమబెంగాల్‌లో మాట్రిజ్ ఓ సర్వే నిర్వహించింది. ఇందులో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇక్కడ పోటీ అంచనాలు అందనంతగా ఉంది. తాజా సర్వేలో పార్టీలే షేక్ అయ్యే అభిప్రాయాలు ప్రజలు చెప్పారు. ఈ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ 43 శాతం ఓట్లతో 140 నుంచి 160 సీట్లను గెలుచుకోగలదు. ప్రతిపక్ష భారతీయ జనతాపార్టీ 41 శాతం ఓట్లతో 130 నుంచి 150 సీట్లు గెలుచుకుంటుంది. రాష్ట్రంలోని ఇతర పార్టీలు 16 శాతం ఓట్లతో 8 నుంచి 16 సీట్లు గెలుచుకోగలవు. పశ్చిమ బెంగాల్‌లో 148 సీట్లు గెలుచుకున్న పార్టీ అధికారంలోకి వస్తుంది. ఈ అభిప్రాయ సేకరణలో టీఎంసీకి 2 శాతం స్వల్ప ఆధిక్యం ఉన్నప్పటికీ ఈ తేడా చాలా తక్కువగా ఉండటంతో ఎన్నికల చిత్రం ఏ క్షణంలోనైనా మారిపోవచ్చు. మమత తరువాత కీలక హోదాలో పార్టీలో ఉన్న అభిషేక్ బెనర్జీ ఈ వ్యాఖ్యలు చేశారు అంటే మమత కచ్చితంగా కాబోయే ప్రధానిగా ఇండియా కూటమి నుంచి రేసులో ఉంటారు అన్నది స్పష్టం అవుతోంది. ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు ఉంటే ఇండియా కూటమి సారధ్యం ఆమెకు దక్కడం కూడా కష్టమేమీ కాదు, మొత్తానికి ఇవన్నీ ఆలోచించే అభిషేక్ బెనర్జీ ఈ కామెంట్స్ చేసి ఉంటారని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

బంజారాలేక్‌ను పరిశీలించిన

-ఆక్రమణలపై ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్

-మామిడిపల్లిలో మాయమైన చెరువుల జాడపై కమిషనర్ ఆరా

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో బుధవారం పర్యటించారు. ముందుగా బంజారాహిల్స్ రోడ్డు నంబరు 01లోని తాజ్ బంజారా లేక్‌ను పరిశీలించారు. అనంతరం శంషాబాద్ మండలం మామిడిపల్లిలోని చెరువులు, వరద కాలువల ఆక్రమణలను పరిశీలించారు. తాజ్ బంజారా హోటల్ ముందున్న బంజారా లేక్ ఆక్రమణలకు గురవ్వడమే కాకుండా.. పూర్తిగా కలుషితమై దుర్గంధభరితంగా మారిందని స్థానిక ఎమ్మెల్యేదానం నాగేందర్ తో పాటు పరిసర ప్రాంత నివాసితుల ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఉన్నారు. చెరువులోకి నేరుగా మురుగు నీరు చేరడం.. పై నుంచి కొట్టుకు వచ్చిన ప్లాస్టిక్‌తో చెరువు సగానికి పైగా నిండి ఉండడాన్ని కమిషనర్ గమనించారు. ఒకప్పుడు మంచినీటి సరస్సుగా ఉన్న బంజారాలేక్ ఇలా దుర్గంధభరితంగా మారడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చెరువు ప్రస్తుతం హైదరాబాద్‌లోనే అత్యంత కలుషితమైన జలవనరుగా మారిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోనే రహదారి నిర్మించడం, వ్యర్థాలను పారబోయడంతో చెరువు ఉనికికి ప్రమాదం ఏర్పడినట్టయ్యిందన్నారు. కట్టమైసమ్మ దేవాలయానికి వెళ్లే దారిని కూడా ఆక్రమణదారులు మూసివేయడంపై భక్తుల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన తీవ్రంగా పరిగణించారు.

-పూర్తి స్థాయిలో విచరించి చర్యలు తీసుకుంటాం..

బంజారాలేక్ పై భాగంలో ప్రభుత్వ భూమి కూడా ఉంది.. ఆ భూమిని కాపాడడంతో పాటు.. చెరువు పునరుద్ధరణకు సంబంధించి సమగ్ర నివేదికను రూపొందిస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. నివాసాల జోలికి వెళ్లకుండా.. చెరువును పరిరక్షిస్తామని చెప్పారు. నాలాలను మూసివేసి వరద ముప్పునకు కారణమయ్యే నిర్మాణాలపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులతో పాటు ఆక్రమణలకు పాల్పడిన వారిని కూడా పిలిచి పారదర్శకంగా విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఈ చెరువు అభివృద్ధి విషయమై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తారని కమిషనర్ చెప్పారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే చెరువు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అంతకు ముందు అక్కడ కట్టమైసమ్మ ఆలయానికి వెళ్లే మార్గం లేకుండా తాజ్ బంజారా హోటల్ వాళ్లు నియంత్రిస్తున్నారని ఎమ్మెల్యేతో పాటు స్థానికులు పెద్దయెత్తున తరలి వచ్చి ఫిర్యాదు చేశారు. చెరువు పునురుద్ధరణను హైడ్రా చేపట్టాలని డిమాండ్ చేశారు. చెరువు పై ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడి పార్కుగా అభివృద్ధి చేయాలని పలువురు కోరారు.

-మామిడిపల్లిలో చెరువుల మాయంపై..

శంషాబాద్ మండలం మామిడిపల్లి పరిసరాల్లో నాలుగైదు చెరువులు మాయమయ్యాయని స్థానికులు హైడ్రా ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఒంగోని కుంట, కనకయ్యకుంట, మర్రివాణికుంట, ఎర్రకుంటలో కొన్నిటిని పూర్తిగా ఆక్రమించడాన్ని సీరియస్‌గా పరిగణించారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి.. ఇక్కడి చెరువులు, వరద కాలువల గురించి పూర్తి సమాచారం సేకరించాలని సూచించారు. ఈ చెరువులను కలుపుతూ సాగే వరద కాలువలను కబ్జా చేయడం లేదంటే ఇష్టానుసారం మూసేయడంతో వర్షాకాలం వరద ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితుల్లో నివాసాలు నీట మునుగుతున్నాయనే ఫిర్యాదులను కూడా పరిశీలించారు. ఆక్రమణదారులతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసి కబ్జాలను తొలగించాలని సూచిస్తామని.. లేని పక్షంలో హైడ్రా నేరుగా రంగంలోకి దిగుతుందని స్థానికులకు చెప్పారు. పూర్తి స్థాయిలో సమాచారం సేకరించాలని హైడ్రా అధికారులను కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు.

గిరిజన ప్రాంత సమస్యలపై అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయండి

మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు పెద్దపీట వేయాలి

గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రజా ప్రభుత్వం సంకల్పం

ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయండి

గిరిజన ప్రాంత సమస్యలపై అధికారులకు దిశ నిర్దేశం చేసిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్

మొదటి పేజీ తరువాయి

గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం పేద గిరిజనులు నివసించే ప్రతి ప్రాంతానికి చేరుకునే త్రోవ (రోడ్డు), నివసించేందుకు గూడు (ఇల్లు), అడవుల్లో చీకట్లు తొలగించే విద్యుత్ సౌకర్యం(కరెంటు), తాగునీటి కోసం బోర్లు వంటి ప్రాథమిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు.

ఈ మౌలిక సదుపాయాలే గిరిజనుల జీవన ప్రమాణాల పెరుగుదలకు పునాది అని పేర్కొన్నారు.

బుధవారం సచివాలయంలో గిరిజన ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలు, అటవీ శాఖ అధికారులు, గిరిజన ప్రాంతాల ప్రజాప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు.

గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వం మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ, అమలు దశలో ఎదురవుతున్న అడ్డంకులపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలంటే శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, కేటాయించిన నిధులు లక్ష్యానికి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. నిధులు ఉన్నా పనులు జరగకపోవడం సహించబోమని హెచ్చరించారు.

అటవీ భూములు, పోడు సాగు, ఫారెస్ట్ రైట్స్ చట్టం కింద హక్కుల పత్రాల జారీ విషయంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్నారు. అటవీ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేసి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి వేగంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అటవిని నమ్ముకొని జీవిస్తున్న గిరిజనలు వారికి కేవలం వ్యవసాయం ఒక్కటే ఆధారం కాబట్టి అటవీ చట్టం అనుసరించి వారికి ఎక్కడ వీలు అయితే అక్కడ వారికి వ్యవసాయం చేసుకునేలా సాగు భూమిని అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

గిరిజన యువతను ప్రభావితం చేస్తున్న కుల ధ్రువీకరణ సమస్యలపై మంత్రి ప్రత్యేక చొరవ చూపారు. హైకోర్టు అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి ఎస్టీ సర్టిఫికెట్ వ్యవహారంలో శాశ్వత పరిష్కారం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ధ్రువీకరణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సరళమైన విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

జిల్లాస్థాయిలో కలెక్టర్లు, ఐటీడీఏ అధికారులు, అటవీ, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక సమీక్షలు నిర్వహించి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఇసుక రవాణా సమస్యలు గిరిజనులకు అడ్డంకి కాకూడదని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైన చోట ప్రత్యేక అనుమతులు ఇచ్చి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. అలాగే తాగునీటి సమస్య నివారణకు కొత్త బోర్లు త్రవ్వడం, పాత వనరులను పునరుద్ధరించడం చేపట్టాలని ఆదేశించారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని మంత్రి నిర్ణయించారు. గిరిజన గ్రామాలను స్వయంగా సందర్శించి వాస్తవ పరిస్థితులను తెలుసుకుంటానని తెలిపారు.

ఈ నెలాఖరులోగా గిరిజన ప్రాంతాల్లో ముఖ్య సమస్యల పరిష్కారం దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు ప్రారంభించాలని మంత్రి గడువు విధించారు. ఒక ప్రాంత సమస్యను రాష్ట్రవ్యాప్తంగా వర్తింపజేయకుండా, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ గిరిజన సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించినందుకు మంత్రిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సమావేశంలో సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్యసాచి ఘోష్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణ , ఎమ్మెల్యేలు బాలు నాయక్, రామచంద్ర నాయక్, డా. చిక్కుడు వంశీకృష్ణ, మురళి నాయక్, కోవ లక్ష్మి, అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ అధికారులు, డిఎఫ్ఓలు ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

ఆన్యువల్ ఫైరింగ్ ప్రాక్టీస్లో భాగంగా పోలీసు అధికారులకు ఫైర్ నైపుణ్యత శిక్షణ

సంగారెడ్డి జిల్లా ఫైరింగ్ రేంజ్లో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహణ:, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి ఆన్యువల్ ఫైరింగ్ ప్రాక్టీస్లో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు అధికారులు విధి నిర్వహణలో నైపుణ్యతను మరింత మెరుగుపరుచుకునేందుకు ఫైర్ నైపుణ్యతపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా ఫైరింగ్ రేంజ్లో నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు అధికారులు ఆయుధాల వినియోగంలో నైపుణ్యతను పెంపొందించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమర్థంగా స్పందించేందుకు ఫైరింగ్ ప్రాక్టీస్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ శిక్షణలో జిల్లా పోలీసు అధికారులు అందరూ పాల్గొని, ఆయుధ వినియోగంపై ప్రాక్టికల్ అవగాహన పొందారు. పోలీసులు నిరంతరం శిక్షణ ద్వారా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ప్రజల భద్రత కోసం కట్టుబడి పనిచేయాలని ఎస్పీ జిల్లా పోలీసు అధికారులకు సూచించారు. అలాగే ప్రజలతో సానుభూతితో వ్యవహరించి, న్యాయం అందించే దిశగా కృషి చేయాలని, విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, సేవా భావం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రజల నమ్మకం పొందడం పోలీసుల ప్రధాన బాధ్యత అని, అది సాధ్యమవ్వాలంటే ప్రతి పోలీస్ అధికారి ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో పనిచేయాలని సూచించారు.

బిఆర్ఎస్ నేతల అవినీతి బురదను మాకు అంటించాలని చూస్తున్నారా?

కేసీఆర్, కేటీఆర్, హరీష్ అసత్యాలు ఆపకుంటే ఖబడ్దార్,నా తప్పులను నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా

నాదర్ గుల్ భూములపై కర్త కర్మ క్రియ బిఆర్ఎస్ ప్రభుత్వమే

2014లో ప్రారంభమైన వారి దోపిడీ 2023 వరకూ సాగింది,ఆ భూమిపై మేమే కోర్టుకు వెళ్లి కొట్లాడుతున్నాం

హరీష్‌రావు (అబద్దాల రావు) కేటీఆర్ (డ్రామారావు), కేసీఆర్ (శకుని మామ) పూర్తి అవినీతిపరులు

అధికారంలోకి రాకముందు వారి ఆస్తులు ఎంత? ఇప్పుడు వారి ఆస్తులు ఎంత?

అది గుమస్తా తెలంగాణ పేపర్, దాని ఆత్మ శకుని మామ

కల్వకుంట్ల కుటుంబ అవినీతికి ఆహోమ్- ఈహోమ్ అనే మైహోమ్ అండగా ఉంది

బురదపూసుకున్న అడవిపంది సింహానికి బురద అంటించే ప్రయత్నం,గజ్జికుక్కల్లాగే బిఆర్ఎస్ వ్యవహారం ఉంది.

రాఘువ కనస్ట్రక్షన్ మోచేతి నీరు తాగిన కీసీర్ కేటీఆర్ హరీష్‌రావులు గతం మరచిపోవద్దు

అబద్దాల హరీష్ రావు ఆరోపణలపై 'సింహం'లా విరుచుకుపడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వట్టినాగులపల్లి వివాదం మీ 'కుటుంబ పంచాయితీ'.. ప్రభుత్వానికి ఏం సంబంధం?

కొత్వాల్‌గూడ క్రషర్‌పై అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు

హైదరాబాద్ :- ఇటీవలి కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపైనా, పలువురు మంత్రులపైనా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ డైరెక్షన్‌లో హరీష్‌రావు, కేటీఆర్‌లు చేస్తున్న పలు ఆరోపణలపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా స్పందించారు. బుధవారం నాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు శ్రీమతి సీతక్క, పొన్నంప్రభాకర్ , ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, సామెల్ , బి.లక్ష్మారెడ్డి, శ్రీ గణేష్, రాంమోహన్ రెడ్డి తదితరులతో కలిసి తనదైన శైలిలో బిఆర్ఎస్ పై విరుచుకుపడ్డారు.

శకుని మామ కేసీర్ డైరెక్షన్‌లో అబద్దాల హరీష్‌రావు, డ్రామారావు కేటీఆర్ లు మా ప్రభుత్వం, మా మంత్రులపై సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

గత పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని కొల్లగొట్టి, ఒంటి నిండా అవినీతి బురద పూసుకున్న అబద్ధాల రావు, డ్రామా రావు, శకుని మామలు.. ఇప్పుడు ఆ బురదను ప్రజా ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నారని రె మంత్రి ధ్వజమెత్తారు. నాదర్గుల్, వట్టినాగులపల్లి మరియు కొత్వాల్‌గూడ అంశాలపై మంత్రి ఆధారాలతో సహా ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టారు

మంత్రి పొంగులేటి మాటల్లో…

"నాదురుగుల్ లో సర్వే నెంబర్ 613 నాదురుగుల్ గ్రామంలో, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా. ఇందులో ఉన్న 373 ఎకరాల 13 గుంటలు. ఇది ప్రైవేటు భూమిగా, కొన్ని సందర్భాల్లో 2004 నుంచి గవర్నమెంట్ భూమిగా, రకరకాలుగా అనేక కోర్టుల్లో దీన్ని కొట్లాడటం జరిగింది. ఒకసారి ప్రైవేటు పార్టీ గెలవడం, ఒకసారి ప్రభుత్వం గెలవడం, హైకోర్టులకు పోవడం, పోలీసు సపోర్ట్ కోర్ట్ డైరెక్షన్ తెచ్చుకోవడం ఆ నాటి ప్రభుత్వంలో కొన్నిజరిగాయి. దీంట్లో గమనించాల్సిన విషయం ఉంది. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం యునైటెడ్ ల్యాండ్ మార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ఫా ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఒమెగా డెవలప్మెంట్స్ వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే మూడు సంస్థలకు 1-9-2014 నాడు మీ ప్రభుత్వంలోనే నాదురుగుల్ గ్రామాన్ని613 సర్వే నెంబరులో రిజిస్ట్రేషన్ చేసింది మీరు కాదా? ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసింది మీరు కాదా? ఈ రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను 2016 సెప్టెంబర్ 24 మ్యుటేషన్ చేసింది మీ ప్రభుత్వంలో కాదా? 2014లో కానీ, 2016లో కానీ ప్రభుత్వం ఎవరున్నారు? అధికారంలో ఎవరున్నారండి అబద్ధాల రావు గారు? ఇందాక చెప్పిన మూడు కంపెనీలకు ఫైల్ నెంబర్ బి/1351/2/2021-1-1, 2021-2, 2021-3, 2011-3 వీళ్లకు మ్యుటేషన్ చేసింది మీ ప్రభుత్వంలో అవునా కాదా? ప్రతిదీ వివరాలతో కూడిన డాక్యుమెంట్ ఇస్తాను. ఇది మీ ప్రభుత్వంలో మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ జరిగితే ప్రస్తుత ప్రభుత్వానికి ఏమిటి సంబంధం?

అంతేకాదు ఈ డ్రామాలరావు , ఈ అబద్ధాల రావు గారు ఎంత పచ్చి అబద్ధాలు ఆడుతున్నారో చెబుతా. 10-02-2021 గూగుల్ మ్యాప్.. చూడండి. ఇక్కడ అప్పటికీ ఏమి ఏర్పాటు చేయలేదు. ఏ రేకులు పెట్టలేదు. ఏ రోజు వేయలేదు. అదే విధంగా 05-12-2021 ఈ గూగుల్ మ్యాప్ లో కలర్ తో కొన్ని ప్రాంతాల్లో మొదలుపెట్టాడు. రేకులు కట్టడం, రోడ్లు వేయడం మొదలుపెట్టాడు. 5-12-2021 నేను చూపించే ప్రతిదీ మీకు గూగుల్ లో కనిపిస్తుంది. నేనేమి మానిప్యులేట్ చేసేది కాదు. నా ప్రభుత్వం, నా అధికారులు తయారు చేసిచ్చింది కాదు. అదే విధంగా 5-1-2022 రేకులు, రోడ్లు వేసింది గూగుల్ పిక్చర్ లో కనిపిస్తుంది. 17-11-2022లో పూర్తిగా కలర్ తో మీకు స్పష్టంగా కనిపిస్తుంది. దీన్ని 2022-11 నెలలో పూర్తిగా మీ టైంలో షీట్లు పెట్టి దానికి పూర్తిగా రోడ్లు వేసింది మీ ప్రభుత్వంలో కాదా? ఎవరున్నారండి అధికారంలో ఆ నాడు అబద్ధాలు రావు గారు, డ్రామా రావు గారు. 2022 నవంబరులో మీ దొర పాలనే ఉంది కదా? ఇది నేను తయారు చేసింది కాదు కదా? ఇలా ప్రతి మ్యాపులో ప్రజాప్రభుత్వం వచ్చే వరకు ఐదు మ్యాపులు తెప్పించాను. ప్రతి మ్యాపులో 373 ఎకరాల 22 గుంటలకు నీ దొరల పాలనలోనే పూర్తిగా రేకులు పెట్టించింది మీరు. దాన్ని ఈ ప్రభుత్వం మీద ఈ మంత్రి మీద నిందలు మోపుతావా? ఎవరేశారు రేకులు? రిజిస్ట్రేషన్ ఎవరి టైంలో జరిగింది? మ?యుటేషన్ ఎవరి టైంలో జరిగింది?

ఇంకో విచిత్రం ఏమిటంటే.. వాళ్లు నాలా చేయమంటే మేము చేయమన్నాం, నాలా చేయం అన్నందుకు కోర్టుకు పోయారు. కోర్టుకు పోయి కొట్లాడినం అంటున్నారు. కోర్టుకు 2022లో ఎస్ఎల్పీ నెంబర్ 15415-2022లో వారు సుప్రీంకోర్టుకు పోతే ఆ ఎస్ఎల్పీకి 2022లో పోతే మీ ప్రభుత్వం ఉన్నంత వరకు కౌంటర్ వేయలేదు. అంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 17-03-2025 ముఖ్యమంత్రి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రెవెన్యూ కేసులు ఏ కోర్టులో పెండింగ్ ఉంటున్నాయని పరిశీలించిన తరువాత, దీని మీద ప్రభుత్వ పక్షాన పూర్తిగా కౌంటర్ మా ప్రభుత్వం తరువాత వేసింది. మా ప్రభుత్వం వచ్చిన ఇది ప్రభుత్వ స్థలము, దీన్ని నాలా చేయలేము అని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మేమేశాం. మీరు వేయలేదే? కౌంటర్ వేసింది మేము. దీనిపై కొట్లాడుతుంది మేము.

మరొక విచిత్రం ఇది గుమస్తా తెలంగాణ పేపర్. ఈ గుమస్తా తెలంగాణ శకుని మామ ఆత్మది. శకుని మామ ఆత్మ గుమస్తా తెలంగాణలో కొట్లాడుతుంటది. ఈ గుమస్తా తెలంగాణలో హెడ్ లైన్ చూశారు. ఈ జాగీర్ లోకి మెగా ఎంట్రీ. ఈ జాగీర్ లోకి మెగా ఎంట్రీ అని గుమస్తా తెలంగాణలో బ్యానర్ ఐటం రాస్తారు. రాసి మూడో రోజు ఈ ఐటం రాసిన మూడో రోజే మళ్లీ బ్యానర్ ఐటం. పొంగులేటి ఈ స్థలం కబ్జా. మొదటి రోజు మెగా కబ్జా అని రాస్తావ్, మూడో రోజు పొంగులేటి కబ్జా అని రాస్తావ్. దీంట్లో ఆంతర్యం ఏమిటి? నాకు తెలిసి ఈ మెగా ఆత్మ, ఈ శకుని ఆత్మ, ఈ శకుని పార్టీకి ఈ మెగా ఏం చేసిందో మీకు తెలియంది కాదు. ఐతే ప్రభుత్వం మారిన తరువాత ఆ ప్రభుత్వం దిగిపోయి ప్రజాప్రభుత్వం వచ్చిన తరువాత ఈ మెగా ఈ ల్యాండ్ ను చేసుకుంటే వారికున్న డీల్స్ ఎవైతే ఇవ్వము అని బ్యానర్ వేసి రెండో రోజు.. ఈ గుమస్తా పేపర్ శకుని కొడుకు, అబద్ధాల రావు ఈ మెగా అధినేత రహస్యంగా కలుసుకున్నారు. మీ వాటా మీకొస్తది.మీకిచ్చేది మీకిస్తామని సెటిల్ అయిన తరువాత, దాన్ని తిప్పి ఈ ప్రభుత్వం మీద, ఈ మంత్రి మీద నింద మోపుతారు. మరి అబద్ధాల రావు రోల్ ఏంటంటే.. శకుని మామ, వారి కుటుంబమే షేర్ చేసుకుంటే నా పరిస్థితి ఏమిటని ఈ అబద్ధాల రావు రంగంలోకి వచ్చి దీనిపై వానర సైన్యాన్ని వేసుకొని, ఈ ల్యాండ్ 373 ఎకరాలు ఈ ప్రభుత్వం 7వేల కోట్లు మింగింది అంటడు. అసలు నాదర్గుల్ ల్యాండ్ కి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నిషేధిత జాబితాలో 22ఏలో ఉన్నదా అంటే.. యాజిటిజ్ గా ఉంది. ప్రభుత్వం ఎక్కడా మార్చలేదు. ఫుల్‌స్టాప్, కామా పెట్టలేదు. మేమేమి క్లియర్ చేశామా అంటే చేయలేదు. మరి ఎట్ల ఊహించి ఇదంతా చేస్తున్నావు. నీ బాగోతం ఎక్కడ బయటపడుతుందోనని, పదేండ్లలో చేసిన బాగోతం ఎక్కడ బయటకొస్తుంది. రోజుకొ అబద్ధం కల్పించుకొని ప్రజల మధ్య తిరగడం తప్ప.. ఇందులో అసత్యం, సత్యం ఎంత ఉందో.. నేను చూపించిన ఆధారాల ప్రకారం, అబద్ధాల రావు, డ్రామారావు, వారి అధిపతి శకుని మామ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

అంటే నీకు కమిషన్ వచ్చినంత వరకు నీ ప్రభుత్వంలో, మీ కుటుంబానికి సంబంధించిన ఆస్తుల పంపకం విషయం వచ్చే వరకు, అవి పరిష్కరించుకునే వరకు డ్రామారావు, అబద్ధాల రావు, శకుని, శకుని కూతురికి కూడా ఇవ్వాల్సిన వాటాలు ఇవ్వరు. కూతురుకైనా, ఏ ఒక్క ఆరోపణలకైనా అబద్దాలరావు సమాధానం చెప్పాడా? కాళేశ్వరం, డైరీల గురించి ఎత్తుకుంది. ల్యాండ్ లు ఎలా కబ్జా చేసిందో ఎత్తుకుంది. దేనికైనా సమాధానం చెప్పిండా ఆ శకుని మామ కూతురుకు. నేను వేసే ప్రశ్నలు కాదు. నాదర్గుల్ ల్యాండ్ కు సంబంధించిన దాంట్లో రిజిస్ట్రేషన్ 2014 నీ ప్రభుత్వంలో జరిగింది. 2016 మ్యుటేషన్ చేసింది మీ ప్రభుత్వం. ఎస్ఎల్పీలో 2022లో కౌంటర్ వేయకుంటే, 2026లో కౌంటర్ వేసి కొట్లాడుతుంది మేము. 2021 నుంచి 2022 చివరి వరకు దాని చుట్టూ రేకులు పెట్టించి రోడ్లు వేయించింది మీ టైంలో. ఈ ప్రభుత్వానికి ఏం సంబంధం? ఎందుకు ప్రభుత్వంలోని మంత్రులను, నన్ను ఎందుకు లాగుతున్నావు?

ఇంకో విచిత్రమైన ఆరోపణలు చేస్తున్నారు దీంట్లో.. నా కొడుకు హర్షా రెడ్డి గురించి చెబుతాడు. దీంట్లో పార్టనర్ అంటాడు. ఏ మూడు కంపెనీలు దీంట్లో పార్టనర్లు అంటున్నాయో, ఏ కంపెనీలో ఈ భూమిని క్లెయిమ్ చేస్తున్నాయో, ఆ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలలో నా భార్య కానీ, నా కొడుకు కానీ, నా కుటుంబ సభ్యులు కానీ ఎవరైనా ఉంటే.. ఛాలెంజ్.. అబద్ధాలు రావు.. ఏదో మ్యాటర్ తీసుకొచ్చి, అవుట్ డేటెట్ కేస్ తెచ్చి, దాన్ని ఇదిగో అని అబద్ధాన్ని పేపర్ చూపించి చిత్రీకరించొద్దని ఖబర్దార్ అని వేదికగా హెచ్చరిస్తున్నా.

ఇక రెండో అంశం వట్టినాగులపల్లిది.. ఇదొక బాగోతం. ఇదొక పచ్చిబూతు. ఇది షా కుటుంబానికి సంబంధించిన కుటుంబ పంచాయితీ. వారందరూ కుటుంబ సభ్యులు. ఎప్పుడో 60-70 సంవత్సరాల క్రితం కొనుకున్న భూమి. కుటుంబానికి సంబంధించిన భూమిలో ఒక పార్టనర్ దగ్గర ఆ ప్రభుత్వానికి సంబంధించిన వాళ్ల టైంలో జరిగింది ఏదైతే ఉందో.. వట్టినాగులపల్లి కుటుంబ విషయాన్ని ప్రభుత్వానికి అంటగడతారు. ప్రభుత్వ మంత్రులకు, కుటుంబ సభ్యులకు అంటగడతారు. అక్కడ యదార్థం ఏంది? దాంట్లో నీ స్వార్థం ఏంటి? ఏ లాభ ఆక్షేపణ లేకుండా ఈ అబద్ధాల రావు కానీ,ఈ డ్రామాల రావు కానీ, శకుని మామ కానీ లాభ ఆక్షేపణ లేకుండా పుల్ల తీసి ఇటు పెట్టరు. వారికొచ్చిన లాభమేంటో చెబుతాను. షా కుటుంబానికి సంబంధించిన ఒక కుటుంబ సభ్యుడి దగ్గర ఒక కంపెనీ డెవలప్మెంట్ తీసుకుంది. ఆ కంపెనీలో నా కొడుకు కూడా భాగస్వామి. ఆ కంపెనీ డెవలప్మెంట్ కు తీసుకుంటే, ఆ డెవలప్మెంట్ కు సంబంధించిన షా కుటుంబానికి సంబంధించిన ఆస్తి.. ప్రజలంతా వివరాలను చూడాల్సిందిగా విన్నవిస్తున్నా. ఇది వట్టినాగులపల్లిలో వారు చెబుతున్న భూములు. ఈ భూముల్లో ఏందయ్యా అంటే.. మ్యాప్‌లో గ్రీన్ కలర్ సంబంధించినది. ఆ హోమ్, ఈ హోమ్ అని పెద్ద రియల్ ఎస్టేట్ కంపెనీ ఉంది కదా.. అబద్ధాల రావు, డ్రామారావు, శకుని మామకు సంబంధించిన సంస్థ ఆ హోమ్, ఈ హోమ్ అని ఒకటి ఉంటుంది. దానికి సంబంధించిన సంస్థ ఈ గ్రీన్ కలర్ కు సంబంధించింది డెవలప్మెంట్ తీసుకుంది. ఈ బ్లూకలర్ కు సంబంధించింది ఇంకొకరు తీసుకున్నారు. దాంట్లో నా కొడుకు ఒక భాగస్వామి. ఒక ఈ రెడ్ కలర్ కు సంబంధించింది షా కుటుంబం పంచాయితీ ఉంది. అది వారి అన్నదమ్ములది. దీంట్లో ఆనాడు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఓఆర్ఆర్ ఏర్పాటు చేసేటప్పుడు, ఓఆర్ఆర్ లో సర్వే నెంబర్లకు చెందని కొంత ఆస్తి ప్రభుత్వం సేకరించింది. సేకరించినప్పుడు భూమి తగ్గింది. భూమి ప్రభుత్వం తీసుకున్న తరువాత ఏదైతే బలవంతులు ఉంటారో, ఎవరైతే అధికార పార్టీ అండ ఉంటదో, వారిది నాదని ఫెన్సింగ్ వేసుకొని డిమార్కేషన్ చేసుకుంటారు. అలా చేసుకున్నదే ఈ గ్రీన్ పార్ట్. ఆ హోమ్, ఈ హోమ్ అనే కంపెనీ ఒక ఓనరు దగ్గర నుంచి చేసుకుంది. షా కమ్యూనిటీకి సంబంధించింది కాదు. ఈ ఆ హోమ్ ఈ హోమ్ ఏదైతే ఉందో.. వీళ్ల కోసమని ఈ ఓఆర్ఆర్ పోయిన భూమి తమకు సంబంధం లేదు. మా బిట్ ఇదని ఈ గ్రీన్ పార్ట్ కు సంబంధించిన 21 ఎకరాల 28 గుంటలు పొజిషన్ లోకి వచ్చారు. ఎప్పుడైతే ఓఆర్ఆర్ పోయిందో. అది పోయిన తరువాత ఆ ఓఆర్ఆర్ వాళ్ల షేర్ డిలీట్ చేసుకోకుండా ఆ కుటుంబంలో వచ్చిన సమస్య. దానికి ప్రభుత్వానికి సంబంధం లేదు.

19-08-2023 నాడు సుప్రీం కోర్టు ఆదేశాలనుసారం, ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగా ఈ భూమిని ఆ శకుని మామకు సంబంధించిన ఆ హోమ్, ఈ హోమ్ అనే కంపెనీ డెవలప్మెంట్ కు తీసుకున్న భూమిని నాలా కన్వర్షేన్ ఆ నాటి ప్రభుత్వం చేసింది. ఎన్నికలకు 15 రోజుల ముందు. చేసి దాంట్లో అనేక లావాదేవీలు పెట్టుకొని దాన్ని చుట్టూ ఫెన్సింగ్ చేశారు. రేకులు పెట్టారు. పెట్టి దాన్ని పొజిషన్ లో తీసుకున్నారు. అమాయకుడైన సర్వే నెంబర్ 245, షాకు సంబంధించిన కుటుంబ సమస్య ఏదైతే ఉందో.. ఈ భూమి అతన్ని రెచ్చగొట్టి దాన్ని పరిపరి విధాలుగా చిత్రీకరించారు. దానికి కారణంగా గ్రీన్ లో రావలసిన లావాదేవీలు, యదార్థంగా పోయిన భూమి తగ్గితే వారి షేర్ తగ్గుతుంది. అందుకే షేర్ తగ్గుతుందనే లక్ష్యంతో షా ను రెచ్చగొట్టి ఈ రాద్ధాంతమంతా చేసి.. దీంట్లో ప్రభుత్వానికి, ప్రభుత్వ పెద్దలకు సంబంధం ఉందని దీనికో రంగు వేస్తాడు. దీంట్లో ఇంకో పచ్చి అబద్దాం ఆడుతాడు. ఇది పల్లవి షా ఎవరైతే రెడ్ కలర్ కు సంబంధించిన ఓనర్లలో ఒక ఓనర్ కూతురు. ఆమె డిస్ట్రిక్ట్ కలెక్టర్ కు లెటర్ రాశారు. సర్వే చేయాల్సిన నోటీసు మాకు అందింది. అసలు ఈ సర్వేకు సంబంధించిన మా భూమి ఇది అని ఆమె నోటీసు అందినట్లు ఆక్నాలెడ్జ్ మెంట్ కు సంబంధించిన విషయం లెటరులో ఉంది. ఆమె స్వయంగా రాసిన లెటర్. వీరేమంటారంటే అసలు వాళ్లు నోటీసు ప్రభుత్వం సర్వే చేస్తున్నట్లు ఇవ్వలేదు. సర్వే చేసేది షా కుటుంబానికి తెలియదని విచిత్రమైన ఆరోపణలు చేస్తున్నారు. అసలు రహస్యంగా మళ్లీ చెబుతున్నా, దీంట్లో నా కొడుకు కేవలం డెవలప్మెంట్ కు తీసుకున్న కంపెనీలో పార్టనర్. అది డెవలప్మెంట్ కు తీసుకున్నాం తప్ప కొనలేదు. దాన్ని సర్వే చేయడానికి నోటీసు ఇస్తుందన్నది వారు. దీంట్లో అబద్ధాల రావు, డ్రామా రావు కంపెనీ ఎంటర్ అవ్వడానికి కారణం ఆ హోమ్, ఈ హోమ్ కు సంబంధించిన కొంత భూమి ఓఆర్ఆర్ పోయింది తగ్గితే, కోరేటర్ తగ్గుతందని దాన్ని ప్రభుత్వంపై రుద్దడం బాధాకరం. గౌరవ కోర్టులో వివాదం ఉంది. కోర్టు ఏ రకమైన తీర్పు ఇస్తే ప్రభుత్వం ఆ తీర్పుకు కట్టుబడి ఉంటుంది. దీంట్లో ప్రభుత్వం ప్రత్యేకమైన ఇంట్రెస్ట్ ఏమి ఉండదు.

కొత్వాల్‌గుడా విషయంలో అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం మీద ఎలా అబద్ధాలు మాట్లాడాడో.. అది కూడా పచ్చిఅబద్ధాలు. అబద్ధాల రావు గురించి ఇది కూడా చెప్తా. దీంట్లో, ఏదైతే కొత్వాల్ గూడలో క్రషర్ కు సంబంధించిన సబ్జెక్ట్. రాఘవ కన్ స్ట్రక్షన్ హైదరాబాద్ లో రేడియల్ రోడ్డు చేస్తోంది. ఆ రేడియల్ రోడ్డు డిపార్టుమెంట్ కు తిరుమల కన్ స్ట్రక్షన్ మెటల్ సప్లై చేస్తోంది. 2007 నుంచే క్రషర్ నడుచుకుంటోంది. అక్కడున్న రైతుల దగ్గర ల్యాండ్ లీజుకు తీసుకొని కుమార రాజు అనే అతను క్రషర్ నడుపుకుంటున్నాడు. అందులో ఒక చిన్న ఇల్లు అతనికి ఉంటుంది. పవర్ బిల్లువు కూడా ఉంటాయి. ఎప్పటి నుంచో వస్తున్న కరెంటు బిల్లులు ఎస్టాబ్లిష్‌మెంట్ అయ్యింది. మోకాలికి బోడుగుండుకు ముడివేసి రాఘవ కన్ స్ట్రక్షన్ సంబంధం ఉండదంటాడు. మంత్రి కుటుంబానికి సంబంధం ఉంటుందంటాడు. తిరుమల మెటల్ ఇండస్ట్రీస్ కరెంట్ బిల్లు అక్కడే ఉంటుంది. కరెంట్ ఉంటుంది. జీఎస్టీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఇస్తాను. దీనికి సంబంధించిన దాంట్లో ఓఆర్ఆర్ వచ్చిన తరువాత కాలుష్యం గుర్తించి ప్రాంతంలోని క్రషర్లను సీజ్ చేశారు. తీసేయమని ఆదేశించారు.

క్రషర్ తీసేసిన తరువాత, రాఘవ కన్ స్ట్రక్షన్ మెటీరియర్ అవసరం ఉందో.. బుద్వేల్ లో వందలాది ఎకరాలు ఆక్షన్ పెట్టారు. ఆ ప్రదేశంలో బండను పగలకొట్టి రోడ్లు వేసి, ఆ రాక్ మక్కుకు సంబంధించిన మక్కుని క్రష్ చేస్తే తిరుమల వారి నుంచి రాఘవ కన్ స్ట్రక్షన్ కొనుకున్నారు. దానికి పూర్తి డాక్యుమెంట్లు ఉన్నాయి. ఆ క్రషర్ ఒరిజినల్ గా కర్నూలులో రాఘవ కన్ స్ట్రక్షన్ క్రషనర్, వర్క్ అయ్యాక అమ్మేటప్పుడు తిరుమల మెటల్ ఇండస్ట్రీ వాల్లు కొనుకున్నారు. క్రషర్ పెట్టుకొని కొత్తగా కోరీలు తిరుమల ఇండస్ట్రీ వారు ఏం చేయలేదు. ఒక బ్లాస్టర్ కూడా చేయకుండా, బుద్వేల్ ల్యాండ్ రోడ్లకు వచ్చే స్పాయిల్ తిరుమల ఇండస్ట్రీ మెటల్స్ వారు క్రష్ చేస్తే రాఘవ వారు కొని వాడుకోవడం జరిగింది. దీంట్లో ఆర్టీఏ కింద అబద్ధాల రావు టీం, డిపార్ట్మెంట్ వాళ్లను లెటర్ అడుగుతారు, దాంట్లో మైనింగ్ వారు, అసెంబ్లీలో ఇదిగో పేపర్ అని చూపించేది, రాఘవ ఎంత సీనరైజ్ కట్టాలని చూపిస్తారు. ఆ మెటల్ కు సంబంధించిన సీనరైజ్ అనేది హెచ్ఆర్డీసీఎల్ రేడియల్ రోడ్ ఫార్మేషన్ చేసే డిపార్ట్మెంట్, వారు రెండు కోట్ల 77 లక్షలు కడతారు, నిన్ననో మొన్ననో మళ్లీ కట్టారు. అయితే క్రషర్ కు , రాఘవ సంస్థకు సంబంధం ఏంటి. మొదటి నుంచి తిరుమల మెటల్ ఇండస్ట్రీ వారిదనేది ఆధారం ఉంది. పూర్తి ఎస్టాబ్లిష్మెంట్ డాక్యుమెంట్ ఉంది. అయితే దీనికి సంబంధించిన దాంట్లో ఏదైతే తిరుమల మెటల్ ఇండస్ట్రీకి సంబంధించిన దాంట్లో జీఎస్టీ, ఇతర రాత్ర కూడా పూర్తి ఆధారాలతో ఉన్న పేపర్లు మీకిస్తా. పవర్ బిల్, ప్రతిదీ ఉంటుంది. రాఘవ కన్ స్ట్రక్షన్ కు, క్రషర్ కు సంబంధం ఏంది? ఎట్లంటవు? అంటే ఇదిగో అధ్యక్ష అని అసెంబ్లీలో చెబతాడు. ఆ అబద్ధాల రావు ఉరి వేయమంటడు.. లీటర్ పెట్రోల్ కొనడానికి వంద రూపాయలు ఉంటుంది కానీ, అగ్గిపెట్ట లేదన్నదాంట్లో అబద్ధం ఎంతుందో.. ఇది కూడా అంత అబద్ధం. నిజాలను అబద్ధాలు, అబద్ధాలను నిజాలుగా చిత్రీకరించాలని తాపత్రయం.

గ్రామీణ ప్రాంతాల్లో చిన్న కథ చెప్పుకుంటారు. అటవీ ప్రాంతాల్లో జీవరాశులు ఉంటాయి. జీవరాశులు ఒకరోజు ఒక సింహం, ఒక పంది ఎదురుపడ్డాయంట. సింహం అడవి పంది ఎదురుపడ్డాయంట. పంది ఈ సింహాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తుందట. నువ్వేం చేయలేవు, నువ్వది చేయలేవు, నువ్విది చేయలేవు. ఎత్తుగా లావుగా ఓ ఉన్నవ్ అని ప్రేలాపనలు పలుకుతుందట. పేలి సింహానికి ఒక స్టేజీలో కోపం వచ్చిందట.. వస్తే సింహం రెండొడగులు ముందుకు వేసేసారికి అడవి పంది పక్కనే పెద్ద బురద గుంటలో పోయి.. మొత్తం బురద పూసుకొచ్చి ఇప్పుడు రమ్మంటుందట. అది బురద రాసుకుంటే, సింహం బురద రాసుకుంటది.. పది సంవత్సరాల్లో ఏదైతే రాష్ట్రాన్ని కొల్లగొట్టి ఆ బురదని ఈ ప్రభుత్వానికి అంటగట్టాలని ఎంత తాపత్రయం పడుతోందో.. ఆ టీం అబద్ధాల రావు గానీ, డ్రామా రావు గానీ, శకుని మామ కానీ ఎలా తాపత్రయ పడుతున్నారో మనకు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. అంతేకాదు ఒక్క మూడు అంశాలే కాదు, ప్రతిరోజూ నిరంతరం ఒంటి నిండా విషం నింపుకొని, ఈ విషాన్ని ఎట్ల, మనం ఎట్లా మునిగిపోయం, ఒంటి నిండా ఎలా బురద అంటింది. ధరణిలో జరిగిన అవకతవకలు ఒక్కోటి బయటకు వస్తున్నాయి. ఫోరెన్సిక్ ఆడిట్ లో రెండు జిల్లాలది వచ్చింది. మిగతా జిల్లాలది రాబోతుంది. అవన్నీ పెట్టక ముందే, మనకంటిన బురద వారికి పూస్తే ఇద్దరం బురద రాసుకున్నోళ్లం అవుతామని పగటి కలలు కంటున్నారు

మీరు అధికారంలోకి రాకముందు, అధికారంలోకి వచ్చి, అధికారంలో దిగే ముందుకు డ్రామాలరావు గారు కానీ, అబద్ధాల రావు గారు కానీ, శకుని మామ గారెకి కానీ, వారి కుటుంబానికి ఉన్న ఆస్తులెంతా? ఈనాడు మీకున్న ఆస్తులెంత. మీ పార్టీకి దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి? మీరంటున్నారు అసెంబ్లీలో అబద్ధాలు రావు అంటున్నారు.. డ్రామారావు చప్పట్లు కొడతారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ ఎవరిదో మీకు తెలియదా అని అడుగుతున్నారు. రాఘవ కన్ స్ట్రక్షన్ మోచేతి నీరు తాగినోళ్లు మీరు. ఎవరిదో ప్రజలకు తెలుసో లేదో కానీ, ఈ అబద్ధాల రావు, డ్రామా రావుకు బాగా తెలుసు. అంతేకాదు మాయమాటలు చెప్పి, తడి బట్టతో నా గొంతు కోసిన తరువాత, నీ పార్టీకి ఇదే రాఘవ కన్ స్ట్రక్షన్ నుంచి అధికారికంగా కోటి రూపాయలు ఇచ్చానని మరచిపోయావా అబద్ధాల రావు. అప్పుడే తిన్నింటి వాసాలు లెక్కపెడుతున్నావా డ్రామాలరావు? మోచేతి నీళ్లంటే కోటి రూపాయలతో కాదు. ఈస్టోరీ మీ అంతరాత్మకు తెలుసు. అంతేకాదు ముఖ్యమంత్రి శాసనసభ సమావేశంలో డైరెక్టుగా చెప్పారు.. మీకు చాలెంజ్ విసిరారు. ఈ ప్రభుత్వంలో ఉండి ఏ మైనింగ్ కు రాఘవ కన్ స్ట్రక్షన్ సంబంధం ఉందని.. రోడ్లకు మెటల్ పంపే కంపెనీ మీద సీబీసీఐడీ ఎంక్వైరీ వేస్తూ, ప్రభుత్వంలో ఉన్న ఒక సభ్యుడిపై ఆరోపణలు చేస్తే, చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి గారు ఆ కంపెనీకే కాదు, విదేశాలకు వేలాది కోట్ల రూపాయల సంపద తరలించిన కంపెనీలపై కూడా సీబీసీఐడీ విచారణ. 2014 తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన గనుల శాఖ పది సంవత్సరాల పాలనలో అబద్ధా లరావు, డ్రామారావు, శకుని మామ ముగ్గురే మంత్రులు. ఈ ముగ్గురు ఎన్ని సెక్టార్లలో దోచుకున్నారో ప్రతిదీ ఈ సీబీసీఐడీ ద్వారా ఎంక్వైరీలో వస్తుంది. అంతేకాదు ముఖ్యమంత్రి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం పారదర్శకంగా ఉంటుందో చూడండి.

వట్టినాగులపల్లిలో ఒక వ్యక్తి కంప్లైంట్ ఇస్తే.. ఎవరి పేరైతే దాంట్లో రాశారో దాన్ని కూడా ప్రభుత్వంలో ఉన్నా మీలాగా వారి పేర్లు తీయకుండా ఎఫ్ఐఆర్ చేసింది. అది మా చిత్తశుద్ధికి నిదర్శనం, మీలాగా ప్రభుత్వంలో ఉన్నారని, ప్రభుత్వ పెద్దలు కంప్లైంట్ ఇచ్చిన మాత్రంలో ఆ పేర్లు తీసేయాలని ఎవరు చెప్పలేదు. చెప్పరు కూడా. అయినా యాజిటిజ్ గా ఉన్న పేర్లు ఎఫ్ఐఆర్ చేశారు. రేపు విచారణలో.. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై ఎక్కువ మాట్లాడను. విచారణలో చేసిందెవరో, చేయించిన దాని వెనుక ఎవరి పాత్ర ఉందో, ఏ హోమ్ పాత్ర ఉందో.. ఆ హోమ్ కు వత్తాసు పలికేదెవరో తప్పకుండా వస్తుంది.

గ్రామీణ ప్రాంతాల్లో ఇంకో సామెత ఉంది. గజ్జికుక్క.. ఊళ్లో ఒక సావు, ఒక శుభ అశుభ కార్యం జరుగుతుంటే వంటలు ఏర్పాటుచేస్తారు. వంటలు చేసేటప్పుడు కొన్ని గజ్జి కుక్కలు ఉంటాయి అక్కడ. ఆ గజ్జి కుక్కను వంటల దగ్గరకు రావొద్దని వంట వారు పారద్రోలాలని చూసి ఆ గజ్జి కుక్క పోతుందా. అక్రమ ఆస్తులు, సంపాదన కోసం వంటల్లాంటి ప్రభుత్వ సొమ్ముని కొల్లగొట్టాలని, ఇంకా దౌర్జన్యం చేసి బెదిరించి భయపెట్టి, అధికారంలో మేమే ఉన్నామని పరిపరి విధాలుగా ఆలోచిస్తూ, ఇంకా అధికార దర్పాన్ని ప్రదర్శించాలని చూస్తే గజ్జికుక్క పట్టిన గతే పడుతుంది.

వారి అక్రమ ఆస్తులను కాపాడుకోవడం కోసం, భయభ్రాంతులను చేయాలని ఇలా తాటాకు చప్పుళ్లు చేస్తేనో, ఇలా కారుకూతలు కూస్తేనో, ఇందాక చెప్పిన గజ్జికుక్క, అడవి పందిలా చేస్తేనో ప్రభుత్వం భయపడదు. చాలా స్పష్టంగా చెబుతున్న, అడవి పంది ఎలా బురదను పూసుకొచ్చి సింహానికి పూయాలని తాపత్రయ పడితే, ఆ సింహం తిరగబడి అడవి పందిని బురదలోంచి లేకుండా తొక్కి చూపిస్తుంది. మీ అక్రమాలు చిట్టా మీ భూదందాల చిట్టా, మీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన లిస్టులు ఒక్కొక్కటి మా మిత్రల్ను ఇస్తున్నారు. ఒక్కొక్కటి బయటకు తీసే సందర్భంగా తప్పకుండా తొందర్లో ఉంటుంది. ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది "అని అన్నారు

28న గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపన

విశాఖపట్టణం, ఏప్రిల్ 8, రాష్ట్రంలో ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. విశాఖపట్నం జిల్లాలో ఈ నెల 28వ తేదీన శంకుస్థాపన చేయనున్నారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ తో పాటు గూగుల్ సంస్థకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. అంతర్జాతీయ దిగ్గజ సంస్థ గూగుల్ అమెరికావెలుపల అత్యధిక పెట్టుబడి 15 బిలియన్ డాలర్ల (రూ.1.35 లక్షల కోట్లకు పైగా) వ్యయంతో చేపడుతున్న మొదటి ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ను నిర్మించనున్నారు. 2028 చివరికి డేటా సెంటర్ పనులు పూర్తి చేసి, ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెబుతున్నారు. గూగుల్ డేటా సెంటర్కు మూడు చోట్ల మొత్తం 601.4 ఎకరాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. విశాఖ జిల్లా ఆనందపురం తర్లువాడలో 266.6 ఎకరాలు, విశాఖ గ్రామీణ మండలం అడవివరంలో సింహాచలం దేవస్థానానికి చెందిన 160 ఎకరాలు, అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఏపీఐఐసీకి చెందిన 174.8 ఎకరాలు కేటాయించారు.గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్, అదానీ(న్ని) భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారుగూగుల్ సంస్థ ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్ల కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ గత ఏడాది అక్టోబర్ 14న ఎంవోయూపై సంతకాలు చేశాయి. అవసరమైన భూమిని ప్రభుత్వం గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు అప్పగించింది. మూడు డేటా సెంటర్ల ఏర్పాటుతో విశాఖపట్నం ఆసియాలోనే అతి పెద్ద డేటా సెంటర్ క్లస్టర్గా గుర్తింపు పొందే అవకాశం ఉంది. దీనికోసం 601.40 ఎకరాలను ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది.విశాఖపట్టణం తీర ప్రాంతం కావడంతో ఇక్కడి నుండి సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా వంటి దేశాలకు సముద్రగర్భ కేబుల్ వ్యవస్థల ద్వారా నేరుగా అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల విశాఖ నగరం అంతర్జాతీయ డేటా కనెక్టివిటీ ప్రధాన కేంద్రంగా మారనుంది.

విజయవాడ స్టేడియానికి మహర్ధశ

విజయవాడ, ఏప్రిల్ 8, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అంతర్జాతీయ హంగులు అద్దుకోబోతోంది. రాష్ట్రంలో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకురావాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఈ స్టేడియంను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పునరుద్ధరించాలని నిర్ణయించింది. విజయవాడ నగరాన్ని ఒక స్పోర్ట్స్ హబ్గా తీర్చిదిద్దే క్రమంలో ఇది మొదటి అడుగుగా ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆధునీకరణ పనులకు సంబంధించి ఈ నెల 8వ తేదీన అధికారికంగా శంకుస్థాపన జరగనుంది.రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఈ కార్యక్రమానికి హాజరై పనులను ప్రారంభించనున్నారు. క్రీడాకారుల కోసం అత్యాధునిక వసతులు మరియు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఈ భారీ ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టింది. పునరుద్ధరణలో భాగంగా స్టేడియంలో అత్యాధునిక రన్నింగ్ ట్రాక్స్, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఇండోర్, అవుట్ డోర్ కోర్టులు నిర్మించనున్నారు. శిక్షణలో ఉండే క్రీడాకారుల కోసం అధునాతన హాస్టల్ సౌకర్యాలు, జిమ్ మరియు ఇతర సాంకేతిక పరికరాలను అందుబాటులోకి తీసుకురానున్నారు.భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి ఈవెంట్లకు ఈ స్టేడియం వేదికగా మారనుంది. ప్రపంచ స్థాయి పోటీలకు సరిపడేలా స్టేడియం సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, ప్రతిభ ఉన్న క్రీడాకారులకు స్థానికంగానే అత్యుత్తమ శిక్షణ అందేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల బెజవాడ క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్టేడియం అభివృద్ధి కోసం ప్రభుత్వం మొత్తం రూ. 53 కోట్లు వెచ్చించనుంది.

ఇందులో మొదటి విడతగా రూ. 30 కోట్లతో పనులను ప్రారంభించనున్నారు.2027 నాటికి ఈ పనులన్నీ పూర్తి చేసి, 2029లో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను ఇక్కడ నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధాన స్టేడియం మధ్యలో 400 మీటర్ల పొడవైన, 8-లేన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న శాప్ ప్రధాన కార్యాలయాన్ని తొలగించి, ఆ స్థానంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంను నిర్మించనున్నారు. టెన్నిస్, వాలీబాల్, బాస్కెట్బాల్ మరియు కబడ్డీ కోసం అదనంగా కొత్త ఔట్డోర్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు.

మళ్లీ తెరపైకి గ్రేటర్ రాయలసీమ

కర్నూలు, ఏప్రిల్ 8, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి ప్రాంతీయ వాదం తెరపైకి వచ్చింది. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన టైమ్లోనే రాయలసీమ అస్తిత్వం అంటూ చర్చలు జరిగాయి. ఇప్పుడు గ్రేటర్ రాయలసీమ అంటూ మాజీమంత్రి మైసూరారెడ్డి మరోసారి స్లోగన్ అందుకున్నారు.

నవ్యాంధ్రలో ఇప్పుడిప్పుడే రాజధాని వ్యవహారం ఒక కొలిక్కి వచ్చిందని అంతా అనుకుంటున్నారు. ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణా విడిపోయాక 2014 నుంచి 12 ఏళ్లుగా ఏపీ రాజధాని అంశం ప్రతి రోజు చర్చకు వస్తోంది.ఇప్పుడు అమరావతి రాజధానిగా పార్లమెంట్ ఉభయసభలు లైన్ క్లియర్ చేసినా..వైసీపీ మాత్రం మావిగన్ స్లోగన్ బలంగా వినిపిస్తోంది. ఏపీ రాజధానిగా అమరావతికి హోదా దక్కిందన్న సంతోషం దక్కిందో లేదో..వైసీపీ క్యాపిటల్ ఫైట్కు తెరలేపింది. సరే అది ఎప్పటికీ ఉండే ముచ్చటే అనుకుంటే..సీనియర్ రాజకీయ నేత మాజీమంత్రి మైసూరారెడ్డి ఒక బాంబు పేల్చారు. ఏపీలో రాజధాని పరిణామాలు, రాజకీయాలు చూస్తుంటే గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం తప్పదని అనిపిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఏపీలో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

విభజన సమయంలో ఆనాటి కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామకృష్ణన్ కమిషన్ చేసిన సిఫార్సులను గుర్తు చేశారు. అమరావతి ప్రాంతాన్ని కానీ విజయవాడ గుంటూరును కానీ రాజధానిగా ఎంపిక చేయొద్దని శివరామకృష్ణన్ కమిషన్ కీలక సూచనలు చేసిందంటున్నారు. దొనకొండ దగ్గర ఏకంగా 70 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కూడా కమిషన్ చెప్పిందన్నారు.

అంతే కాదు రాజధాని నిర్మాణం కోసం వ్యవసాయ భూములను తీసుకోవద్దని ప్రైవేట్ భూములు అంతకంటే తీసుకోవద్దని కమిషన్ చెప్పిందంటున్నారు.కానీ 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు పట్టుబట్టి మరీ వ్యవసాయ భూములు, పైగా ముంపు ప్రాంతం అయిన అమరావతిని ఎంపిక చేశారని మైసూరారెడ్డి విమర్శించారు. మావిగన్ పేరుతో జగన్ కొత్త ప్రతిపాదనలు చేయడం మరింత బాధాకరం అన్నారు. నాడు అమరావతికి ఓకే చెప్పి..ఆ తర్వాత మూడు రాజధానుల నినాదాన్ని ముందుకు తెచ్చారన్నారు. ఇప్పుడు మావిగాన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు ఎందుకు అంటూ మండిపడ్డారు. శివరామ కృష్ణన్ కమిషన్ వద్దు అన్నచోటే ఈ ఇద్దరు నాయకులు రాజధాని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఈపాటికే గ్రేటర్ రాయలసీమ ఉద్యమాన్ని ప్రారంభించాల్సి ఉందని, వయసు కారణంగా ఆగిపోతున్నానని అంటున్నారు. కానీ రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై యువత స్పందించాలని వారు గ్రేటర్ రాయలసీమ నినాదంతో ఉద్యమించాలని మైసూరారెడ్డి పిలుపు ఇవ్వడం హాట్ టాపిక్గా మారింది.గ్రేటర్ రాయలసీమ డిమాండ్ కొత్తేమీ కాదు. ఏపీ, తెలంగాణ విభజన సమయంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ రాయల తెలంగాణ కావాలని సోనియా గాంధీకి విన్నవించారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలను తెలంగాణతో కలిపితే అది ఒక బలమైన రాజకీయ శక్తిగా మారుతుందని ఆయన కోరారు. ఇక బైరెడ్డి రాజశేఖర్రెడ్డి లాంటి వాళ్లు ప్రత్యేక రాయలసీమ అంటూ దీక్షలు కూడా చేశారు. రాయలసీమ హక్కులు, నీళ్లు, నిధులు అంటూ కొన్నాళ్లు హడావుడి చేసి సైలెంట్ అయిపోయారు. గ్రేటర్ రాయలసీమ అంటూ మైసూరారెడ్డితో పాటు గంగుల ప్రతాప్రెడ్డి వంటి నేతలు గతంలోనే తెరమీదకు తెచ్చారు.ఆంధ్రప్రదేశ్ పర్యాటకంఒకప్పటి రాజధాని కర్నూలుతో పాటు మొత్తం రాయలసీమ ప్రాంతానికి ఇప్పటికీ అన్యాయం జరుగుతుందని చెబుతున్న నేతలు..కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు దక్షిణ కోస్తా జిల్లాలైన నెల్లూరు, ఒంగోలు జిల్లాలను కలిపి గ్రేటర్ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం చేయాలన్నది వీరి ప్రధాన డిమాండ్.

2014లో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కూడా కొందరు సీమకు అన్యాయం జరుగుతోందని ఆందోళనలు చేపట్టారు. కానీ, 2019 నుంచి 2024 వరకు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో ఈ గళం పూర్తిగా మూగబోయింది. ఆ సమయంలో రాయలసీమ గురించి ఏ ఒక్కరూ నోరు మెదపలేదు.

ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా..ఓ వైపు అమరావతికి చట్టబద్ధత దక్కిన వేళ..గ్రేటర్ రాయలసీమ నినాదాన్ని పొలిటికల్ స్క్రీన్పైకి తేవడం ఆసక్తికరంగా మారింది.

అంతర్జాతీయ హోటల్ గా రుషికొండ

విశాఖపట్టణం ఏప్రిల్ 8, రుషికొండ భవనాల అదృష్టం త్వరలో మారబోతోంది. ఈ ప్యాలెస్ను ఏ విధంగా ఉపయోగించుకోవాలనే అంశంపై కేబినెట్ సబ్ కమిటీ కసరత్తును ముగించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఈ భవనాలను ప్రజాధనానికి భారంగా కాకుండా, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే వనరుగా మార్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 10న జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకుని, అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.గతంలో రుషికొండపై ఉన్న హరిత రిసార్ట్స్ ద్వారా ప్రభుత్వానికి ఏడాదికి సుమారు 7 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేది. కానీ ప్రస్తుతం నిర్మించిన ప్యాలెస్ నిర్వహణకే నెలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చవుతోంది. విద్యుత్ ఛార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చులు కలిపి ఏడాదికి 3 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చవుతుండటంతో, ప్రభుత్వం దీనిని ప్రోపర్ యుటిలైజేషన్ చేయాలని నిర్ణయించింది. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, సుమారు 1517 మంది నుంచి సేకరించిన సూచనల ఆధారంగా ప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించింది. రుషికొండ ప్యాలెస్ నిర్వహణకు ప్రపంచస్థాయి గుర్తింపు ఉన్న ×తాజ్ గ్రూప్, ఎట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి నాలుగు ప్రముఖ సంస్థలు ఆసక్తి కనబరిచాయి. ఈ భవనాలను ఒక విలాసవంతమైన హోటల్ లేదా రిసార్ట్గా మార్చడం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ఈ నాలుగు గ్రూపుల్లో ఒకదానికి నిర్వహణ బాధ్యతలు అప్పగించి, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్యాలెస్ను కమర్షియల్ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నప్పటికీ, సామాన్య ప్రజలు కూడా ఆ భవనాలను సందర్శించేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. ఇది కేవలం ఒక రహస్య బంగ్లాగా మిగిలిపోకుండా, విశాఖ పర్యాటకంలో ఒక భాగంగా మార్చాలని కేబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదించింది. ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు, ప్రజలకు కూడా దీని వల్ల ప్రయోజనం ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈనెల 10న కేబినెట్ ఆమోదం పొందిన వెంటనే ఈ విలాసవంతమైన భవనాల కొత్త రూపం ఖరారు కానుంది.

కూటమి ధీమా వెనుక కథేంటీ

ఒంగోలు, ఏప్రిల్ 8, ఏపీలో ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉంది. కానీ రాబోయే ఎన్నికలపై ఇప్పటి నుంచే చర్చ జరుగుతోంది. కూటమి లాంగ్ లీవ్ అంటున్న చంద్రబాబు, పవన్.. వైసీపీ మళ్లీ రాదు గాక రాదు అని తెగేసి చెప్తున్నారు. వచ్చే టర్మే కాదు..రాబోయే 30ఏళ్ల వరకు కూడా వైసీపీకి అవకాశమే ఇవ్వము అన్నట్లుగా చెప్పుకొస్తున్నారు. థర్టీ ఇయర్స్ స్థిరమైన నాయకత్వం ఉండేలా ప్లాన్ చేస్తున్నామని అంటున్నారు సీఎం చంద్రబాబు.ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత, అసహనం కలిసి వస్తాయని వైసీపీ దింపుడు కళ్లం ఆశ పెట్టుకుని కూర్చుందని..అది జరగదని క్లియర్ కట్గా చెప్పేస్తున్నారు టీడీపీ అధినేత. గత ఎన్నికల కంటే కూటమి..ఎస్పెషల్గా టీడీపీ మెరుగైన స్థానంలో ఉన్నట్లుగా చెప్పుకుంటున్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు చేసిన ఈ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చుట్టూ ఆసక్తికర చర్చ జరుగుతోందివైసీపీ మళ్లీ అధికారంలోకి రాదు. ఎలా పవర్లోకి వస్తారో చూస్తానంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రిపీటెడ్గా కామెంట్స్ చేస్తున్నారు. ఓ రకంగా వైసీపీకి ఛాలెంజ్ కూడా చేస్తున్నారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు కూడా సుత్తి లేకుండా సూటిగా చెప్పేస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందన్న ఆశలు వద్దు. మీకు ఆ ఛాన్స్ ఇవ్వం. అంత సీన్ కూడా లేదంటున్నారు.రాబోయే 30 ఏళ్ల పాటు స్థిరమైన నాయకత్వం ఉండేలా మాస్టర్ స్కెచ్ వేస్తున్నామని..అలా అయితే ఏపీ డెవలప్మెంట్ అన్స్టాపబుల్ అన్నట్లుగా పరుగులు పెడుతుందని చెప్తున్నారు. వైసీపీ హయాంలో జరిగిన విధ్వంసం నుంచి కోలుకోవడానికే సమయం పడుతుందని..అలాంటిది ఏపీ మిగతా రాష్ట్రాలతో పోటీ పడేలా..దేశంలో అగ్రగామిగా నిలబడాలంటే..బలమైన, స్థిరమైన నాయకత్వం అవసరమని అంటున్నారుఅయితే ప్రభుత్వ వ్యతిరేకత మీదే వైసీపీ హోప్స్ పెట్టుకుందని ..కానీ అలా జరగనివ్వబోమని చెప్పడం ఇంట్రెస్టింగ్గా మారింది. బాబు ఇంత ఔట్ రైట్గా ఓ కామెంట్ చేయడం అంటే ఆశామాషీ కాదు. ఆయన థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీగా పొలిటిక్స్లో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన నాయకుడు. అలాంటి చంద్రబాబు తమ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత రాదు..రానివ్వమంటూ ధీమా వ్యక్తం చేయడం..ఇండైరెక్ట్గా ఫ్యాన్ పార్టీని ఛాలెంజ్ చేయడం పొలిటికల్ హాట్ టాపిక్గా మారిందఇంతకు బాబు ధైర్యం వెనుకున్న రహస్యం ఏంటన్నదే డిబేట్ పాయింట్ అవుతుంది. అధికారంలో ఉండి..పైగా ఇంకో మూడేళ్ల పాలన మిగిలి ఉండగానే..వైసీపీ ఎత్తులను పసిగట్టడం ఒక ఎత్తు అయితే..వైసీపీ పెట్టుకున్న ఆశలు అడిఆశలు అవుతాయని చెప్పడం మరో ఎత్తు. అయితే బాబు ఇంత కాన్ఫిడెంట్గా ఉండటానికి రీజనేంటి అన్నదే చర్చకు దారితీస్తోంది.నిజానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బాబు..చాలా జాగ్రత్త పడుతున్నారు. ఎక్కడా ప్రజా వ్యతిరేకత రాకుండా..ప్రతీ విషయంలో కేర్ తీసుకుంటున్నారు.

ఎమ్మెల్యేలపనితీరు అయినా..అభివృద్ధి విషయంలో అ ం ు ు నా . . స ం ే క్షు వ ం పథకాలుఅమలులోఅయినా..రాజకీయ విమర్శల్లో కూడా ఎక్కడా చిన్న మిస్టేక్ జరగకుండా ఆచితూచి అడుగులు వేస్తున్నారు.ప్రజా వ్యతిరేకత రాకుండా ప్లాన్ చేసుకోవడం ఒక ఎత్తు అయితే..ఎప్పటికప్పుడు ప్రజలు కూటమి ప్రభుత్వం గురించి ఏమనుకుంటున్నారు? ఏ విషయంలో అసంతృప్తిగా ఉన్నారని పబ్లిక్ పల్స్ తెలుసుకుంటున్నారు.

పైగా సంక్షేమ పథకాల విషయంలో ఇచ్చిన మాట ప్రకారం ఒకదాని తర్వాత మరో హామీని అమలు చేసుకుంటూ వస్తున్నారు.ఇప్పటికే కీలక పథకాలన్నింటిని గ్రౌండ్ చేశారు. మిగిలిన చిన్న చితక హామీలేమైనా ఉంటే ఎన్నికల నాటికి అవి కూడా ఇంప్లిమెంట్ చేసే ఆలోచనలో ఉన్నారట. ఈ అన్ని విషయాలపై బేరీజు వేసుకుని..క్షేత్రస్థాయిలో పరిస్థితులను తెలుసుకున్నాకే చంద్రబాబు భరోసా పెరిగిందన్న టాక్ వినిపిస్తోంది. ఏదైనా వైసీపీని టార్గెట్ చేస్తూ టీడీపీ అధినేత చేసిన వ్యాఖ్యలు అయితే ఏపీ పొలిటిక్స్లో ఇంట్రెస్టింగ్ డిస్కషన్కు దారితీశాయి.

విశాఖ టూ మావిగన్

శ్రీకాకుళం, ఏప్రిల్ 8, రాజధానుల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక స్టాండ్ అంటూ లేకుండా పోతోంది. మొన్నటి వరకు మూడు రాజధానులు అన్న జగన్మోహన్ రెడ్డి మావిగన్ ప్రతిపాదన తీసుకొచ్చారు. మచిలీపట్నం- విజయవాడ- గుంటూరును కలుపుతూ మావిగన్ రాజధాని ఏర్పాటు చేయాలని ప్రత్యామ్నాయం సూచించారు. దాదాపు అమరావతి రాజధానికి దగ్గరగానే ఆయన సూచనలు ఉన్నాయి. కానీ ఇన్ని పరిణామాలు జరిగిన తర్వాత జగన్మోహన్ రెడ్డి ఈ మాట చెప్పడమే విమర్శలకు తావిస్తోంది. చంద్రబాబు అమరావతి ప్రతిపాదన చేసినప్పుడే ఈ మావిగన్ సూచించి ఉంటే బాగుండేది. పోనీ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానులు అనేకంటే.. ఈ మావిగన్ ప్రతిపాదన చేసి ఉంటే బాగుండేది. కానీ ఇప్పుడు ఆ ప్రతిపాదన చేస్తుండడం మాత్రం ఇబ్బందికరంగా మారింది. అనవసరంగా ఆయన టార్గెట్ అవుతూ వస్తున్నారు.ఒకవైపు మావిగన్ ప్రతిపాదన చేయగా.. ఇంకోవైపు ధర్మాన లాంటి సీనియర్ నేత వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ అన్యాయం గురించి ప్రశ్నిస్తున్నారు. నిన్నటి వరకు ఇదే ధర్మాన మేధావి ఉత్తరాంధ్రకు రాజధాని ప్రకటించడాన్ని హర్షించారు. విశాఖ పాలన రాజధానిని ఆహ్వానించారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో ఊరువాడ ప్రచారం చేశారు. కానీ ఇప్పుడు ఆయన జగన్మోహన్ రెడ్డిని ఏం అనడం లేదు. ఆది నుంచి చంద్రబాబు స్టాండ్ అమరావతి. ఆయన మాట మార్చలేదు. కానీ మూడు రాజధానుల్లో భాగంగా విశాఖను పాలన రాజధాని చేస్తానన్నారు జగన్. దానిని విస్తృతంగా ప్రచారం చేశారు ధర్మాన. 2024 ఎన్నికలకు ముందు ఈ సీనియర్ నేత తన సొంత నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో దీనిపైనే డిబేట్ పెట్టారు. ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు జగన్ మూడు రాజధానుల నుంచి మావిగన్ వైపు వెళ్తే దాని గురించి పట్టించుకోవడం లేదు.ప్రస్తుతం ఉత్తరాంధ్రకు అన్యాయం జరిగింది అంటే అది జగన్మోహన్ రెడ్డి చేసినట్టే. జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రలోని విశాఖను పాలనా రాజధానిగా ప్రకటించారు. దానిని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు ధర్మాన. ఇప్పుడు అదే జగన్ విశాఖ కాదు మావిగన్ అంటున్నాడు. కానీ ధర్మాన జగన్మోహన్ రెడ్డిని విడిచిపెట్టి చంద్రబాబును టార్గెట్ చేస్తున్నారు. ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని.. విభజన చట్టమే చెప్పిందని.. 80 ఏళ్ల వయసులో కూడా ఉత్తరాంధ్ర ప్రజలు పొట్ట చేత పట్టుకుని వలస వెళ్తున్నారని.. రాయలసీమ బిడ్డగా ఉండి ఆ ప్రాంత అభివృద్ధికి చంద్రబాబు ఏం చేశారని నిలదీస్తున్నారు ధర్మాన. కానీ విశాఖ పాలన రాజధానిగా ప్రకటించి.. దాని నుంచి పక్కకు తప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డిని మాత్రం ఏమీ అనడం లేదు. అందుకే ధర్మాన అపరమేధావి అయ్యారు. శ్రీకాకుళం జిల్లా ప్రజలు నమ్మలేని స్థితికి చేరుకున్నారు.

ఎందుకు జూన్ 2024 తీసుకున్నారు...

విజయవాడ ఏప్రిల్ 8, ఏపీప్రజల ఆకాంక్ష నెరవేరింది. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించింది. ఏపీ ఏకైక రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ.. ఏపీ పునర్విభజన చట్టం 2014 సవరిస్తూ తీసుకొచ్చిన బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేయగా.. న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2024 జూన్ రెండు నుంచి ఏపీ రాజధానిగా అమరావతిని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. అమరావతి గెజిట్ నోటిఫికేషన్ లో 2024 జూన్ రెండు నుంచి రాజధానిగా గుర్తించినట్టు పేర్కొనడంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. అదే తేదీ నుంచి ఎందుకు అని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.2014లో రాష్ట్ర విభజన జరిగింది. ఉమ్మడి ఏపీకి హైదరాబాద్ రాజధానిగా ఉండేది. అయితే విభజన తర్వాత కూడా అంటే 2014 నుంచి 2024 వరకు పదేళ్లపాటు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ను ఉంచారు. అయితే ఆ గడువు 2024 జూన్ 2 తో ముగిసింది. ఈ క్రమంలోనే 2024 జూన్ రెండు నుంచి అమరావతి ఏకైక రాజధానిగా పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది.అయితే ఈ నిర్ణయం వెనుక రెండు కారణాలు ఉన్నాయి. ఉమ్మడి రాజధానిగా హైదరాబాదుకు ఇచ్చిన గడువు ముగియడం ఒకటి అయితే.. మూడు రాజధానుల ఎపిసోడ్ కు చెక్ పెడుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయింది. రాబోయే రోజుల్లో ఎలాంటి వివాదాలు లేకుండా చట్ట సవరణపై స్పష్టత ఇచ్చారు. ఒకవేళ భవిష్యత్తులో రాజధాని అమరావతి ఏవైనా మార్పులు, చేర్పులు చేయాలంటే పార్లమెంటుకు మాత్రమే అధికారం కట్టబెట్టారు. శాసనసభలో సవరణ చేసి మార్పు చేస్తామంటే కుదిరే పని కాదు.అయితే అంతా మూడు రాజధానులకు చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే అమరావతికి చట్టబద్ధత కల్పించారని భావించారు. కానీ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కు ఉన్న గడువు ముగిడంతోనే ఈ కీలక నిర్ణయం తీసుకున్నారన్న విషయం చాలామందికి తెలియదు. ఎంతవరకు మూడు రాజధానులకు చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే.. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అనుకున్నారు. కానీ 2024 జూన్ 2 తో హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగిసిందని కేవలం కొద్ది మందికి మాత్రమే తెలుసు

వృద్ధురాలి దారుణ హత్య

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల లో అదృశ్యమైన వృద్ధురాలు అస్తిపంజరమై దొరికింది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలం లోని బండవెల్కిచర్లకు చెందిన వెంకటమ్మ(63) శనివారం ఇంటి నుంచి బ్యాంకుకు వెళ్లింది. సాయంత్రమైనా తిరిగిరాకపోవడంతో ఆందోళనకు గురైన ఆమె కూతురు లక్ష్మి తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆది వారం కుల్కచర్ల పీఎస్లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె కాల్ లిస్ట్ ఆధారంగా పక్కింటి మహిళ మంజులను విచా రించగా తన భర్త భీమయ్యతో పాటు బంధువు బీరయ్యతో కలిసి చంపినట్లు తేలింది. వృద్ధురాలి ఒంటిపై ఉన్న బంగారం కోసం ఆమెను ద్వీచక్ర వాహనం ఎక్కించుకుని తిర్మలాపూర్ గ్రామ సమీపంలోని పాండవుల బండపైకి తీసుకెళ్లి గొంతునులిమి చంపారు. అనంతరం పెట్రోల్ పోసి నిప్పంటించారని ఎస్ఐ రమేశ్ తెలిపారు.

బెదిరింపులతో సరేనా.... చర్యలకు దిగుతారా

విజయవాడ ఏప్రిల్ 8, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో క్లీన్ పాలిటిక్స్ నినాదంతో వచ్చిన జనసేన పార్టీకి ఇప్పుడు తన సొంత ఎమ్మెల్యేల వ్యవహారశైలి పెద్ద సవాలుగా మారింది. 100 శాతం స్ట్రైక్ రేట్‌తో 21 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న పవన్ కళ్యాణ్, ఇప్పుడు వారిపై వస్తున్న వరుస ఆరోపణలతో డిఫెన్స్‌లో పడాల్సి వస్తోంది. కొత్తగా ఎన్నికైన కొందరు ఎమ్మెల్యేల అతి ఉత్సాహం, వ్యక్తిగత వివాదాలు, ఆర్థిక ఆరోపణలు ఇబ్బందికరంగా మారుతున్నాయి. రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యక్తిగత వ్యవహారం ఇప్పుడు జనసేన పార్టీకి నైతిక సంక్షోభాన్ని తెచ్చిపెట్టింది. ఆయనపై వచ్చిన ఆరోపణలు, ఆపై బాధితురాలిపై జనసేన కార్యకర్తలు దాడికి పాల్పడ్డారన్న వార్తలు సోషల్ మీడియాలో దావానలంలా వ్యాపించాయి. హైకమాండ్ ఈ విషయంలో త్వరితగతిన స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల, క్షేత్రస్థాయిలో పార్టీ కేడర్ అయోమయానికి గురవుతోంది. తప్పు చేస్తే సొంత వారినైనా వదలను అని చెప్పే పవన్ కళ్యాణ్, ఈ విషయంలో మౌనం వహించడం ప్రత్యర్థులకు ఆయుధంగా మారింది. విశాఖపట్నం శివారు నియోజకవర్గాల పరిధిలోని ఒక కీలక ఎమ్మెల్యేపై పారిశ్రామికవేత్తల నుండి, రియల్టర్ల నుండి భారీగా వసూళ్లు చేస్తున్నారనే ఫిర్యాదులు పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ముఖ్యంగా భూ వివాదాల్లో తలదూర్చడం, సెటిల్మెంట్లు చేయడం వంటి పాత రాజకీయ వాసనలు జనసేన ఎమ్మెల్యేల నుంచి రావడం పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధం.

అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే ఇలాంటి ఆర్థిక ఆరోపణలు రావడం భవిష్యత్తులో పార్టీ ఉనికికే ప్రమాదకరంగా మారవచ్చు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి చుట్టూ ఇప్పుడు మనీలాండరింగ్ ఆరోపణలు తిరుగుతున్నాయి. విచారణ సంస్థల వద్ద ఉన్న సమాచారం అంటూ వస్తున్న వార్తలు జనసేనను ఇరకాటంలోకి నెట్టాయి.

ఒకవైపు పవన్ కళ్యాణ్ అవినీతి రహిత పాలన గురించి మాట్లాడుతుంటే, మరోవైపు కీలక మహిళా ఎమ్మెల్యేపై ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు రావడం పార్టీకి కొత్త సమస్యలను సృష్టిస్తోంది. జనసేన ఎమ్మెల్యేలలో అత్యధికులు రాజకీయాలకు కొత్త వారు కావడమే ఈ సమస్యలకు మూలమని భావిస్తున్నారు. తొలిసారి అధికారం దక్కడంతో, దానిని ఎలా నిర్వహించాలో తెలియక కొందరు అహంకారం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అధికారులపై ఒత్తిడి తీసుకురావడం, నియోజకవర్గాల్లో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల కూటమిలో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలతో కూడా ఘర్షణలు తలెత్తుతున్నాయి. ఈ అపరిపక్వత పవన్ కళ్యాణ్ కష్టపడి సంపాదించిన విశ్వసనీయత ను దెబ్బతీస్తోంది.

ఇటీవల పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా సమావేశమై, ప్రజల్లో వ్యతిరేకత వస్తే ఉపేక్షించేది లేదు అని ఘాటుగా హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది.

ప్రతి ఎమ్మెల్యే పనితీరుపై రహస్యంగా సర్వేలు చేయిస్తున్నానని, అవినీతికి పాల్పడితే టికెట్లు ఉండవని కూడా స్పష్టం చేశారు. జనసేన పార్టీ భవిష్యత్తు ఇప్పుడు పవన్ కళ్యాణ్ తీసుకునే కఠిన నిర్ణయాలపైనే ఆధారపడి ఉంది. కేవలం సలహాలు, సూచనలతో సరిపెట్టకుండా, వివాదాస్పద ఎమ్మెల్యేలను పక్కన పెట్టడం లేదా బాధ్యతల నుండి తప్పించడం వంటి చర్యలు తీసుకుంటేనే పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం నిలుస్తుందని భావిస్తున్నారు.

టిప్పు సూల్తాన్ సర్కిల్ వివాదం,.. మళ్లీ మొదటికి

కడప, ఏప్రిల్ 8, రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడప నగరంలో టిప్పు సుల్తాన్ పేరుతో ఒక సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని జరుగుతున్న ప్రయత్నాలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీస్తున్నాయి. భారత చరిత్రలో అత్యంత వివాదాస్పద వ్యక్తిగా ముద్రపడిన టిప్పు సుల్తాన్ పేరును ప్రజా ప్రదేశాలకు పెట్టడం సరికాదని పలు హిందూ సంఘాలు , భారతీయ జనతా పార్టీ గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి చర్యలు మతపరమైన విభేదాలను సృష్టించే కుట్రలో భాగమని బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. టిప్పు సుల్తాన్ తన పాలనలో హిందూ సమాజంపై దాడులు చేశారని, దేవాలయాలను ధ్వంసం చేయడమే కాకుండా వేలాది మందిని బలవంతంగా మతమార్పిడి చేశారని బిజెపి నాయకులు గుర్తు చేస్తున్నారు. అటువంటి వ్యక్తిని గొప్పగా చిత్రీకరించడం భావ్యం కాదని, ఇది స్థానిక ప్రజల సెంటిమెంట్లను గాయపరచడమేనని వారు వాదిస్తున్నారు. గతంలో ఇదే జిల్లాలోని ప్రొద్దుటూరులో కూడా ఇటువంటి ప్రయత్నం జరిగినప్పుడు, హిందూ సమాజం తిరుగుబాటుతో అది ఆగిపోయిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇటువంటి సున్నితమైన అంశాల్లో కఠినంగా వ్యవహరించాలని, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. కావాలనే సమాజంలో చీలిక తెచ్చేందుకు కొందరు ఇటువంటి ప్రతిపాదనలను తెరపైకి తెస్తున్నారని, దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి శాంతిభద్రతలను కాపాడాలని బాధితులు , సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. ఈ వివాదంతో, కడప మున్సిపల్ కమిషనర్ , జిల్లా కలెక్టర్ ఈ ప్రతిపాదనకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వకూడదని బిజెపి డిమాండ్ చేస్తోందది. స్థానిక ప్రజల మనోభావాలను గౌరవించాలని కోరుతోంది. టిప్పు సుల్తాన్ మద్దతుదారులు ఆయనను బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకగా పోరాడిన మొట్టమొదటి పాలకుల్లో ఒకరిగా చూస్తారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించిన మైసూరు పులి గా, దేశభక్తుడిగా ఆయనను గౌరవిస్తూ, ఆ జ్ఞాపకార్థం సర్కిల్‌కు ఆయన పేరు పెట్టాలని కోరుతుంటారు. కడప , ప్రొద్దుటూరు ప్రాంతాల్లో ముస్లిం జనాభా గణనీయంగా ఉంది. తమ సామాజిక వర్గానికి చెందిన ఒక చారిత్రక వీరుడి పేరును ఒక సర్కిల్‌కు పెట్టాలనేది ఆయా ప్రాంతాల్లోని ముస్లిం పెద్దలు మరియు నాయకుల దశాబ్దాల కాలం నాటి కోరిక. దీనిని మత సామరస్యానికి మరియు తమ గుర్తింపుకు చిహ్నంగా వారు భావిస్తారు. చారిత్రక ఆధారాల ప్రకారం టిప్పు సుల్తాన్ కుటుంబానికి కడపతో సంబంధం ఉంది. టిప్పు సుల్తాన్ తండ్రి హైదర్ అలీ తల్లి ఫాతిమా ఫక్రున్నీసా, అప్పటి కడప కోట గవర్నర్ అయిన మీర్ ముయినుద్దీన్ కుమార్తె. ఈ చారిత్రక అనుబంధాన్ని కూడా కొందరు కారణంగా చూపుతుంటారు

పెద్దూరు లో పోలీసులు మీ కోసం కార్యక్రమం

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దురులో పోలీసులు మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు గంజాయి ,రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు, బెట్టింగ్ యాప్స్ ,మహిళా చట్టాలు, షీ టీమ్, నూతన చట్టాలపై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. సీసీ కెమెరాల వలన ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు. సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని కోరారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఎలాంటి సమస్యలు వున్నా పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. ఏ సమ్యస వున్నా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలపాలన్నారు, లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరుకుంటారని అన్నారు.

అతివేగంతో అదుపు తప్పి పల్టీలు కొట్టిన కారు.. ఇద్దరు స్పాట్‌డెడ్

హైదరాబాద్ వనస్థలిపురంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో కారు అదుపు తప్పి పల్టీలు కొట్టింది. నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి, బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దరు విద్యార్థులు, మరో వ్యక్తి చనిపోయారు. మృతి చెందిన ఇద్దరు విద్యార్థులు ఇంజినీరింగ్ ఇఅఇ సెకండ్ ఇయర్ చదువుతున్న శివ, సందీప్ జోహెల్‌గా గుర్తించారు. కారు డ్రైవర్?ను తమకు అప్పగించాలని కళాశాల విద్యార్థులు రోడ్డుపై ఆందోళనకు దిగారు.

అతివిశ్వాసమా వ్యూహలోపమా

చెన్నై, ఏప్రిల్ 8,తమిళనాడు రాజకీయాల్లో దళపతి విజయ్ తన తమిళగ వెట్రి కళగం పార్టీతో ఒక సంచలనంలా మెరిసినప్పటికీ, ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ క్షేత్రస్థాయిలో ఆయన ఎదుర్కొంటున్న సవాళ్లు ఆయన్ని వెనుకబడిపోయేలా చేస్తున్నాయి. ఏప్రిల్ 23, 2026న జరగనున్న పోలింగ్‌కు ముందు తమిళనాడు రాజకీయ చిత్రం ప్రధానంగా డీఎంకే-నేతృత్వంలోని కూటమి , అన్నాడీఎంకే, బీజేపీ కూటమి మధ్యే కేంద్రీకృతమైంది. విజయ్ తన పార్టీని స్థాపించినప్పటి నుండి ఎటువంటి కూటములో చేరకుండా 234 నియోజకవర్గాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించారు. తమిళనాడు రాజకీయాల్లో గత 50 ఏళ్లుగా ఏదో ఒక ప్రధాన ద్రావిడ పార్టీతో కూటమి లేకుండా గెలవడం అసాధ్యమనేది చరిత్ర చెబుతున్న సత్యం. విజయ్ ఈ విషయాన్ని విస్మరించి, కేవలం తనకున్న స్టార్ ఇమేజ్ తోనే గట్టెక్కవచ్చని భావించడం ఆయనకు పెద్ద మైనస్ అయింది. క్షేత్రస్థాయిలో బూత్ కమిటీలు లేకపోవడం, జిల్లాల్లో బలమైన రెండో శ్రేణి నాయకత్వం కరువవ్వడం విజయ్ పార్టీని బలహీనపరుస్తోంది. విజయ్ ప్రధానంగా డీఎంకేని తన బద్ధశత్రువుగా ప్రకటించుకున్నారు. అయితే, విశ్లేషకుల ప్రకారం విజయ్ చీల్చే ఓట్లు ప్రతిపక్షమైన ంఎంఆఓఐ లేదా తటస్థ ఓటర్లవే అయ్యే అవకాశం ఉంది. దీనివల్ల ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోయి, అంతిమంగా ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్‌కే మేలు జరుగుతుందనే ప్రచారం జరుగుతోంది. విజయ్‌ను బి-టీమ్ గా చిత్రీకరించే ప్రయత్నం కూడా జరుగుతోంది, ఇది తటస్థ ఓటర్లలో సందిగ్ధతను పెంచుతోంది. కూటమిలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు వంటి బలమైన భాగస్వామ్య పక్షాలు ఉన్నాయి. అటు అన్నాడీఎంకే కూడా బీజేపీ, పీఎంకే , వంటి పార్టీలతో పటిష్టమైన పొత్తు కుదుర్చుకుంది. ఈ రెండు పెద్ద కూటముల మధ్య విజయ్ ఒక ఎక్స్ ఫ్యాక్టర్ గా మిగిలిపోయే అవకాశం తక్కువని, కేవలం కింగ్ మేకర్ కావాలని ఆయన ఆశించినా అది కూడా కష్టమేనని సర్వేలు చెబుతున్నాయి. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కూడా విజయ్ కీలక రాష్ట్ర సమస్యలపై స్పష్టమైన వైఖరి తీసుకోలేదనే విమర్శలు ఉన్నాయి. కేవలం అవినీతి నిర్మూలన అనే సాధారణ నినాదంతో ఓట్లు పడవని, ప్రజలకు ఒక విజన్ చూపించడంలో ఆయన విఫలమయ్యారని తమిళ విశ్లేషకులు భావిస్తున్నారు. సెప్టెంబర్ 2025లో జరిగిన ఒక తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణ వంటి చట్టపరమైన చిక్కులు కూడా ఆయన ప్రచార సమయాన్ని వృధా చేశాయి. విజయ్ సభలకు జనం విపరీతంగా వస్తున్నా, ఆ జనం ఓట్లుగా మారుతారా అనేది పెద్ద ప్రశ్న. ఎంజీఆర్, జయలలిత కాలం నాటి సినిమా గ్లామర్ పాలిటిక్స్ ఇప్పుడు పని చేయడం లేదు. విజయ్ తన రాజకీయ ప్రయాణాన్ని ఒక లాంగ్ టర్మ్ ప్రమాదం కనిపిస్తోంది. విజయ్ కనీసం 15-20% ఓట్లు సాధించినా, అవి సీట్లుగా మారే ప్రాజెక్టుగా భావిస్తే ఈ ఎన్నికలు ఆయనకు ఒక పాఠంలా మిగులుతాయి.

వయసు కేవలం అంకె మాత్రమే

భోపాల్, ఏప్రిల్ 8, (న్యూస్ పల్స్) ప్రేమకు వయసుతో సంబంధం లేదని, మనసులు కలిస్తే చాలని మధ్యప్రదేశ్ హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. తనకంటే రెట్టింపు వయసున్న 40 ఏళ్ల వ్యక్తితో జీవించాలనుకున్న 19 ఏళ్ల యువతికి న్యాయస్థానం అండగా నిలిచింది. రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తూ, సదరు యువతి తన ఇష్టానుసారం తనకు నచ్చిన భాగస్వామితో కలిసి ఉండే పూర్తి హక్కు కలిగి ఉందని కోర్టు కీలక తీర్పునిచ్చింది. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ ప్రాంతానికి చెందిన 19 ఏళ్ల యువతి, అదే ప్రాంతానికి చెందిన 40 ఏళ్ల వ్యక్తితో ప్రేమలో పడింది. వీరిద్దరి మధ్య వయసు వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉండటంతో యువతి కుటుంబ సభ్యులు ఈ బంధాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తన కుమార్తెను ఆ వ్యక్తి అపహరించి, మాయమాటలతో లొంగదీసుకున్నాడని ఆరోపిస్తూ యువతి తండ్రి కోర్టును ఆశ్రయించారు. తన కుమార్తెకు రక్షణ కల్పించి, ఆమెను తన వద్దకు చేర్చాలని కోరుతూ హేబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు, యువతిని ధర్మాసనం ముందు హాజరుపరచాలని ఆదేశించింది. కోర్టులో హాజరైన యువతి తన అభిప్రాయాన్ని ఎంతో స్పష్టంగా వెల్లడించింది. నేను మేజర్ ని, నా నిర్ణయాలు నేను తీసుకోగలను. 40 ఏళ్ల ఆ వ్యక్తితో నేను స్వచ్ఛందంగానే సహజీవనం చేస్తున్నాను. నన్ను ఎవరూ బలవంతం చేయలేదు, నేను నా ఇష్ట ప్రకారమే అతనితో వెళ్లాను అని ఆమె ధీమాగా చెప్పడంతో కేసు మలుపు తిరిగింది. యువతి వాంగ్మూలాన్ని విన్న జస్టిస్ సునాయన దత్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రకారం 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తికి తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు ఉంది. భాగస్వామి వయసు ఎంత అనేది ఇక్కడ ప్రధానం కాదు. ఒక వ్యక్తి మేజర్ అయినప్పుడు, ఆమె ఎవరితో జీవించాలో నిర్ణయించే అధికారం తల్లిదండ్రులకు కానీ, సమాజానికి కానీ ఉండదు అని పేర్కొంటూ తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ తీర్పు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సామాజిక కట్టుబాట్లు, వయసు వ్యత్యాసాల కంటే వ్యక్తిగత స్వేచ్ఛ మరియు ప్రాథమిక హక్కులే అత్యున్నతమైనవని ఈ కేసు మరోసారి నిరూపించింది. ప్రస్తుతం ఆ యువతి తన భాగస్వామితో కలిసి సురక్షితంగా జీవించేందుకు హైకోర్టు పూర్తి అనుమతిని ఇచ్చింది.

ఇంట్లో కుస్తీ బయట దోస్తీ

తిరువనంతపురం ఏప్రిల్ 8,కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరింది. బీజేపీ అగ్రనేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. తాజాగా ఎర్నాకుళంలో జరిగిన భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొన్నారు. కేరళలో దశాబ్దాలుగా మారుతూ వస్తున్న ఎల్‌డీఎఫ్ యూడీఎఫ్ పాలనలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని అమిత్ షా పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు కేరళ వెలుపల దోస్తీ చేస్తూ, రాష్ట్రంలో మాత్రం ప్రజలను మభ్యపెట్టడానికి కుస్తీ పడుతున్నాయని ఆయన విమర్శించారు. ఈ రెండు కూటములు క్రమంగా క్షిణీస్తున్నాయని, కేరళ అభివృద్ధి కేవలం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయేతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. కేరళలోని సున్నితమైన అంశాలను ప్రస్తావిస్తూ, శబరిమల అయ్యప్ప దేవాలయం విషయంలో కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరించిన తీరును అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. దేవాలయంలో జరిగిన బంగారు ఆభరణాల చోరీ వ్యవహారంలో నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందని, భక్తుల మనోభావాలను ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం భక్తుల పక్షాన ఉంటుందని, దోషులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని హామీ ఇచ్చారు. అలాగే కేంద్ర పథకాలకు పేర్లు మార్చి తమవిగా ప్రచారం చేసుకుంటున్న ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీరును ఆయన ఎండగట్టారు. ఈ సభలో అమిత్ షాతో పాటు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఆంధ్రప్రదేశ్ బీజేపీ సీనియర్ నేత , జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అమిత్ షాకు ఘనస్వాగతం పలికిన విష్ణువర్ధన్ రెడ్డి, హోంమంత్రితో వేదిక పంచుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. కేరళలోని స్థానిక రాజకీయ పరిస్థితులు, ఎన్నికల ప్రచార సరళిపై అమిత్ షా ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. రాబోయే నాలుగు రోజులు ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని, ఇంటింటికీ వెళ్లి మోదీ ప్రభుత్వ విజయాలను వివరించాలని అమిత్ షా దిశానిర్దేశం చేసినట్లు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ బహిరంగ సభ ఎర్నాకుళం , పరిసర నియోజకవర్గాల్లో బీజేపీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యంగా క్రైస్తవ, హిందూ ఓటర్లను ఆకట్టుకునేలా అమిత్ షా చేసిన ప్రసంగం వ్యూహాత్మకంగా ఉందని భావిస్తున్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ పాలనల వల్ల కేరళ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని అమిత్ షా చేసిన వ్యాఖ్యానాలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ కింగ్ మేకర్ గా అవతరిస్తుందని ఆ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

రేవంత్ హిందూత్వ అస్త్రం

హైదరాబాద్, ఏప్రిల్ 8, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలి కాలంలో బాసర, భద్రాద్రి, వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చర్చకు దారి తీస్తోంది. కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, ఆధ్యాత్మిక కేంద్రాల పునరుద్ధరణకు వందల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ ఆయన చేస్తున్న పర్యటనలు కేవలం భక్తి కోణంలోనే కాకుండా, ఒక పక్కా రాజకీయ వ్యూహంతో కూడినవిగా భావిస్తున్నారు. తెలంగాణలో బీజేపీ తన హిందూత్వ నినాదంతో బలపడుతున్న తరుణంలో, ఆ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి సాఫ్ట్ హిందూత్వ మార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీపై ఉన్న మైనారిటీ అనుకూల పార్టీ అనే ముద్రను చెరిపివేయకుండా మెజారిటీ హిందూ ఓటర్లకు చేరువయ్యేందుకు ఆయన ఈ ఆలయాల అభివృద్ధిని ఒక వేదికగా చేసుకుంటున్నారు. బీజేపీ చేసే మతపరమైన విమర్శలకు అవకాశం ఇవ్వకుండా, తాము కూడా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని గౌరవిస్తామని చేతల్లో చూపిస్తున్నారు. తెలంగాణలో హిందూ ఓట్లే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీకి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో అడ్డుకట్ట వేస్తున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణలోని స్థానిక సెంటిమెంట్లతో ముడిపడి ఉన్న బాసర , భద్రాద్రి , వేములవాడ వంటి క్షేత్రాలకు పెద్దపీట వేస్తున్నారు. బాసర ఆలయ అభివృద్ధికి రూ. ?225 కోట్లు కేటాయించడం, తిరుమల తరహాలో అక్కడ రాజకీయ కార్యకలాపాలను నిషేధించాలని ఆదేశించడం ద్వారా ఆయన ఆధ్యాత్మికతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే సంకేతాలను ప్రజల్లోకి పంపారు. కేవలం ఆలయాల అభివృద్ధి మాత్రమే కాకుండా, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఆలయాలను బాగు చేయడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. యాదగిరిగుట్టను బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసినప్పటికీ, భద్రాద్రి వంటి ఇతర కీలక ఆలయాలను వదిలేశారనే విమర్శలు ఉన్నాయి. ఆ లోటును భర్తీ చేస్తూ, భద్రాద్రి మాస్టర్ ప్లాన్‌ను స్వయంగా సమీక్షించడం ద్వారా రేవంత్ రెడ్డి తనను తాను ఒక ప్రజా పక్షపాత ఆధ్యాత్మిక వాది గా ప్రొజెక్ట్ చేసుకుంటున్నారు. రేవంత్ రెడ్డి వ్యూహం కేవలం హిందూత్వకే పరిమితం కాలేదు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు ఆలయాల అభివృద్ధిపై దృష్టి పెట్టడం ద్వారా అన్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకోవాలని చూస్తున్నారు. బీజేపీ నాయకులు చేసే యాంటీ-హిందూ విమర్శలకు బాసర, వేములవాడ అభివృద్ధి పనులే సమాధానంగా ఆయన భావిస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఉన్న సంప్రదాయ ఓటు బ్యాంకుతో పాటు, మధ్యతరగతి హిందూ ఓటర్లను కూడా దగ్గర చేసే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి ఆలయాల చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు తెలంగాణలో త్రిముఖ పోటీని ఆసక్తికరంగా మార్చాయి. బీజేపీ హిందూత్వ నినాదానికి, కాంగ్రెస్ సాఫ్ట్ హిందూత్వ, అభివృద్ధి నినాదానికి మధ్య ఈ పోటీ సాగుతోంది. ఈ వ్యూహం గనుక ఫలిస్తే, భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ పెరగకుండా అడ్డుకోవడంలో రేవంత్ రెడ్డి విజయవంతమైనట్లే. అయితే, ఈ ఆధ్యాత్మిక పనులు కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా, గడువులోగా పూర్తయితేనే ప్రజల్లో ఆయనపై ఉన్న నమ్మకం మరింత బలపడుతుంది.

ప్రేమ, పెళ్లిళ్లకు పేరంట్స్ అనుమతులు...

గాంధీనగర్ ఏప్రిల్ 8, (న్యూస్ పల్స్) గుజరాత్‌లో ఇకపై ప్రేమ వివాహం చేసుకోవడం అంత సులువు కాదు. ఇంట్లో తెలియకుండా పెళ్లి చేసుకుని, ఆ తర్వాత రిజిస్ట్రేషన్ చేయించుకుందామనుకునే ప్రేమికులకు గుజరాత్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. వివాహ రిజిస్ట్రేషన్ చట్టానికి చేసిన తాజా సవరణల ప్రకారం, పెళ్లి చేసుకోబోయే జంట తాము ఈ విషయాన్ని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామో లేదో అధికారికంగా ప్రకటించాల్సి ఉంటుంది. అంతేకాదు, వారి ఆధార్ కార్డులు, ఫోన్ నంబర్లు , అడ్రస్ వివరాలను రిజిస్ట్రార్ కార్యాలయంలో సమర్పించడం తప్పనిసరి చేశారు.ఈ కొత్త నిబంధనల్లో అత్యంత కీలకమైన అంశం తల్లిదండ్రులకు నోటీసు . జంట దరఖాస్తు చేసుకున్న 10 వర్కింగ్ డేస్‌లో, రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి వారి తల్లిదండ్రులకు వాట్సాప్, ఎస్సెమ్మెస్ లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సమాచారం వెళ్తుంది. అంటే, ఇంట్లో చెప్పకుండా పెళ్లి చేసుకోవాలనుకునే వారి గుట్టును ప్రభుత్వమే నేరుగా తల్లిదండ్రులకు విప్పుతుందన్నమాట. సనాతన సంప్రదాయాలను రక్షించేందుకు , మోసపూరిత వివాహాలు అంటే లవ్ జిహాద్ వంటివి అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గుజరాత్ హోం మంత్రి హర్ష్ సంఘ్వి చెబుతున్నారు. మరో ముఖ్యమైన మార్పు 30 రోజుల వెయిటింగ్ పీరియడ్ . దరఖాస్తు చేసుకున్న వెంటనే పెళ్లి సర్టిఫికేట్ రాదు. కనీసం 30 రోజుల పాటు వేచి ఉండాలి. ఈ గడువులోగా పెళ్లికి సంబంధించి ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే, వాటిని అధికారులు పరిశీలిస్తారు. అలాగే, పెళ్లి ఫోటోలు, వివాహ ఆహ్వాన పత్రిక , సాక్షుల వివరాలను కూడా ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మైనార్టీ దాటినా తమకు నచ్చిన వారిని పెళ్లి చేసుకునే స్వేచ్ఛను ఈ చట్టం హరిస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని హక్కుల కార్యకర్తలు విమర్శిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రమేయం పెంచడం వల్ల ప్రేమ జంటలపై దాడులు , వేధింపులు పెరిగే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఈ ముసాయిదాపై ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్న ప్రభుత్వం, త్వరలోనే దీనిని పూర్తిస్థాయి చట్టంగా అమలు చేయనుంది.

పీఓకే విలీనం అడుగులు...

శ్రీనగర్, ఏప్రిల్ 8, (న్యూస్ పల్స్) 'పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) మళ్లీ భారత్‌లో అంతర్భాగం కాబోతోందా అంటే అవుననే అంటున్నారు విశ్లేషకులు. మౌద్యుల సంఘం అధ్యక్షుడు చేసిన ఈ వ్యాఖ్య కేవలం ఒక అభిప్రాయం కాదు.. భౌగోళిక, రాజకీయ మార్పులకు అద్దం పడుతోంది. పీవోకేలోని ముస్లింల మనస్తత్వంలో వస్తున్న మార్పు, పాకిస్తాన్‌పై వారిలో పెరుగుతున్న వ్యతిరేకత కారణమంటున్నారు.పీవోకేలోని ముస్లింలలో గతంలో ఉన్న భారత వ్యతిరేక ధోరణి ఇప్పుడు గణనీయంగా మారింది. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో జరిగిన అభివృద్ధి, పర్యాటకం పెరుగుదల, ఉద్యోగావకాశాల పెరుగుదల వంటివి పీవోకే ప్రజల వైఖరిలో మార్పు తెస్తున్నాయి. తాము పాకిస్తాన్‌లో ఉండి అభివృద్ధికి దూరమయ్యామని వారు గుర్తిస్తున్నారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లపై పీవోకే ముస్లింలలో ఉన్న అనుకూలత క్షీణించింది. పాకిస్తాన్ తమను కేవలం భారత్‌పై కుట్రలకు ఉపయోగించుకుంటోందని, తమ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని వారు గుర్తిస్తున్నారు. పాక్, బంగ్లాదేశ్ అనుకూలులలో కూడా భారత్ పట్ల అభిమానం పెరుగుతోంది.పాకిస్తాన్ ప్రభుత్వం పీవోకే ప్రజలపై చూపిస్తున్న నిర్లక్ష్యం, అణచివేత ప్రజలలో తిరుగుబాటుకు కారణమవుతోంది. పీవోకేలోని వనరులను పాకిస్తాన్ దోచుకుంటోంది. గోధుమ పిండిపై సబ్సిడీ లేదు, విద్యుత్ కోతలు, నిరుద్యోగం తాండవిస్తున్నాయి. పీవోకే అసెంబ్లీలో పాకిస్తాన్‌లో నివసిస్తున్న కాశ్మీరీ శరణార్థుల కోసం కేటాయించిన 12 సీట్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 సెప్టెంబర్‌లో చరిత్రలోనే అతిపెద్ద నిరసన జరిగింది. పాక్ సైన్యం కాల్పుల్లో ఇద్దరు చనిపోయారు, 22 మంది గాయపడ్డారు. ఇంటర్నెట్ నిలిపివేత, పోలీసుల మోహరింపు జరిగాయి. పాకిస్తాన్ పీవోకేను ఉగ్రవాద స్థావరంగా మార్చి, యువకులను ఉగ్రవాదులుగా మార్చి భారత్‌పై పంపుతోంది. ఇది స్థానికులకు ప్రమాదకరంగా మారింది.ఈ పరిణామాల నేపథ్యంలో పీవోకే ప్రజలు తమ స్వరం వినిపిస్తున్నారు. పీవోకేలోని రాజకీయ కార్యకర్త అమ్జద్ అయూబ్ మిర్జా వీడియో ద్వారా, 'పాకిస్తాన్ తీరుతో విసిగిపోయాం, భారత్‌లో విలీనం కావాలి' అని డిమాండ్ చేశారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, 'పీవోకేలోని ప్రజలే భారత్‌లో విలీనం కావాలని డిమాండ్ చేస్తున్నారు. అది త్వరలోనే జరుగుతుంది' అని ప్రకటించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా, 'పీవోకే భారత్‌లో భాగమే, ఎప్పటికైనా స్వాధీనం చేసుకుంటాం' అని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ప్రధాని మోదీ పది రోజుల్లో మూడు సార్లు పీవోకే గురించి ప్రస్తావించారు.పీవోకే భారత్‌లో విలీనం అనేది ఇక ఊహాగానం కాదు. అది సాధ్యమయ్యే లక్ష్యంగా మారింది. పాకిస్తాన్ తన తప్పుడు విధానాలతో పీవోకే ప్రజలను భారత్ వైపు నెడుతోంది. ముస్లింల మనస్తత్వంలో వస్తున్న మార్పు, పాకిస్తాన్ పట్ల వ్యతిరేకత పెరగడం ఇవన్నీ భారత్‌కు అనుకూలంగా మారుతున్న సంకేతాలు.

ఉక్కపోతలో ఈటెల

హైదరాబాద్, ఏప్రిల్ 8, భారతీయ జనతా పార్టీలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఉక్కపోతకు గురవుతున్నారా? పార్టీ మారుతానని సోషల్ మీడియాలో సొంత పార్టీ నేతలే దుష్ప్రచారం చేస్తున్నారని, వివిధ రకాలుగా ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఆయన భావిస్తున్నారా? అంటే తాజాగా చేసిన వ్యాఖ్యలు అవుననే అంటున్నాయి. దుష్ప్రచారంపై సొంత పార్టీ నాయకులపై పరోక్షంగా అప్పుడప్పుడు ఆక్రోషం సైతం వెళ్లగకుతున్నారు.ఈటెల రాజేందర్ మళ్లీ బి ఆర్ ఎస్ లో చేరుతున్నారని ఇటీవల సోషల్ మీడియాలో బాగా ప్రచారం జరుగుతోంది. ఇలా ప్రచారం జరగడం కొత్త కాదు. గతంలోనూ ఇలాంటి ప్రచారం జరగగా రాజేందర్ ఖండించారు. తాజాగా మళ్లీ ఆదివారం పూడూరు శివారులో ని నివాసంలో దుష్ప్రచారాన్ని ఖండించారు. కెసిఆర్ తనను భర్తరఫ్ చేశారని, ఆర్థికంగా అనేక ఇబ్బందులు పెట్టారని, అప్పటి ఇబ్బందులు తలుచుకుంటేనే బాధ అనిపిస్తుందని, ఎన్నో సమస్యలు ఎదుర్కొని మళ్లీ బి ఆర్ ఎస్ లో ఎలా చేరుతానని ఈటల రాజేందర్ ప్రశ్నించారు.ఈ ప్రచారం వెనుక సొంత పార్టీ నాయకుల హస్తముందని ఆయన భావిస్తున్నారు. గతంలో ప్రచారం జరిగినప్పుడు కూడా సొంత పార్టీ నాయకులపై నిప్పులు చెరిగారు. జూలై 19న హుజురాబాద్ నుంచి పార్టీ కార్యకర్తలు పూడూరులోని ఆయన ఇంటికి వచ్చిన సమయంలో ఘాటు వ్యాఖ్యలు చేశారు.' ఒక సైకో, శాడిస్టు, వాడు మనిషా, ఏ పార్టీలో ఉన్నాడు, కొడుకా బి కేర్ఫుల్'అని మండిపడ్డారు. ఎవరు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఈటెల రాజేందర్ సొంత నియోజకవర్గంలో హుజురాబాద్ వెళ్ళవద్దని బిజెపి నాయకులు ఆంక్షలు విధించారు. 20 ఏళ్లు ఆ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించారు. ఆయనకు పెద్ద సంఖ్యలో అనుచర గణం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈటెల రాజేందర్ అక్కడే పోటీ చేశారు. ఆ నియోజకవర్గంలో ప్రభావితం చేయగల నాయకుడు. అయినప్పటికీ హుజురాబాద్ వెళ్ళవద్దని పార్టీ పెద్దలు సూచించడం విస్మయానికి గురిచేస్తుంది.ఎన్నికల సమయంలో నాయకులందరినీ ప్రచారానికి పిలిచి పార్టీ అ భ్యర్థుల విజయానికి చర్యలు తీసుకుంటారు. ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోరు. కానీ ఈటెల రాజేందర్ ను హుజురాబాద్ రావద్దు అని చెప్పడం అంతర్గత పోరుకు అద్దం పడుతోంది. అంతర్గత వర్గ పోరులో బీజేపీ అభ్యర్థులు బలయ్యారు. ఈటల రాజేందర్ కు ఢిల్లీ పెద్దలతో సత్సంబంధాలు ఉన్నాయి. వివిధ సందర్భాలలో కేంద్ర మంత్రులను, అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ లను కలుస్తుంటారు. కానీ రాష్ట్ర నాయకులతో విభేదాలు ఉన్నాయి. పదవులు రాకుండా రాష్ట్ర నాయకులు అడ్డుకుంటున్నారని రాజేందర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.సొంత పార్లమెంటు నియోజకవర్గం మల్కాజిగిరి లోను తన ప్రభావాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఈటెల రాజేందర్ అనుమానిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ఇతర నాయకులు వేలు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని భావించి గెలిచేవారికి టికెట్లు అని ప్రకటించారు. అంతేగాక ఈ నియోజకవర్గంలో తనకున్నంత అవగాహన ఇంకొకరికి ఉండదని స్పష్టం చేశారు.

తారామతి పార్టీలో ఎందరెందరో....

హైదరాబాద్, ఏప్రిల్ 8, తారామతి బారాదరి రిసార్ట్ లో ఏర్పాటు చేసిన పార్టీలో డ్రగ్స వినియోగం జరగటం.. శనివారం అర్ధరాత్రి ఈగిల్ పోలీసులు తనిఖీలు నిర్వహించటం ఆరుగురు డ్రగ్స్ వినియోగం జరిపినట్లుగా గుర్తించి.. వారిని డీ అడిక్షన్ సెంటర్ కు తరలించటం తెలిసిందే. చారిత్రక కట్టడంగా గుర్తింపు పొందిన ఇందులో నిర్వహించిన మత్తుపార్టీలో పెద్ద ఎత్తున లిక్కర్ సర్వ్ చేయటం షాకింగ్ గా మారింది. కారణం.. ఈ పార్టీకి సంబంధించి ఎక్సైజ్ శాఖ నుంచటి అనుమతులు తీసుకోకుండానే పెద్ద ఎత్తున మద్యాన్ని వచ్చిన అతిథులకు అందించటం చూస్తే.. నిబంధనల్ని ఏ మాత్రం పట్టించుకోలేదన్న విషయం అర్థమవుతుంది.ఈ పార్టీకి దాదాపు 400 మంది వరకు వచ్చినట్లుగా తెలుస్తోంది. వీరిలో 35 మందిని పరీక్షించినట్లుగా చెప్పినా.. దాదాపు అరవై మంది వరకు పరీక్షలు జరిపారని తెలుస్తోంది. వీరిలో ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లుగా గుర్తించారు. వీరిలో బాలీవుడ్ నటుడు కం మోడల్ అబ్దుల్ సర్వర్.. యోగేశ్వర్.. అభినాశ్ ఫణి.. బ్రెట్ జాసన్.. నిహార్, ఆషి (వీరిద్దరూ భార్యభర్తలు) కొకైన్ తీసుకున్నట్లుగా తెలుస్తోంది. మోరే దేన్ ఫ్రెండ్స్ పేరుతో నిర్వహించిన ఈ మత్తు పార్టీ కపుల్ ఫ్రెండ్లీగా పెద్ద ఎత్తున ప్రచారం చేయటం గమనార్హం. ఈ కారణంతో వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున జంటలు రావటం విశేషం. ఈ ఈవెంట్ గురించి హైదరాబాద్ కంటే ఎక్కువగా ఢిల్లీ.. ముంబయి.. బెంగళూరు నుంచి విద్యార్థులు.. యూత్ హాజరైనట్లుగా గుర్తించారు. ఈ పార్టీని నిర్వహించిన వ్యక్తిని చంద్రగా భావిస్తున్నారు. తెర వెనుక వేరే వారు ఉంటారని తెలుస్తోంది. వీరికిడ్రగ్స్ ఎలా వచ్చాయన్న దానిపై ఇప్పుడు ఫోకస్ చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండా ఈ పార్టీని నిర్వహించటం చూస్తే.. అంత పబ్లిక్ గా పార్టీ నిర్వహస్తూ కనీస అనుమతులు తీసుకొని బరితెగింపు ఏమిటి? అన్నది ప్రశ్న. తారామతి బారాదరిలో నిర్వహించిన ఈవెంట్ ను మ్యూజిక్ జోనర్ ఇష్టపడే వారి కోసమన్నట్లుగా ప్రచారం జరిగింది. 400 ఏళ్ల నాటి గోల్కొండ కోట పరిసరాల్లో.. ఆధునిక లైటింగ్ మధ్య భిన్నమైన సౌండ్ సిస్టమ్ తో విభిన్నమైన వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నట్లుగా భారీ ప్రచారం చేయటంతో ఆ పార్టీకి వేర్వేరు నగరాల నుంచి పెద్ద ఎత్తున హాజరైనట్లుగా చెబుతున్నారు. పోలీసుల దాడుల్లో నాలుగు గ్రాముల కొకైన్.. నాలుగు గ్రాముల ఎండీఎంఏ పిల్స్ తో పాటు ఇతర మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలు నిర్వహించిన తర్వాత డ్రగ్స్ వినియోగంతో సంబంధం లేని వారి వివరాల్ని సైతం పోలీసులు సేకరించి పంపినట్లుగా తెలుస్తోంది.

జాతీయ మెగా లోక్ అదాలత్ విజయానికి కృషి చేసిన పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలు

జగిత్యాల జిల్లాలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు బార్ అసోసియేషన్ సభ్యులను జిల్లా జడ్జి రత్న పద్మావతి అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు.

శనివారం నాడు నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో జిల్లా పరిధిలో మొత్తం 3034 కేసులు పరిష్కారం కావడం జరిగింది. ఈ విజయానికి కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులను ఈ రోజు జిల్లా కోర్టు ప్రాంగణంలో సత్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా జడ్జి రత్న పద్మావతి మాట్లాడుతూ, పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది సమిష్టిగా కృషి చేసి కేసుల్లో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి "రాజీ మార్గమే రాజమార్గం" అని అవగాహన కల్పించినందువల్లే ఈ స్థాయిలో కేసులు పరిష్కారం కావడం సాధ్యమైందన్నారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు.గతంలో ఎప్పుడూ లేని విధంగా భారీ స్థాయిలో కేసులు పరిష్కరించడంలో సమన్వయంతో పనిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు బార్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ, రానున్న రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ , అదనపు జిల్లా జడ్జి నారాయణ, లీగల్ సెల్ సెక్రటరీ వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ, మేజిస్ట్రేట్ లు లావణ్య,నికిషా, డిఎస్పి రఘు చందర్, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు, అలాగే జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మైలేజ్ కన్నా... డ్యామేజ్ ఎక్కువ..!

హైదరాబాద్, ఏప్రిల్ 8, తెలంగాణ రాజకీయాల్లో హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీరు తీవ్ర దుమారం రేపుతోంది. తాజాగా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సైతం కౌశిక్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాడిన పదజాలం విన్నవారికి ఇప్పటికే ఓ క్లారిటీ వచ్చేసింది. త్వరలో కౌశిక్ రెడ్డి శాసనసభ సభ్యత్వంపై వేటు లేదా కఠిన చర్యలు తప్పవనే సంకేతాలు చెప్పకనే చెప్పేశారు సీఎం. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డిపై అసెంబ్లీలో నిప్పులు చెరిగిన విధానం, ఏకంగా ఓ ఎమ్మెల్యే అసెంబ్లీ నక్సలైట్‌గా కౌశిక్ రెడ్డిని పోల్చిన తీరు పెను సంచలనంగా మారింది. ఓ ఎమ్మెల్యేపై అసెంబ్లీలో ఇంత రచ్చ అవసరమా అని కొందరు అనుకోవచ్చు, కానీ కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా 2021లో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి ఆయన దూకుడు మాములుగా లేదంటున్నారు రాజకీయ విమర్శకులు. తాజాగా సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లడుతుండగా తుపాకీతో కాల్చిపడేస్తానంటూ అసెంబ్లీలో సైగలు చేసి, అవమానించారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎథిక్స్ కమిటీని సైతం ఏర్పాటు చేసి వేటుకు రంగం సిద్ధం చేశారు. కౌశిక్ రెడ్డిని వివాదాలు వెంటాడతాయో లేక తానే వివాదాలను ముద్దాడుతాడో తెలియదు కానీ, ఎక్కడుంటే అక్కడ పొలిటిక్ రచ్చ సర్వసాధారణంగా మారింది. 2024లో హైదరాబాద్‌లో విధినిర్వహణలో ఉన్న ఓ ఎస్ఐపై అనుచితంగా ప్రవర్తించాడని, విధులకు ఆటంకం కలిగించాడని కౌశిక్ రెడ్డిపై అప్పట్లో కేసు నమోదైంది. హైదరాబాద్ కౌశిక్ నివాసం చుట్టూ భారీగా పోలీసులు మోహరించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ వివాదానికి ముందు తన భార్య శాలినీ పుట్టినరోజు సందర్భంగా యాదాద్రి గుడిలో ఫొటో షూట్ నిర్వహించి, సోషల్ మీడియాలో వీడియోలో పోస్ట్ చేయడంపై కౌశిక్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చెలరేగాయి.2025లో కరీంనగర్ కలక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లడుతుండగా, నువ్వు ఏ పార్టీ ఎమ్మెల్యేవి చెప్పంటూ కౌశిక్ రెడ్డి మధ్యలో జోక్యం చేసుకోవడం, సంజయ్‌తో బాహాబాహీకి దిగడం వివాదంగా మారింది. తనపైన కౌశిక్ రెడ్డి దాడి చేశాడంటూ ఎమ్మెల్యే సంజయ్ ఇచ్చిన ఫిర్యాదుతో సెక్షన్ 126,115, 352, 292ల కింద కేసు నమోదు చేసిన కరీంనగర్ పోలీసులు, హైదరాబాద్ వచ్చి కౌశిక్ రెడ్డిని బలవంతంగా అరెస్ట్ చేసి కరీంనగర్ స్టేషన్ కు తరలించారు.ఓ గ్రానేట్ సంస్థ యజమానిని బెదిరించి 50లక్షలు డబ్బు డిమాండ్ చేశారనే ఆరోపణలపై జూన్ 1, 2025లో శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి విదేశాలకు వెళ్లే ప్రయత్నం చేస్తుండగా కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేసి, ఎక్స్ టార్షన్ కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. అంతకు ముందు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు చీరా, గాజులు చూపిస్తూ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఇటీవల సమక్క సారక్క జాతర జరుగుతున్న సమయంలో వీణవంక మండలంలోని సమ్మక్క జాతరకు కుటుంబ సమేతంగా వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన హంగామా అంతా ఇంతా కాదు, విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారిని మతం పేరుతో దూషించాడంటూ పెను దుమారం రేగింది. అదే రోజు బలవంతంగా కౌశిక్ రెడ్డిని అదుపులోకి తీసుకోవడం, రోజంతా హైడ్రామా కొనసాగింది. ఆవేశంలో మాట్లడాను , కావాలని మతం పేరుతో పోలీసు అధికారిని దూషించలేదంటూ క్షమాపణలు కోరుతూ మరుసటి రోజు వీడియో విడుదల చేయడంతో వివాదం కాస్తా తాత్కాలికంగా సర్దుమణిగింది.ఇలా ఒకటేమిటి హుజూరాబాద్ గడచిన ఎన్నికల సమయంలో కౌశిక్ రెడ్డి ఓట్లు అభ్యర్థించిన తీరు, కుటుంబ సమేతంగా విడుదల చేసిన వీడియోలు రాజకీయంగా వివాదాలను తెచ్చిపెట్టాయి. బీఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్‌కు పార్టీ మారిన ఎమ్మెల్యేలు అరెకెపూడి గాంధీ, దానం నాగేందర్‌పై కౌశిక్ చేసిన వ్యాఖ్యలపై అంతే స్థాయిలో వాళ్లు స్పందించిన విధానం తిరిగి కౌశిక్ మెడకు చుట్టుకున్నాయి.కండలు తిరిగిన శరీరాకృతితో కనిపించే కౌశిక్ రెడ్డి, హావభావాలు, మాట్లాడే విధానం, ఎదుటి వ్యక్తులతో దురుసుగా ప్రవర్తించిన తీరుతో అధికార కాంగ్రెస్ పార్టీ విసిగిపోయింది. అదును చూసి దెబ్బకొట్టింది. అసెంబ్లీ నుంచి సాగనంపేందుకు సిద్ధమైంది. అయితే బీఆర్ఎస్ మాత్రం తమ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దూకుడుతో పార్టీకి డ్యామేజ్ జరుగుతుందో, మైలేజ్ వస్తుందో, అర్థం కాని అయోమయంలో కనిపిస్తోంది. సమర్థిస్తే పరువు పోతుంది. వెనుకేసుకొస్తే జనం నవ్వుతారేమో అనే దీర్ఘాలోచనలో ఉన్నట్లు కనిపిస్తోంది. కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరి, ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత జరిగిన వరుస ఘటనల వల్ల పార్టీకి లాభం కంటే, నష్టమే ఎక్కువ. దూకుడు తప్పుకాదు, ఆవేశం తప్పుకాదు, కానీ ఎక్కడ వాడాలో తెలియకపోవడం అతిపెద్ద ముప్పు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విషయంలో అదే జరుగుతోందంటున్నారు రాజకీయ విశ్లేకులు. విమర్శించడం, దాడి చేయడం, అరెస్ట్ అవ్వడం, నోరు జారడం, క్షమాపణలు చెప్పడం.. ఇలా కౌశిక్ రెడ్డికి గత కొంతకాలంగా అలవాటైపోయింది. ఈసారి అసెంబ్లీలో కడియంపై సైగలు చేసి అడ్డంగా దొరికేశాడంటున్న అధికార పార్టీ, భవిష్యత్‌లో మరెవరూ ఇలా మాట్లాడకుండా చేస్తామంటూ చెప్పిమరీ వేటు వేసేందుకు సిద్ధమైంది.

కరీంనగర్ లో బీఆర్ఎస్ ప్లీనరీ

కరీంనగర్, ఏప్రిల్ 8, కేసీఆర్ మాటలనే అస్త్రాలుగా వాడతారు. పదునైన తన డైలాగులతో ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తారు. తీరా చూస్తే ఆచరణలో అవి పెద్దగా ముందుకు సాగవని విమర్శలు ఉన్నాయి. దానికి ఉదాహారణలు కూడా ఉన్నాయి. కేసీఆర్ గత ఏడాది పార్టీ ప్లీనరీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కనుక చూస్తే తాను ఇక నుంచి జనంలో ఉంటాను అన్ బిగ్ స్టేట్మెంట్ ఇచ్చేశారు. ఈ రోజు నుంచి మీటింగుల మీద మీటింగులే, జనంలో ఉంటూ కాంగ్రెస్ సర్కార్ ని నిలదీస్తామని అన్నారు. కానీ ఆ తరువాత కేరాఫ్ ఫాం హౌస్ గానే కథ సాగింది. మళ్ళీ గత ఏడాది డిసెంబర్ నెలలో కేసీఆర్ మీడియా ముందుకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ ఇక మీదట జనంలో ఉంటాం, కొత్త ఏడాది అంటీఅ 2026లో వరసగా అనేక జిల్లాలలో మీటింగ్స్ పెడతాం, ఇక సమరమే అని గర్జించారు. కానీ అది కూడా జరగలేదు. చూస్తూండగానే ఏడాది గడచిపోయింది. ఇక ఈసారి ప్లీనరీ ఎక్కడ అన్న చర్చ బీఆర్ఎస్ పార్టీలో సాగుతోంది. అయితే ఉమ్మడి కరీం నగర్ జిల్లాలో నిర్వహిస్తారు అని అంటున్నారు. దానికి కారణం ఉత్తర తెలంగాణాలో బీఆర్ఎస్ కారు జోరు తగ్గిది అన్న భావన ఉండడమే. 2023 ఎన్నికల్లో కూడా బలమైన ఈ ప్రాంతంలో సరిగా వర్క్ చేసుకోకపోవడం వల్ల దక్కాల్సిన సీట్లు కూడా దక్కలేదు అన్న భావనతో బీఆర్ ఎస్ పెద్దలు ఉన్నారుట. ఉద్యమ కాలం నుంచి కూడా తమకు అన్ని విధాలుగా కలిసి వచ్చి అచ్చి వచ్చిన ఉమ్మడి కరీంనగర్ లోనే ప్లీనరీ పెడితే అది మంచి ఊపు ఇస్తుందని ఆ మీదట రానున్న కాలమంతా బీఆర్ఎస్ కారు స్పీడ్ అందుకుంటుందని లెక్కలేస్తున్నారు అంతే కాదు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించే భారీ ప్లీనరీలోనే కాంగ్రెస్ కి రాజీనామా చేసి బయటకు వచ్చిన సీనియర్ నేత మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డిని కండువా కప్పి చేర్చుకుంటారు అని అంటున్నారు. ఆ విధంగా తమ బలం పెరిగింది అన్న సందేశాన్ని ఈ సభ సాక్షిగా ఇస్తారు అని అంటున్నారు. రాజకీయ అనుభవంలోనూ సీనియారిటీలోనూ కేసీఆర్ కి సమకాలీనుడు సరి జోడు అయిన జీవన్ రెడ్డి చేరికను కూడా ఒక సంబరంగా నిర్వహించి క్యాడర్ కి సందేశం ఇవ్వాలని చూస్తున్నారుట. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్లీనరీ తరువాత అయినా కేసీఆర్ జనంలోకి వస్తారా గట్టిగా మాట్లాడుతారా అన్న చర్చ సాగుతోంది. ఈ నెల 27న బీఆర్ఎస్ ప్లీనరీ ఉంది. ఆ సభలో కేసీఆర్ ఏమి మాట్లాడుతారు అన్నది కూడా అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే గత ప్లీనరీలో కేసీఆర్ ప్రసంగంలో పస లేదని సొంత కుమార్తె నాటి బీఆర్ ఎస్ మహిళా నాయకురాలు అయిన కవిత సంధించిన లేఖాస్త్రాలు అప్పట్లో వైరల్ అయ్యాయి. బీజేపీని విమర్శించడంలో పెద్దగా ఫోకస్ పెట్టలేదని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. మరి ఈసారి కేసీఆర్ ఏ అస్త్రాలను సిద్ధం చేసుకుని సభకు వస్తున్నారో చూడాల్సి ఉంది అని అంటున్నారు.

సర్కారీ కొలువుల్లేకపోయినా... భారీగా ఉద్యోగాలు

హైదరాబాద్, ఏప్రిల్ 8, ఆసక్తికర లెక్కలు వెలుగు చూశాయి. తెలంగాణ రాష్ట్రం కొలువులకు కేరాఫ్ అడ్రస్ గా మారుతోంది. దేశ వ్యాప్తంగా ఉన్న ఐటీ కొలువులు మాత్రమే కాదు.. పారిశ్రామిక రంగాల విస్తరణతో పాటు.. కొత్త సంస్థలు కొలువు తీరటంతో పాటు.. సేవా రంగం భారీ ఎత్తున విస్తరిస్తున్న వేళ.. ఉపాధి కల్పనలో తెలంగాణ రాష్ట్రం దూసుకెళుతోంది. కాకి లెక్కలు కాకుండా.. ఉద్యోగులు ఎవరైనా సరే.. ఈపీఎఫ్ వో వద్ద నమోదయ్యే గణాంకాల ప్రకారం చూస్తే.. ఆశ్చర్యానికి గురి చేసే గణంకాలు తెర మీదకు వచ్చాయి. గడిచిన ఎనిమిది నెలల విషయాన్నే తీసుకుంటే.. దాదాపు 3.12 లక్షల మంది తొలిసారి ఉద్యోగాల్లో చేరినట్లుగా వెల్లడైంది. ఈ కొలువుల్లో అధిక నైపుణ్యం ఉన్న ఉద్యోగాలు మాత్రమే కాదు.. మధ్యస్థాయి కొలువులు సైతం గణనీయంగా పెరిగిన విషయం వెల్లడైంది. ఈ పెరిగిన కొలువుల్లో కీలకభూమిక పోషించింది మాత్రం హైదరాబాద్.. రంగారెడ్డి జిల్లాలే అని చెప్పాలి. ఈపీఎఫ్ వో గణాంకాల్ని పరిశీలిస్తే రాష్ట్రవ్యాప్తంగా 55.42 లక్షల మంది పని చేస్తున్నట్లు తేలింది. ఇందులో ఒక్క హైదరాబాద్.. రంగారెడ్డి జిల్లాల్లోనే 42.8 లక్షల మంది ఉండటం గమనార్హం. ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే 31.39 లక్షల మంది ఉద్యోగులు ఉన్నట్లుగా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలోని అత్యధిక ప్రాంతం ఈ రెండు జిల్లాల్లోనే ఉందన్న సంగతి తెలిసిందే. గడిచిన ఐదేళ్లలో దాదాపు 7.23 లక్షల మంది కొత్తగా ఉద్యోగాల్లోకి వచ్చారు. రంగారెడ్డి జిల్లాలో 4 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. అదే సమయంలో నిజామాబాద్.. ఆదిలాబాద్ జిల్లాల్లో మాత్రం ఉద్యోగుల సంఖ్య కాస్త తగ్గింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో (2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు మధ్యకాలం) కొత్తగా వచ్చిన ఉద్యోగాలు భారీగా వచ్చాయి. గడిచిన ఐదేళ్లలో వచ్చిన ఉద్యోగాల్లో దాదాపు 30 శాతానికి పైనే ఉండటం ఆసక్తికరంగా మారింది. ఇదంతా చూస్తే.. హైదరాబాద్ కొలువులకు నెలవుగా మారటమే కాదు.. మహానగర స్థాయి ఏమిటన్న విషయాన్ని చెప్పకనే చెప్పేస్తుందని చెప్పాలి.

మెహదీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడి హత్య..

ఓ బాలుడు హత్యకు గురైన ఘటన మేహిదిపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.టోలిచౌకి లో ఉన్న నైస్ జ్యూస్ సెంటర్లో పనిచేసే ఇద్దరు మధ్య గొడవ బాలుడి హత్యకు దారి తీసింది. జ్యూస్ సెంటర్లో పనిచేసే మోఫిల్ (19), గుల్జార్ ఆలం (16) మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత చిన్న విషయమై గొడవపడ్డారు. ఆగ్రహానికి గురైన మోఫిల్ జ్యూస్ సెంటర్లోని ఒక గరిటె తీసుకొని గుల్జార్ ఆలం తలపై గట్టిగా కొట్టాడు. దీంతో ఆలం అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు.

27ఇద్దరూ బీహార్ రాష్ట్రానికి చెందినవారుగా సమాచారం.కాగా నైస్ జ్యూస్ సెంటర్ రాత్రి మొత్తం తెరిచే ఉంటుందని,ఇంకా ఆలం మైనర్ కావడంతో ఓనర్ ఎలా షాపులో పనికి పెట్టుకున్నాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అంతే కాకుండా సంబంధిత అధికారులు జ్యూస్ సెంటర్ యజమానిపై బాలుడు మృతికి కారణమైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు.

ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కావడం దేవుడు మనకు ఇచ్చిన వరం అని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని ఆయన విమర్శించారు. హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ లో టీఎన్జీవో రంగారెడ్డి జిల్లా యూనియన్ కార్యాలయాన్ని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (ఓఖీఇఆ) వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి తో కలిసి స్పీకర్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు పని చేస్తున్నారని స్పీకర్ అన్నారు. ఉద్యోగుల సమస్యలను కూడా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. కొంగరకలాన్ లో ఉన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని మార్చలనే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని ... హయత్ నగర్ పరిసరాల్లో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని చూస్తున్నారన్నారు. కార్యాలయం మార్పు తరువాత అక్కడే ఉద్యోగ సంఘం కార్యాలయానికి స్థల కేటాయింపుతో పాటు నిర్మాణం కూడా ప్రభుత్వం తరుపు చేయిస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ , ప్రధాన కార్యదర్శి ముజీబ్ లు పాల్గొన్నారు

గోరక్షకుడిపై దాడి.. హిందూ సంస్థల నిరసన

హైదరాబాద్ కమిషనరేట్ మిర్చేట్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. అక్రమంగా తరలిస్తున్న గోవులను ఆపే ప్రయత్నం చేసిన గోరక్షకుణ్ణి కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ సమీపంలో దుండగులు దారుణంగా దాడి చేశారంటూ మహేశ్వరం బిజెపి నాయకుడు అందేల శ్రీరాములు, బిజెపి శ్రేణులు నిరసనకు దిగారు. అక్రమంగా తరలిస్తున్న గోవులపై పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ కూడా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గో రక్షకుని పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈరోజు సాయంత్రం వరకు నిందితుల పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు.

కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం

మీ పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణం

పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుంది

'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్ తో మంత్రి లోకేష్ ఆత్మీయ భేటీ

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం

యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలకు ఘనంగా సత్కారం

మంగళగిరి: కష్టపడిన వారిని గుర్తించాలనేది పార్టీ సిద్ధాంతం అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న టాప్ 10 ఫెర్ఫార్మర్స్ తో

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అనేది ఒక వ్యవస్థ. మనం అందరం ఆ వ్యవస్థలో భాగం. మీ పనితీరు వల్లే ఇక్కడ వరకు రాగలిగారు. రేపు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు గారి పక్కన కూర్చొంటారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుంది. వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమని గుర్తించాలి. పార్టీలో సంస్కరణల కోసం నేను పోరాడుతున్నా. కార్యకర్తే అధినేత. గ్రామ పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇంఛార్జ్ పొలిట్ బ్యూరో వరకు రాగలగాలి.ఎన్నికల్లో విజయం సాధించాలంటే పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలిఎన్నికల్లో విజయం సాధించాలంటే పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ దిశానిర్దేశం చేశారు. మనం కోరుకున్న మార్పు సాధ్యం కావాలంటే అందరం కలిసికట్టుగా పనిచేయాలి. పార్టీ భవిష్యత్ దృష్ట్యా కడప మహానాడులో తీర్మానించిన 6 శాసనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పార్టీ సిద్ధాంతాలను వివరించేందుకు 365 రోజులూ శిక్షణ తరగతులు నిర్వహిస్తాం. 2019-24 మధ్య జగన్ రెడ్డి ఎమ్మెల్యేలనే కలవలేదు. మనం కార్యకర్తలను కలుస్తున్నాం. నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నాం. వారానికోరోజు పార్టీ కార్యాలయానికి వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నాం. పార్టీ కోసం ప్రాణాలర్పించిన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కోసం చట్ట సవరణ చేశాం. మీరందరూ క్షేత్రస్థాయిలో ఉండి పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం అందరినీ మంత్రి నారా లోకేష్ ఘనంగా సత్కరించి ఎన్టీఆర్ జ్ఞాపికను బహూకరించారు. పార్టీ కార్యాలయంలో మంత్రి లోకేష్ తో ఆత్మీయ భేటీ పట్ల 'మై టీడీపీ యాప్' ఉత్తమ కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. తాము జీవితాంతం మర్చిపోలేమని ఆనందం వ్యక్తం చేశారు.

ధాన్యంతో అన్నదాల నిరీక్షణ

నిజామాబాద్, ఏప్రిల్ 8, మార్చి మూడో వారం నుంచే వరి కోతలు ప్రారంభమై ప్రస్తుతం వేగంగా సాగుతున్నాయి. రైతులు పెద్ద ఎత్తున ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తరలిస్తున్నప్పటికీ కొనుగోళ్లు జరగకపోవడంతో నిల్వ సమస్యలు తీవ్రంగా మారాయి.పదిహేను రోజులుగా రైతులు ధాన్యాన్ని కుప్పలుగా వేసి కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నా, ఇప్పటివరకు ఒక్క క్వింటాల్ కూడా అధికారికంగా కొనుగోలు కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఏర్పాటు చేయాల్సిన 22 ఐకేపీ, 5 పిఎసిఎస్, 3 మెప్మా కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదు. గతంలో కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే రైతులు ధాన్యం రాశులు పోసి వేచి చూస్తున్నారు. ధాన్యం పండించి కోత కోసిన అన్నదాతలకు నిరీక్షణ తప్పడం లేదు. మండలంలోని పలు గ్రామాలలో గత పది, పదిహేను రోజుల నుండి వరి కోతలు మొదలయ్యాయి. వరి కోతలు మొదలై చేతికొచ్చిన పంటను కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించి ఆరబోసుకున్నారు. ఇంకా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం అన్నదాతలను ఒకింత ఆందోళనకు గురి చేస్తుంది. మండలంలో దాదాపు 25 శాతం వరి పొలాలు కోతలు పూర్తయ్యాయి. అయినా ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో కొంతమంది రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి నష్టపోవాల్సిన పరిస్థితి వస్తోంది. ఇప్పటి వరకు మంగపేట మండలంలో ఎక్కడా కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఊసే లేదు. దీనికి తోడు గత నాలుగు రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పులకు అన్నదాతలు మరింత ఆందోళనకు గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం, వర్షాలు పడే అవకాశాలు కనబడుతుండడంతో కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతాంగం కోరుతుంది పలు గ్రామాలలో గత పది, పదిహేను రోజుల నుండి వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు రోజుల నుండి ఆకాశం మబ్బుగా ఉంది. ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితి. వర్షం వస్తే కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం తడిచిపోయే అవకాశం ఉంది. దీంతో రైతులకు నష్టం వాటిల్లుతుంది. మండలంలో ఒకటి, రెండు చోట్ల లాంఛనంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పత్రికలకు ప్రకటనలు ఇవ్వడమే తప్ప మండలంలో ఇప్పటి వరకు ఎక్కడా ఒక్క బస్తా వడ్లను కూడా కొనలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి.

కలవరపడుతున్న రైతులు..

ఎండల కారణంగా తేమ శాతం అనుకూలంగా ఉన్నప్పటికీ, అకాల వర్షాల భయం రైతులను కలవరపెడుతోంది. ఇతర ప్రాంతాల్లో వారం రోజుల క్రితమే ధాన్యం కేంద్రాలకు రాక ప్రారంభమైనప్పటికీ, కొనుగోళ్లు ఎక్కడా ప్రారంభం కాలేదని రైతులు చెబుతున్నారు. ధాన్యం కుప్పలుగా పేరుకుపోవడంతో వాటి రక్షణ కూడా సమస్యగా మారింది. ప్రస్తుత పరిస్థితుల ప్రకారం పూర్తిస్థాయిలో కొనుగోళ్లు ప్రారంభం కావడానికి ఇంకా సమయం పట్టే అవకాశముందని తెలుస్తోంది. ఇదే సమయంలో అకాల వర్షాలు, వడగండ్ల వానల ముప్పు ఉండటంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి తమను మండల రైతులు కోరుతున్నారు.వడ్లను గతంలో ధాన్యం కొనుగోలు చేసిన చోటుకు తీసుకువచ్చి 10 రోజులు అవుతోంది. కొనుగోలు కేంద్రం ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియట్లేదు. ఇప్పటి వరకు ఇక్కడ ఈ విధమైన ఏర్పాట్లు చేయలేదు ఈడ పరిస్థితి చూస్తుంటే ఇంకా సమయం పట్టేటట్టు ఉంది.

సహ ఉద్యోగినిపై అత్యాచారం

సికింద్రాబాద్.. బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది.ఏవికన్స్ పైలెట్ శిక్షణ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న యువతిపై అదే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి అత్యాచారం చేసిన ఘటన కలకలం రేపింది.కేరళకు చెందిన నసిముద్దీన్ తనపై అత్యాచారానికి పాల్పడ్డట్లు యువతి బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేరళ ప్రాంతానికి చెందిన నసీముద్దీన్, దమ్మైగూడ కు చెందిన సల్మాన్ లు ఏవికన్స్ పైలెట్ శిక్షణ సంస్థ లో ఇన్స్ట్రక్టర్లుగా విధులు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో అదే సంస్థలో శిక్షణ తీసుకుంటున్న యువతి వాళ్లతో చదువుకుంటూ సోదర భావంతో ఉండేదని అన్నారు. నసీముద్దీన్ యువతితో సన్నిహితంగా మెలుగుతూ తన భార్య తనను మోసం చేసిందని ఆమెకు చెప్పే మానసికంగా లోపర్చుకొని ఆమెపై బలవంతంగా అత్యాచారం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. దమ్మాయిగూడ లో ఉండే సల్మాన్ ఇంటికి సైతం వెళ్లి ఆమెపై అఘాయిత్యానికి పాల్పడేందుకు ప్రయత్నించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న బేగంపేట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు

లేబర్ కార్మికులకు ఫంక్షనల్ ఏర్పాటు చేయాలి

ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వున్న స్థానిక కలెక్టర్ కార్యాలయంలో లేబర్ కార్మికులకు ఫంక్షనల్ ఏర్పాటు చేయాలి అని కార్మికుల కు అడ్డ ఏర్పాటు చేయాలని లేబర్ కార్డు ఉంటే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయాలి అని వినతి పత్రం అందజేయడం జరిగింది అని ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ అన్నారు అనంతం వారు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి లో భాగస్వామ్యం లో ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మికుల కుటుంబాలలో శుభ కార్యక్రమం కు ఇతర కార్యక్రమాలకు ఫంక్షనల్ లేకపోవడంతో కార్మికులందరూ ఇబ్బందులకు గురవుతున్నారు అని అదేవిధంగా కార్మికులందరికీ లేబర్ అడ్డ ను ఏర్పాటు చేయాలని కోరారు ఒక అడ్డా లేకపోవడంతో కార్మికులందరికీ పని దొరకపోవడంతో పాటు పని చేయించుకునే ఇంటి యాజమాన్యాని కూడా ఇబ్బంది పడుతున్నారు అడ్డ ఉంటే ఇరువురికి ఇబ్బంది ఉండదు అతి ముఖ్యంగా నిజమైన కార్మికుడికి లేబర్ కార్డులు జిల్లా వ్యాప్తంగా చాలా మందికి లేవు వారందరిని గుర్తించి అర్హులైన వారందరికీ లేబర్ కార్డులో ఇవ్వాలి అదేవిధంగా లేబర్ కార్డు ఉండడం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను జిల్లా కార్మిక శాఖ నుంచి అన్ని గ్రామాలలో ఎక్కువ మొత్తంలో కరపత్రాల ద్వారా ఆటో ద్వారా వేరే ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలి అని నాగుల అరవింద్ తెలియజేశారు.

మియాపూర్ పీఎస్ ముందు బీఆర్ఎస్ అందోళన

హైదరాబాద్ మియాపూర్ పోలీసు స్టేషన్ ముందు బీఆర్ఎస్ నేతలు అందోళనకు దిగారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ఒత్తిళ్లకు తల్లోగ్గి బీఆర్ఎస్ నాయకులు పై అక్రమ కేసులు మియాపూర్ పోలీసులు నమోదు చేసారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల రవి యాదవ్ బుధవారం నాడు బీఆర్ఎస్ లీగల్ టీం తో కలిసి విచారణ కు హాజరైయారుఏ. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ లీగల్ టీం సభ్యులు మాట్లాడుతూ రవి యాదవ్ మీద మియాపూర్ పోలీసులు ఇల్లీగల్ ఎఫ్ఐఆర్ ఖీ నమోదు చేయడం జరిగింది. సెక్షన్ 352, 356 కింద కేసు నమోదు చేశారు. రీసెంట్ గా సుప్రీం కోర్ట్ నల్ల బాలు కేసులో జడ్జి మెంట్ ఇచ్చిన విషయాన్నీ ప్రస్తావించారు. నల్ల బాలు కేసులో ఎవరైతే బాధితుడు ఉన్నాడో అతనే కంప్లైంట్ ఇవ్వాలి.. కంప్లైంట్ చేసిన వెంటనే ఈఎఖీ నమోదు చేయవద్దని హై కోర్ట్, సుప్రీం కోర్ట్ జడ్జ్ మెంట్ ఉందని గుర్తు చేశారు. పోలీసులు హై కోర్ట్, సుప్రీం కోర్ట్ జడ్జ్ మెంట్ లను వాయులెట్ చేశారు. రాజకీయ ప్రలోభాలకు లోబడి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవి యాదవ్ మీద తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. బీఆర్ ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడితే బీఆర్ఎస్ శ్రేణులకు లీగల్ టీం సపోర్ట్ గా ఉంటుంది. ప్రాపర్ గా ఇన్వెస్ట్ గెషన్ చేసి కేసు క్లోజ్ చేయకపోతే హై కోర్ట్ కు వెళ్లి డిఫమేషన్ సూట్ వేస్తాం.. ఇలాంటి తప్పుడు కేసులు పెడితే ప్రజలకు పోలీసు వ్యవస్థ మీద ఉన్న నమ్మకం పోతదని అన్నారు. .

ఉద్యోగుల నిరంతర కృషితోనే విద్యుత్ శాఖకు మంచి పేరు వచ్చింది

మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి రాష్ట్ర విద్యుత్ సంస్థ నూతన కార్పొరేట్ కార్యాలయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం ప్రారంభించారు. రూ.30 కోట్లతో విద్యుత్ శాఖ నూతన కార్పొరేట్ కార్యాలయాన్ని నిర్మించింది.

మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయ సాధన దిశగా విద్యుత్ ఉద్యోగులు పనిచేయడం హర్షణీయం. విద్యుత్ ఉద్యోగుల నిరంతర కృషితోనే విద్యుత్ శాఖకు మంచి పేరు వచ్చింది. పీఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల అమలలో ఉద్యోగులు పాత్ర చాలా కీలకం. వరదలు సమయంలో రాత్రి, పగలు అనే తేడా లేకుండా విద్యుత్ ఉద్యోగులు పని చేశారు. విద్యుత్ చార్జీలు పెంచకుండా నిరంతరాయ విద్యుత్తును కూటమి ప్రభుత్వం అందిస్తోంది . లో ఓల్టేజి సమస్యలు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా సబ్ స్టేషన్ల నిర్మాణం జరుగుతోంది. గతంలో ఎన్నడలేని విధంగా రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంని అన్నారు.

విద్యుత్ చార్జీలు పెంచకూడదనే సీఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల్లో విద్యుత్ శాఖపై సంతృప్తి స్థాయి పెరుగుతోందని అన్నారు.

చెంగిచర్ల వాటర్ బోర్డు కార్యాలయాన్ని ముట్టడించిన సూరజ్ నగర్ కాలనీవాసులు

5 రోజులకోసారి 45 నిముషాలు వాటర్ వదిలితే ప్రజలు ఎలా బ్రతుకాలి ,అధికారులను నిలదీసిన కాలనీ వాసులు

బోడుప్పల్(చంగిచర్ల)ఏప్రిల్ 8 :బోడుప్పల్ మునిసిపల్ పరిధిలోని బొల్లిగూడా సూరజ్ నగర్ కాలనీలో నెలకొన్న నీటి సమస్యపై కాలనీ అధ్యక్షులు జే. రవిచంద్ర ఆద్వర్యం లో పెద్ద ఎత్తున కాలనీ వాసులు చెంగిచర్ల వాటర్ బోర్డు కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు.అనంతరం వాటర్ బోర్డు మేనేజర్ యాదగిరిని కలిసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం కాలనీ ప్రెసిడెంట్ రవి చంద్ర మాట్లాడుతూ కాలనిలో దాదాపు 500 కుటుంబాలు నివసిస్తున్నాయని ప్రతి నాలుగు రోజులకు ఒకసారి లేదా ఐదు రోజులకు ఒకసారి మంచి మీరు వదలడం మూలంగా ప్రజలు అనేక

ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.అంతే కాకుండా వేసవి కాలం దృష్ట్యా కాలనీలోని అనేక బోర్లు ఎండి పోయాయని గత్యంతరం లేక వాటర్ ట్యాంకులపై ఆధారపడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వాటర్ ప్రెషర్ ఉండదు ఇచ్చిన 45 నిమిషాలైనా కూడా నాలుగైదు బిందెల నీళ్లు వస్తాయి మళ్ళీ నాలుగు రోజుల వరకు ఎలా బ్రతకాలని వాటర్ బోర్డు అధికారులను నిలదీయడం జరిగిందని రవిచంద్ర తెలిపారు.

దీనిపై వాటర్ బోర్డ్ అధికారులను వివరణ కోరగా మా పరిధిలో 7 కాలనీలు ఉన్నాయని పై నుండి మాకు వచ్చే వాటర్ ను అన్ని కాలనీ వాసులు సమ న్యాయంగా విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

ముక్యంగా కాలనిలో అందరూ మునిసిపల్ నల్లకు మోటార్లు బిగించడం మూలంగా మోటార్లు లేనివారికి ప్రేషేర్ తక్కువ వస్తుందన్నారు.వేసవి దృష్ట్యా ప్రస్తుతం తాము వదులుతున్న నీరు కుటుంబం లోని 5.6 సబ్యులకు సరిపోతుందన్నారు.

వేసవి దృష్ట్యా వాటర్ ప్రాబ్లమ్ సహజమని ఒక్క నెల రోజులు ప్రజలు సర్దుక పోవలసి ఉంటుందన్నారు.

కాగా ప్రజా ప్రతినిధులు ఓట్లకోసం ,సభలు సమావేశాలు, సన్మానాలకే వస్తారు తప్ప ఇలాంటి పరిస్థితుల్లో పట్టించుకోకపోవడం దారుణమని పలువురు కాలనీ వాసులు విమర్శిస్తూన్నారు.

మరోప్రక్క రాజకీయ పార్టీలకు చెంది నేతలు అధికారం లో ఉండి కూడా పట్టింపులు పోయి తమకు ఓటు వేసి గెలిపించిన ప్రజలను పట్టించుకోకపోవడం దారుణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ కార్యక్రమం లో కాలనీ వ్యవస్థాపక సీనియర్ నాయకులు శంకర్,

జనరల్ సెక్రటరీ కపిల్ దేవ్, ట్రెజరీ జగదీష్, బెజ్జంనాగేశ్వరరావు,వెంకటేశ్వరులు, రవీందర్ మండల కాలనీ సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

వారాహి ప్రత్యంగిరా శరభేశ్వర స్వామి దేవాలయాల మహా ప్రారంభోత్సవం

తెలంగాణ మంత్రులకు ఘన ఆహ్వానం

హైదరాబాద్:ఏప్రిల్ 8: తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా సమీపంలోని కుకునూరుపల్లి గ్రామంలో నిర్మాణం పూర్తిచేసుకుంటున్న శ్రీ శ్రీ శ్రీ వారాహి అమ్మవారు, ప్రత్యంగిరా దేవి, శరభేశ్వర స్వామి దేవాలయాల మహా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖులను ఆహ్వానించే కార్యక్రమం కొనసాగుతోంది.

ఈ దేవాలయ సముదాయం కుకునూరుపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా రూపుదిద్దుకుంటోందని నిర్వాహకులు తెలిపారు. దేవాలయాల మహా ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఏప్రిల్ 29, 30 మరియు మే 1, 2 తేదీలలో అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ నేపథ్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖను, పశుసంవర్ధక శాఖ, యువజన మరియు క్రీడల శాఖ మంత్రివర్యులు వాకాటి శ్రీహరిని హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే--ఎంపీ కాలనీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ వారాహి ఉపాసకులు, వారాహి--ప్రత్యంగిరా--శరభేశ్వర స్వామి దేవాలయాల చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ, అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.బి. శ్రీధర్ కలిసి మంత్రులను శాలువాలతో ఘనంగా సన్మానించి దేవాలయాల మహా ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రికలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ, భక్తిశ్రద్ధలతో వారాహి--ప్రత్యంగిరా--శరభేశ్వర స్వామి దేవాలయాలను నిర్మిస్తున్న దేవాలయాల చైర్మన్ మాతృశ్రీ మమతమ్మ సేవలను ప్రశంసించారు. ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. దేవాలయాల మహా ప్రారంభోత్సవ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతామని పేర్కొన్నారు.

కుకునూరుపల్లి గ్రామంలో నిర్మితమవుతున్న ఈ దేవాలయ సముదాయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రముఖ పుణ్యక్షేత్రంగా అవతరించబోతుందని నిర్వాహకులు తెలిపారు.

మాతృత్వం అనేది గొప్ప వరం

సికింద్రాబాద్.. మాతృత్వం అనేది గొప్ప వరమని, తల్లి బిడ్డలు సురక్షితంగా ఉంటేనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బోయగూడా లోని మిడ్ వైఫరీ శిక్షణ సంస్థలో ఏర్పాటుచేసిన సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనీమియా ముక్త్ భారత్ అనే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కుటుంబ నియంత్రణ, జాతీయ పోషకాహార విలువలు, గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టికాహారం, శిశు ఆలన పాలన తదితర స్టాళ్లను ఆయన పరిశీలించారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి బిడ్డలు క్షేమంగా ఉండాలని ఆయన అన్నారు.మిడ్ వైఫరీ విధానాన్ని పెంపొందించి బలోపేతం చేసి గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాల్సిన అవశ్యకత ఉందని అన్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రాలను పెంచి వారికి చేయూత అందిస్తామని తెలిపారు.మిడ్ వైఫరీ శిక్షణ సంస్థలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేసే ఆలోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. మిడ్ వైఫరీల ను పెంచడం మూలంగా శిశు మరణాల సంఖ్య తగ్గుతుందని అన్నారు. గత రెండేళ్లలో 7 వేల పై చిలుకు నర్సుల నియామకాలు జరిగినట్లు వెల్లడించారు.

సాదాసీదాగా ముగిసిన దిశా సర్వసభ్య సమావేశం

పోరిక బలరాం నాయక్

భద్రాద్రి బ్యూరో (ఏప్రిల్ 08) భద్రాద్రి జిల్లాలో దిశా సర్వసభ్య సమావేశం బుధవారం జిల్లా కేంద్ర ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి అధ్యక్షత వహించారు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కో-చైర్మన్‌గా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, దిశా కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశంలో గత దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతి సమగ్రంగా సమీక్షించబడింది. ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి జిల్లా అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పనుల పురోగతిని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి, గత నిర్ణయాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టంగా సూచించారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తుందని, ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇచ్చే విధంగా మార్పు వచ్చి, మిగిలిన 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖలో అనేక మార్పులు రావడం వలన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం సమగ్ర చర్చ జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని, ప్రతి పథకం లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారులకు సమయానికి ప్రయోజనాలు చేరేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రత, ఆహార నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, అంబులెన్స్, డయాలసిస్ సేవల విస్తరణ, సికిల్ సెల్ అనీమియా, హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాలపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ, అమృత్ పథకాల కింద తాగునీటి సరఫరా, పైప్‌లైన్ లీకేజీలను తొలగించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలలో త్రాగునీటి సరఫరా పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల పనుల ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఐటీడీఏ నిధులతో చేపట్టిన పనులలో ఆలస్యానికి కారణాలను వివరించాలని అధికారులు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించి, అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, మారుమూల ప్రాంతాల వరకు త్రాగునీటి సరఫరా కల్పించాలని, ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయడం కోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దిశా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రాధాన్యతగా తీసుకుని వాటి అమలును వేగవంతం చేయాలని, ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఆరోగ్య సిబ్బంది సేవలకు గుర్తింపు -- హెల్త్ వీక్‌లో అవార్డుల ప్రదానం

గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక వర్క్‌షాప్ -- మేడ్చల్ జిల్లాలో హెల్త్ వీక్ కార్యక్రమాలు

ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 08:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మరియు ప్రజా ఆరోగ్య సంచాలకుల ఆదేశాల మేరకు, 2026 ఏప్రిల్ 6 నుండి 11 వరకు "హెల్త్ వీక్" ను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లాలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్‌లో ఆశా ఫెసిలిటేటర్లు, ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లకు "సేఫ్ మదర్‌హుడ్" పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల ఆంటినేటల్ చెకప్‌లు, మాతృ మరణాల రేటు, సిజేరియన్ ప్రసవాలు, గర్భధారణ సమయంలో జాగ్రత్తలు, పోషణ మరియు పి సి డ పి ఎన్ డి టి చట్టంపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు మరియు అవార్డులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీ ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ గారు అధ్యక్షత వహించి, 2026 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీతలను అభినందించారు. ఆయన తన ప్రసంగంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్య శాఖ పాత్ర ఎంతో కీలకమని, గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందించడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సత్యవతి, డా. లావణ్య రెడ్డి, డా. శ్రీదేవి, డా. గీతా ప్రసాద్, డా. పవన్ కుమార్ రెడ్డి, డా. కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం లో విద్యుత్ జేఏసీ కార్మికుల స్ట్రైక్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజాబలం) ఖమ్మం విద్యుత్ శాఖలో సగానికి పైగా కార్మికులు వివిధ పేర్లతో అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్నారని కొంతమందిని ఆర్టిజన్లుగా గుర్తించారు కానీ వారికి సరైన వేతనాలు లేవని కన్వర్షన్ చేయాలని, పీ ససురేటు మీటరేడర్లు ,బిల్ కలెక్టర్లు ,ఆన్ మేన్ కార్మికులు ,ట్రాన్స్ఫార్మర్ లో ,పనిచేసే వాళ్లు స్టోర్లో పని చేసే వాళ్ళు, వాచ్మెన్లు ,ట్రాన్స్కో లో పనిచేసే వారిని , సి బి డి గా పిలవబడే వారందరికీ కనీస వేతనాలు ఇచ్చి ఆర్టిజన్లుగా గుర్తించాలని ,ఆర్టిజన్ల అయిన వారి ఉద్యోగ భద్రత కల్పిస్తూ కన్వర్షన్ చేయాలని

ఏపీఎస్ఈబి రూల్స్ అమలు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో గతంలో దశలవారీగా ఆందోళన జరిగి ఈరోజు చివరిగా స్టయిక్ లోకి వెళ్లి సభ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ నిరసనను కొనసాగించారు ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ యుగంధర్ అన్వర్ రామకృష్ణ రెడ్డి శ్రీకాంత్ వీకి నాయకత్వం వహించారు వీరికి సంఘీభావంగా 1104 నాయకులు రవికుమార్ సిఐటియు నాయకులు ఎం ప్రసాద్ 1535 నాయకులు శ్రీనివాస్ టి ఆర్ వి కే నాయకులు వీరికి సంఘీభావం తెలిపి తమ మద్దతు కొనసాగించారు ఇప్పటికైనా యాజమాన్యం వీరి దుస్థితిని గమనించి వీరిని ఆర్టిజన్లుగా గుర్తించాలని ఆర్టిజన్లను ఏపీఎస్ఈబి రూల్స్ అమలు చేసి కన్వర్షన్ చేయాలని వీరు డిమాండ్ చేసినారు లేని పక్షంలో స్ట్రైక్ లోకి వెళ్లారని ఇది యధావిధిగా కొనసాగుతుందని ఇంకా ఉధృతం చేయనున్నట్లు వారు తెలిపారు. కావున వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని చర్చలకు పిలిచి సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని జేఏసీ డిమాండ్ చేసినది అని తెలిపారు

అవుట్‌డోర్ ప్రకటన విధానం పై రాష్ట్ర హైకోర్టు స్టేటస్ కో ఆదేశం జారీ



హైదరాబాద్, ఏప్రిల్ 8 అవుట్‌డోర్ ప్రకటన విధానం -- CURE 2026కు సంబంధించిన 04 మార్చి 2026 తేదీ న జారీ చేసిన జి.ఓ. ఎంఎస్ నెం. 84ను సవాల్ చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్ల సమూహంలో (డబ్ల్యూ.పీ. నెం. 8313, 8346, 8350 మరియు 8357 ఆఫ్ 2026) స్టేటస్ కో కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారాలను న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు.

ఈ పిటిషన్లలో ముఖ్యమైనదైన డబ్ల్యూ.పీ. నెం. 8350 ఆఫ్ 2026ను తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (టోమో) తరపున, దాని కార్యదర్శి కొంకల రమేష్ మరియు ఇతర పిటిషనర్లు దాఖలు చేసి, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వు మరియు విధానం చట్టబద్ధత, అమలుపై ప్రశ్నలు లేవనెత్తారు.

వాదనలు విన్న అనంతరం, ఈ అంశం విస్తృత ప్రజా ప్రాధాన్యత కలిగినదిగా గౌరవనీయ కోర్టు అభిప్రాయపడింది మరియు దీన్ని సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. తదనుగుణంగా ప్రతివాదులు తమ కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ, కోర్టు పేర్కొంది. "ఇంతలో, పిటిషనర్లకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిని యథాతథంగా కొనసాగించాలి." జి.ఓ. ఎంఎస్ నెం. 84 మరియు అవుట్‌డోర్ ప్రకటన విధానం -- CURE 2026పై పిటిషనర్లు అనేక ఆందోళనలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా, భాగస్వాముల ప్రతిపాదనలను సరైన రీతిలో పరిగణలోకి తీసుకోకపోవడం, కోర్టు ముందు ఇచ్చిన పూర్వ ఆదేశాలున్నప్పటికీ వినిపించే అవకాశం ఇవ్వకపోవడం వంటి అంశాలను వారు ప్రస్తావించారు. అలాగే డబ్ల్యూ.పీ. నెం. 5442 ఆఫ్ 2026లో జరిగిన పరిణామాలు మరియు పక్షాల వాదనలు కూడా విచారణలో ప్రస్తావించబడ్డాయి. కాగా ఈ మధ్యంతర ఉపశమనం (ఇంటిరిమ్ రిలీఫ్)ను స్వాగతిస్తూ, తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తెలిపింది .ఈ ఆదేశం భాగస్వాములకు తక్షణ రక్షణను అందించడంతో పాటు, ఈ అంశానికి ఉన్న విస్తృత ప్రజా మరియు పరిశ్రమ ప్రాధాన్యతను గుర్తించిందని పేర్కొంది. తెలంగాణలో అవుట్‌డోర్ ప్రకటన రంగం ఆరు దశాబ్దాల చరిత్ర కలిగి ఉండి, ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధిని విస్తృతంగా కల్పిస్తున్నదని సంఘం వెల్లడించింది.

అన్ని భాగస్వాములకు సముచితమైన వాదనావకాశం కల్పించిన తరువాత ఈ అంశంపై న్యాయపరంగా తుది తీర్పు వెలువడుతుందనే నమ్మకాన్ని సంఘం వ్యక్తం చేసింది. చట్టబద్ధంగా హోర్డింగ్ ప్రకటనలు నిర్వహిస్తున్న వారి హక్కులను రక్షించేందుకు అవసరమైన న్యాయపరమైన చర్యలను కొనసాగిస్తామని సంఘం పునరుద్ఘాటించింది.

కంటోన్మెంట్ బోర్డు పరిధిలో టిఫిటి వసూళ్లలోఅలసత్వం

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మల్లిఖార్జున్ సభ్యురాలు బానుక నర్మద

హైద్రాబాద్ ఏప్రిల్ 8: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో టిఫిటి జరుగుతున్న నిరంతర ఆలస్యాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మల్లిఖార్జున్ సభ్యురాలు బానుక నర్మద పేర్కొన్నారు.

కంటోన్మెంట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ బోర్డుకు చట్టబద్ధంగా రావలసిన ఆదాయం సమయానికి అందకపోవడం వల్ల అభివృద్ధి పనులు మరియు ప్రజా సేవలు తీవ్రంగాప్రభావితమవుతున్నాయన్నారు

మధ్యవర్తిత్వ వ్యవస్థ కారణంగా ఏర్పడుతున్న ఈ ఆలస్యాలు అనవసరమైనవి మాత్రమే కాకుండా, కంటోన్మెంట్ బోర్డు ఆర్థిక స్వతంత్రతను దెబ్బతీస్తున్నాయి. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలంటే, బోర్డు ఆర్థికంగా బలపడడం అత్యవసరం మన్నారు.

అదృష్టవశాత్తు అసెంబ్లీ నందు MLA గణేష్ కి మాట్లాడేందుకు 4 సార్లు అవకాశం వచ్చినా కంటోన్మెంట్ TPT బకాయిల విషయం లేవనెత్తకపోవడం దురదృష్టకర మన్నారు అంతే కాకుండా ఇప్పటి వరకు కంటోన్మెంట్ కు బకాయిలు ఉన్న సుమారు 100 కోట్ల రూపాయలు తక్షణమే ఛెల్లించె విధంగా క్రృషి ఛేయాలని కోరారు. ప్రతిసారి అడుక్కోవడమే గాని రాష్ట్ర ప్రభుత్వం స్వతహాగా చెల్లించిన దాఖలాలు లేవు.

అందువల్ల Transfer of Property Tax (TPT) ను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ద్వారా నేరుగా వసూలు చేయుటకు తక్షణ నిర్ణయం తీసుకోవాలని బానుక నర్మదా డిమాండ్ చేసారు

ప్రజల అభివృద్ధి, పారదర్శక పరిపాలన, మరియు వేగవంతమైన సేవల కోసం ఈ నిర్ణయం అత్యంత కీలకం. ఆలస్యం ఇక అస్సలు సహించేది లేదని ఆమె హెచ్చరించారు

వరద ముంపునకు గురైన గిరిజన గురుకుల పాఠశాల నాగిరెడ్డిపేట్ కు గ్రీన్కో ఫౌండేషన్ ఆపన్నహస్తం

– కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఐఏఎస్ సమక్షంలో కంప్యూటర్ల అందజేత.

కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి: బుధవారం కామారెడ్డి జిల్లా, సరంపల్లిలోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల, గతేడాది వచ్చిన భారీ వరదల కారణంగా తీవ్రమైన నష్టాన్ని చవిచూసింది. ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్ పూర్తిగా నీట మునిగిపోయి విద్యార్థుల చదువుకు ఆటంకంగా మారింది. ఈ సమస్యను ప్రిన్సిపల్ బి. అమర్ సింగ్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఐఏఎస్ దృష్టికి తీసుకువెళ్లగా, వారు సానుకూలంగా స్పందించి తక్షణ సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు.. గ్రీన్కో ఫౌండేషన్ ప్రతినిధులకు, అలాగే ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉద్యోగుల రెగ్యులరైజేషన్ హైకోర్టు తీర్పును అమలు చేయాలి

ఐ హెచ్ ఆర్ ఏ ఆంధ్ర ప్రదేశ్ సివిల్ రైట్స్ చెర్మెన్ కరణం తిరుపతి నాయుడు డిమాండ్

విశాఖపట్టణం ఏప్రిల్ 8: : తాత్కాలిక ఉద్యోగుల క్రమబద్ధీకరణపై హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని ఐ హెచ్ ఆర్ ఏ ఆంధ్ర ప్రదేశ్ సివిల్ రైట్స్ చెర్మెన్ కరణం తిరుపతి నాయుడు నేదొక ప్రకటనలో డిమాండ్ చేశారు.

దశాబ్దాలుగా తాత్కాలిక ప్రతిపదికపై తక్కువ వేతనాలతో ఉద్యోగులతో పని చేయించుకోవడం శ్రమ దోపిడీ అని, తెలుగు గంగ, ప్రాజెక్టు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునివ్వడం పట్ల తిరుపతి నాయుడు హర్షం వ్యక్తం చేశారు. తాత్కాలిక ప్రాతిపదికపై రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేయించుకుంటూ తక్కువ వేతనాలు ఇవ్వడంపై హైకోర్టు ఘాటుగా స్పందించిన నేపథ్యంలో గతంలో సమాన పలుకు సమాన వేతలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ నేటికీ ఎక్కడ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పులను చట్టాలను అమలు చేయాల్సిన పాలకులు ప్రభుత్వం కార్మిక ఉద్యోగ లు శ్రమను గుర్తించకుండా. ప్రభుత్వా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వివిధ తాత్కాలిక ఉద్యోగులైన మూడు లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, జీవీఎంసీ వివిఎంఆర్డిఏ. ఆర్టిసీ, మెడికల్, హార్టికల్. అగ్రికల్చర్. పంచాయతీ రాజ్. గిరిజన కార్పొరేషన్. టూరిజం. దేవాదాయ,వివిధ ప్రభుత్వ కార్పొరేషన్ లో, ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న లక్ష మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, దాదాపు 40 వేల మంది ఎన్ఎంఆర్, కంటింజెంట్, పార్టైమ్ కంటింజెంట్, డైలీవేజ్, హాస్టల్ డైలీవేజ్ తదితర తాత్కాలిక ఉద్యోగులందర్నీ వెంటనే రెగ్యులర్ చేయాలని, రెగ్యులరైజేషన్లోగా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.గౌరవ వేతనం తదితర పేర్లతో అంగన్వాడీలను, ఆశాలను, మధ్యాహ్నభోజన పథకం 108. 104. . కార్మికులను, వెలుగులో విఓఏ లతో, మెప్మాలో ఆర్పీలతో, గ్రామపంచాయతీ, స్వచ్ఛభారత్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్,ను నామమాత్రపు వేతనాలతో రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి పని చేయించుకుంటోంది. వీరందర్నీ కూడా రెగ్యులరైజ్ చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని ఐ హెచ్ ఆర్ ఏ ఆంధ్ర ప్రదేశ్ సివిల్ రైట్స్ చెర్మెన్ తిరుపతి నాయుడు డిమాండ్ చేసారు.

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 8 (ప్రజాబలం ప్రతినిధి)సిరిసిల్లలోని 25వ వార్డు పద్మనగర్ లో ప్రజా ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా లబ్ధి పొందిన గాజుల లహరి రామకృష్ణ దంపతులు బుధవారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆడెపు ప్రభాకర్, వార్డు అధ్యక్షుడు కనకరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దంపతులను ఆశీర్వదించారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షుడు, గ్రంథాలయ చైర్మన్, వార్డు ఇన్చార్జిలు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని లక్ష్యంతో ప్రభుత్వం ఉందని, అర్హత ఉండి రానివారు మళ్లీ అప్లికేషన్ పెట్టుకోవడానికి ప్రజా పాలన ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు.

సీజ్ఫైర్.. ఇరాన్కు మద్దతుగా కశ్మీరీల సంబరాలు

న్యూ డిల్లి ఏప్రిల్ 8 : అమెరికా-ఇరాన్ యుద్ధానికి 15రోజులు సీజ్ఫైర్ ప్రకటించడంతో జమ్ముకశ్మీర్లోని అనేక ప్రాంతాల్లో సంబరాలు మొదలయ్యాయి. ఇది ఇరాన్ సాధించిన విజయమని అక్కడి ప్రజలు పేర్కొన్నారు. కశ్మీర్లోని బుద్గాం, శ్రీనగర్, కుల్గాం, బారాముల్లా, బందీపోర్తో పాటు జమ్మూలోని పూంచ్ సహా కార్గిల్ జిల్లాల్లో టపాసులు కాల్చి, డాన్సులు చేస్తూ సెలబ్రేట్ చేసుకున్నారు. కాగా ఇటీవల కశ్మీరీలు ఇరాన్కు విరాళాలు సైతం ఇచ్చారు.

ఉన్నట్లుండి దుకాణాలు కూల్చేసారు

మల్కాజ్ గిరి మల్కాజ్గిరిలో ఫుట్పాత్పై ఉన్న షాపులను టౌన్ ప్లానింగ్ అధికారులు, పోలీసులు తొలగించారు. ఉన్నట్లు ఉండి ఇలా మా షాపులు కూల్చేస్తే మేము ఇప్పుడు ఎక్కడ బ్రతకాలి.. ఏం చేయాలని దుకాణాదారులు వాపోయారు. 20 రోజుల కింద కూడా మీ షాపులకు ఫైన్ కట్టాలని రూ.5 వేలు కట్టించుకున్నారు.. అప్పుడు కూడా మా షాపులు ఇక్కడ ఉండకూడదని చెప్పలేదు. మాకు కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదు. మా ప్రాణాలు పోయినా సరే మేము ఇక్కడ నుండి వెళ్ళమని తెగేసి చెప్పారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం లక్ష్యం

మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 8:మేడ్చల్ - మల్కాజిగిరి ప్రతినిధి: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బుధవారం (08-04-2026) జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ ఫైజాన్ అహ్మద్, మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (ప్రాఆకే) సందర్శించారు.

ఈ సందర్శనలో భాగంగా ఆయన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యాంశాలు:

- రికార్డుల తనిఖీ: ఆసుపత్రికి సంబంధించిన హాజరు పట్టికలు, మందుల నిల్వ రిజిస్టర్లు మరియు రోగుల చికిత్స రికార్డులను అదనపు కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకూడదని అధికారులను ఆదేశించారు.
- బాలింతలతో ముఖాముఖి: ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలింతలతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వారికి అందుతున్న పౌష్టికాహారం, వైద్య సేవలు మరియు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై ఆరా తీశారు. శిశువుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు.
- వైద్యులకు సూచనలు: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నేపథ్యంలో, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని వైద్యులకు మరియు సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అత్యవసర వైద్య సేవల విభాగం వైద్యులకు త్వరితగతిన అందుబాటులోకి తేవాలి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:ఏప్రిల్ 08, 2026- నిర్మల్:- జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలోని అత్యవసర వైద్య సేవల విభాగాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పట్టణంలోని జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం చివరిదశలో ఉన్న అత్యవసర వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఆసుపత్రి భవంతి నిర్మాణానికి సంబంధించి మ్యాపులను సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన వివరాలు, ఇంకా చేపట్టవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఆ తర్వాత వివిధ విభాగాలను పరిశీలించారు. శస్త్ర చికిత్సల గదులు, డయాలసిస్ కేంద్రం, ఐ.సి.యు, గైనిక్ విభాగం, ఎలక్ట్రికల్ యూనిట్, ఫైర్ సేఫ్టీ విభాగాలు పరిశీలించారు. మిగిలి ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవల నిమిత్తం అందుబాటులోకి తేవాలన్నారు.

అనంతరం సమీపంలోని యుడిఐడి (సదరం) కేంద్రం, డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్ లు పరిశీలించారు.

ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర వైద్య సేవల విభాగం, రక్త పరీక్షల గది, తదితర విభాగాలు పరిశీలించారు. అన్ని రకాల రిజిస్టర్లను చూశారు. బ్లడ్ బ్యాంక్ ను తనిఖీ చేసి, రికార్డు పరిశీలించారు. రికార్డుల్లో ఇంతకుముందు బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తం పొందిన వారికి ఫోన్ చేసి, వివరాలు సరిపోల్చారు. రికార్డులు, రసీదులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.

ఈ తనిఖీలలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంతకుముందు పట్టణంలోని గుల్జార్ మార్కెట్ ప్రాంతంలో గల బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స కొరకు రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, స్థానిక కౌన్సిలర్ తౌహిదుద్దిన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందాలి...

సురక్షిత మాతృత్వం కొరకు వైద్యుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలి....

జిల్లా అదనపు (రెవిన్యూ) కలెక్టర్ పి. అమరేందర్.

నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి జిల్లా లోని ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందేలా వైద్య ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ అన్నారు. బుధవారం నాడు 99 రోజుల ఆరోగ్య మిషన్ కార్యక్రమం లో నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గర్భవతులకు బాలింతలకు సురక్షిత మాతృత్వం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గౌరవ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ సమాజంలో మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం,సమాజం బాగుంటుందని,మహిళా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి మహిళ విద్యావంతురాలు అయితే వైద్యులు ఆరోగ్య సిబ్బంది చెప్పిన విషయాలు పట్ల సంపూర్ణ అవగాహన కలుగుతుందని తద్వారా మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలుగుతుందని, మహిళలు గర్భం దాల్చడానికి ముందుగా మానసికంగా సంసిద్ధం కావాలని,రక్తహీనత నివారించడానికి స్థానికంగా లభించే పచ్చని ఆకుకూరలు, కాయగూరలు,పండ్లు, తృణధాన్యాలు తదితర పౌష్టికాహారం తీసుకోవాలని,వైద్యుల సూచనలు పాటించాలని, బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం 3 సంవత్సరాల వ్యవధి,కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని తెలియజేశారు.డి ఎం.హెచ్.ఓ డాక్టర్ కే.రవికుమార్ నాయక్ మాట్లాడుతూ గర్భం దాల్చిన మహిళా 12 వారాల లోపు గ్రామం లోని ఎ.ఎన్.ఎం.దగ్గర నమోదు చేసుకోవాలని, ఐరన్ ఫోలిక్,క్యాల్షియం,బి.సి. మాత్రలు తప్పకుండా గర్భవతులు వేసుకోవాలన్నారు.ప్రతి గర్భవతి కచ్చితంగా గైనకాలజిస్ట్ డాక్టర్ చెకప్ లు చేయించుకుని వారి సూచనలు పాటించాలని, వారి సలహా మేరకు బర్త్ ప్లాన్ చేసుకోవాలని, సాధారణ ప్రసవం అయ్యేలా వ్యాయామాలు, పౌష్టికాహారం తెలుసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ టి. ఉషారాణి మాట్లాడుతూ

గర్భం దాల్చిన ప్రతి మహిళ కాన్పు తర్వాత తల్లి బిడ్డ క్షేమంగా (సురక్షిత మాతృత్వం) ఉండేలా ముందస్తుగా పరీక్షలు చేయించు కోవాలని,జిల్లా కేంద్ర ఆసుపత్రిలో సుశిక్షితులైన నర్సింగ్ సిబ్బంది,వైద్య నిపుణులు ఉన్నారని , వారి సూచనలు ప్రతి గర్భవతి పాటించాలని తద్వారా 90% సాధారణ ప్రసవాలు జరుగుతాయని తెలియజేశారు.

తదనంతరం స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్లు డాక్టర్ నీలిమ,డాక్టర్ సుప్రియ గర్భవతులకు, బాలింతలకు తగిన సూచనలు సలహాలు తెలియజేశారు. ఆస్పత్రిలో ప్రతిరోజు 10 నుండి 15 ప్రసవాలు జరుగుతాయని నెలలో 430కు పైగా డెలివరీలు జరుగుతున్నట్లు తెలిపారు.తర్వాత జిల్లా అదనపు కలెక్టర్ గారి చేతుల మీదుగా సురక్షిత మాతృత్వ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టర్ రవిశంకర్,డాక్టర్ ప్రశాంత్,ఆర్ఎంఓ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ కవిత డాక్టర్ సాత్విక,జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాలాచారి,నర్సింగ్ సూపరీశీడెంట్లు శైలజ,హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ,ఓరుగంటి శ్రీనివాసులు,నర్సింగ్ అధికారులు ఆనంద్, రూప,సువేదా, ప్రసన్న, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి,వివిధ గ్రామాల గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో హెల్త్ -వీక్ లో

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 8 మంగళవారంనాడు ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో" సురక్షిత మాతృత్వ మరియు లింగ నిర్ధారణ నిరోధక చట్టం" గురించి వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది .ఈ వర్క్ షాప్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ

, ముందస్తుగానే ప్రమాద సూచికలు ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి, దానికి అనుగుణంగా ప్రత్యేకమైన వైద్య సేవలు అందిస్తే మాతృ మరణాలు మరియు శిశు మరణాలను తగ్గించవచ్చునని,

లింగ నిర్ధారణ పరీక్షలు ఎవరైతే నిర్వహిస్తారో అటువంటి ప్రైవేట్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ రద్దు చేయబడుతుందని చట్టరీత్య వారు శిక్షింపబడతారని వివరించారు. గర్భిణీ స్త్రీనీ మూడు వారాలలోపే నమోదు చేసుకొని, క్రమం తప్పకుండా గర్భిణీ పరీక్షలు నిర్వహించి, ప్రమాద సూచికలను గుర్తించి, రక్తహీనతలు ఉన్నట్లయితే ఐరన్ మాత్రలతో పాటు పోషకాహారాన్ని అందించాలని, మధుమేహము, రక్తపోటు, థైరాయిడ్ ,మలేరియా, టీబీ మొదలగు లక్షణాలు ఉన్నట్లయితే క్రమం తప్పకుండా నిపుణులైన స్త్రీల వైద్య నిపుణులచే పరీక్షలను నిర్వహించి , వారి సూచన మేరకు క్రమం తప్పకుండా మందులను వాడినట్లయితే తల్లి మరణాలకు మరియు శిశు మరణాలు సంభవించకుండా సుఖప్రసవము అవుతుందని తెలిపారు.

అత్యవసర సమయాలలో 108 వాహనాలను మరియు గర్భిణీ పరీక్షలకు 102 వాహనాలను కూడా ఉపయోగించుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు గ్రామాలలో అంగన్వాడి ద్వారా అందించే పోషకాహార కార్యక్రమాలలో మరియు ఉప కేంద్రాలలో చేసే గర్భిణీ పరీక్షల సమయాలలో పోషకాహార వ్యాధినిరోధక టీకాలపోషకాహార ప్రాముఖ్యతలను వివరించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

అటు తర్వాత గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్. చంద్రశేఖర్ మాట్లాడుతూ, కుటుంబ నియంత్రణ కార్యక్రమము యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, కుటుంబ నియంత్రణలో శాశ్వత మరియు తాత్కాలిక పద్ధతులు ఉంటాయని, శాశ్వత పద్ధతులలో ప్రాసెక్టమి పురుషులకు ఆపరేషన్ చేస్తారని, ట్యూబెట్టమి ఆపరేషన్ స్త్రీలకు చేస్తారని, బిడ్డ బిడ్డకు ఎడం కొరకు తాత్కాలిక పద్ధతులైన ఓరల్ పిల్స్ అంత్ర ఇంజక్షన్లు ఇస్తారని వీటి ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. జి జి హెచ్ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్. ఉషారాణి మాట్లాడుతూ ప్రమాద సూచికలు ఉన్న గర్భిణీ స్త్రీలను తగు సమయాలలో ఉన్నతశ్రేణి ఆసుపత్రులకు తరలించాలని, ముందే తగు ప్రణాళికలను ఆరోగ్య కార్యకర్తలు తయారు చేసుకోవాలని, అదేవిధంగా గుండె సంబంధించిన జబ్బులతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలను ముందస్తుగానే హాస్పిటల్కు రావాలని అప్పుడే ప్రమాదం నుండి రక్షించవచ్చునని వివరించారు. ప్రసూతి అనంతరం చేసే వైద్య సపర్యల గురించి డాక్టర్ నిరంజని వివరించారు. ఈ వర్క్ షాప్

ప్రకృతి ప్రసాదించిన తాటి ముంజలు

శరీరంలోని వేడిని తగ్గించేందుకు ఔషధంగా తాటి ముంజలు

ములుగు జిల్లా ప్రజా ప్రతినిధి ఏప్రిల్ 8 ఏటూరు నాగారం వేసవికాలం రాగానే మనుషులకు వాతావరణం వీడెక్కడంతో పాటు ప్రకృతి రోడ్లు మనుషులు ఆ భానుడి ఎండకు తట్టుకోలేక జంతువులు మొక్కలు మనుషులు నీటి జల రాశులన్నీ వేసవికాలంలో చల్లటి ప్రాంతం కోసం వెతుకుతూ ఉంటాయి అలాగే మనుషులకు ప్రకృతి ప్రసాదించిన దేవుడి ప్రసాదంగా కూడా చెప్పుకోవచ్చు తాటి కల్లీ లేని ముంజలు మనిషి శరీరంలోని వీడిని తగ్గిస్తూ మనిషికి కావలసిన ప్రోటీన్లు విటమిన్స్ బి సి ఏ పలు

రకాల విటమిన్స్ మనిషి శరీరానికి అందజేస్తూ క్యాన్సర్ ను దూరం చేస్తూ మనషి శక్తిని ప్రసాదించడంలో ముందుంటుంది తాటి ముంజలు లేత కాయల తినడం వలన ఆరోగ్యానికి మేలు కలుగుతుందని వైద్యులు చెప్తున్నారు. అదే ముదిరిన కాయలు తినడం వల్ల కడుపునొప్పి రావడానికి కారణం అవుతుందని ప్రకృతి ప్రసాదించిన తాటి ముంజ వలన మనిషి శరీరానికి చాలా లాభాలు ఉన్నాయని తెలుస్తుంది వేసవికాలం రాగానే తాటి కల్లు తక్కువ రావడంతో చాలామంది గౌడ్స్ ఈ తాటి ముంజల తో చాలా సంపాదన సంపాదించుకుంటూ కుటుంబాన్ని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు

డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల ఆందోళన

అందోల్-జోగిపేట అంబేద్కర్ విగ్రహం జాతీయ రహదారి పైన

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 08 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:అందోల్ కుమ్మరి గూడెం, డబుల్ బెడ్ రూమ్,లలో నిండిన డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని నిరసన,కేసీఆర్ నిర్మించిన డబుల్ బేడ్ రూమ్ లు అని,పలు మార్లు అధికారులకు,ప్రజాప్రతినిధులకు, ఫిర్యాదు చేసిన పట్టించుకువడంలేదని, లబ్దిదారుల ఆవేదన, డబుల్ బెడ్ రూములలో, పేరుకు ,పోయిన డ్రైనేజ్, సమస్యను, పరిష్కరించకపోవడంతో, విష జ్వరాలు, ప్రభాలుతున్నాయని, లబ్ధిదారుల ఆవేదనచెందుతున్నారు, జోగిపేట అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి, నిరసన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు, వెంటనే స్పందించి, డ్రైనేజీ వ్యవస్థ క్లియర్ చేయాలని వారు అధికారులను ఈ సందర్భంగా కోరారు.....

వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు చొరవ తో నూతన కొనుగోలు సెంటర్ లు..

.ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 8 రైతన్న లకు ఏ ఇబ్బంది తలెట్టకుండా చర్యలు తీసుకోవాలి.. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఉ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క తేదీ : ఏప్రిల్ 08 వ తారీకు అనగా బుధవారం రోజున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఉ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క గారి చొరవతో ములుగు జిల్లాలోని ములుగు,మల్లంపల్లి,వెంకటాపూర్,తాడ్వాయి మండలంలో నూతన కొనుగోలు సెంటర్లను అబ్బాపూర్, రామచంద్రపురం, లక్ష్మీదేవి పేట,కాటాపురం, గ్రామాలలో నూతన సోసైటీ కొనుగోలు సెంటర్ల మంజూరు చేసినందుకు గాను వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు నూతన సెంటర్లు మంజూరు చేసినందుకు గాను కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క .

పింఛన్ డబ్బులు అందజేసిన సర్పంచ్

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతిని ఏప్రిల్ 8 ఏటూరు నాగారం వికలాంగుల పింఛన్ కోసం పలుమార్లు ఎంపీడీవో కార్యాలయానికి తిరిగిన పింఛన్ రాక నిరుత్సాహపడిన కుటుంబానికి మాట ఇచ్చిన ప్రకారం నేను సర్పంచ్ గా గెలిస్తే మీ అబ్బాయికి పింఛన్ ఇప్పిస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్న ముళ్ల కట్ట గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నుకోబడిన ఎన్నుకోబడిన ఈసం జనార్ధన్ ప్రజలకు పనిచేస్తానని ఇచ్చిన హామీల మేరకు ముళ్ళకట్ట గ్రామం లో గడిగ శ్రీకర్ ూ/సమ్మయ్య అమ్మ లక్ష్మీ గారి కుమారుడు ఈ అబ్బాయికి మాటలు రావు ఆ కుటుంబం ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ ఈసం జనార్దన్ వెంటనే ఎంపీడీవో ఆఫీసు లో అప్లై చేసి పింఛన్ ఇప్పించడం జరిగింది

దీనితో ఆ కుటుంబంలో సంతోష వాతావరణం నెలకొంది ఈ తరుణంలో సర్పంచ్ గారికి ఆ కుటుంబం తరపు నుంచి ధన్యవాదాలు తెలియజేశారు

పట్లూర్ వాస్తవ్యులు పెంటయ్య కూతురు,వివాహానికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్

వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 8 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పట్లూర్ వాస్తవ్యులు పెంటయ్య కూతురు వివాహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్లూర్ మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్, మూడుముళ్ల బంధం ఏడు జన్మల సంబంధంచక్కని జంట నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతోఆశీర్వదించబడాలని పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ సంతోషం వ్యక్తపరిచారు

ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలకు సమయం కేటాయించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 : వైద్య వృత్తి సవాళ్లతో కూడుకుందని,ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలకు కొంత సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్ లతో కలిసి వైద్య విద్యార్థుల కొరకు క్రీడా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వైద్య వృత్తిలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఈ నేపథ్యంలో ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతినిత్యం క్రీడలకు కొంత సమయం కేటాయించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల కొరకు ప్రభుత్వం 3 బస్సులను ఏర్పాటు చేసిందని, వైద్య విద్యార్థుల క్షేత్ర పర్యటనలు, ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల సందర్శన, ఇంటర్న్ షిప్ కొరకు ఈ బస్సులు ఉపయోగపడతాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 సం.ల నుంచి 15 సం.ల వరకు ఉపయోగంలో ఉంటాయని తెలిపారు. వైద్య విద్యార్థులు ప్రత్యేక విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కొరకు వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వైద్య విద్యార్థులు క్రీడలు, చిత్రలేఖనం, సంగీతం ద్వారా తమ ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. విద్యార్థుల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం క్రీడా సామాగ్రిని కేటాయించిందని, విద్యార్థులు వైద్య విద్యతో పాటు క్రీడలు, ఇతర సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని, విద్యపై మరింత ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో అడ్మిషన్ ప్రారంభం

హోళగుంద మండలం కేంద్రంలో బుధవారం జూనియర్ కళాశాలందు 2026 27 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ తెలిపారు పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ నెల ఆరో తేదీ నుండి కాషాల్లో దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని అన్నారు మొదటి విడత అడ్మిషన్ జూన్ 16వ తేదీ వరకు కొనసాగుతుంది కళాశాలలో ఎంపీసీ. బైపిసి. సీ ఈ ఎం ఈ సి గ్రూపులో ప్రవేశాలు పొందవచ్చు అని అన్నారు విద్యార్థులు తెలుగు లేదా ఇంగ్లీష్ మీడియంలో చేరవచ్చు అని అన్నారు ఆసక్తిగల విద్యార్థులు వెంటనే కళాశాలలో కాశాల సంప్రదించి అడ్మిషన్ తీసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు ఉత్తమ వసతులు అన్ని సబ్జెక్టులకు అధ్యాపకులు కూడిన ప్రభుత్వం కాషాల్లో చేరి ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలని ఆమె తెలిపారు

గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి: 08-04-2026, రంగారెడ్డి జిల్లా. గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సరైన వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల అధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వకాలంలో శారీరక వ్యాయామం ఉండేదని, కానీ మారుతున్న అలవాట్లకు అనుగుణంగా శారీరక వ్యాయామం తగ్గిందని, దీనికి తోడు మానసిక ఒత్తిడి ప్రతి ఒక్కరిలో పెరగడంతో చిన్న వయస్సులోనే వాధ్యులబారిన పడటం జరుగుచున్నదని అన్నారు. నేటి సమాజంలో సంపద కన్నా ఆరోగ్యమే ముఖ్యమని, ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. గర్భిణీ స్త్రీలు తగిన జాగ్రత్తలు, సరైన పోషకాహారం తీసుకుంటూ ఆశ వర్కర్ల సహాయంతో మెరుగైన వైద్య సేవలు పొందాలని, ప్రభుత్వ ఆసుపత్రిల లో జరుగుతున్న ప్రసవాలు రంగారెడ్డి జిల్లాలో 57% ఉందని తెలిపారు. ఎక్కువ మొత్తంలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించాలని వైద్య అధికారులకు సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక మహిళకు గర్భ నిర్ధారణ అయిన నాటి నుండి ప్రసవం అయ్యే వరకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర, జిల్లాలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలతో కూడా ప్రబలుతున్న డ్రగ్స్ సంస్కృతిని గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు సూచించారు.



అనంతరం ఎలిమినేడు ప్రాథమిక కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి వాక్సిన్ వేసుకున్న వారికి సర్టిఫికేట్ అందచేశారు. ఈ వ్యాక్సిన్ వల్ల జిల్లాలో జరుగుతున్న ప్రసూతి సేవలు మరియు ప్రసవానంతర సేవలు సంపూర్ణంగా అందిస్తున్నామని, జిల్లాలో మాతృ మరణాలు సంఖ్య గణనీయంగా తగ్గిందని , హెచ్ పి వి హ్యూమన్ పాపిలోమా వైరస్ అనే వ్యాక్సిన్ రంగారెడ్డి జిల్లాలో 22 సెంటర్లలో ప్రారంభించినట్లు జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖ అధికారి రంగారెడ్డి జిల్లా డాక్టర్ లలితా దేవి తెలిపారు.

ఈ కార్యక్రమరో గ్రామ సర్పంచ్ యాదమ్, పిడి డి ఆర్ డి ఓ మరియు సీడీపీఓ శ్రీలత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాధిక డాక్టర్ పూనం, డిప్యూటీ డి ఎం హే చ్ ఓ డాక్టర్ లక్ష్మీప్రసన్న, వైద్యాధికారులు డాక్టర్ మోహన్ డాక్టర్ రాజలక్ష్మి డాక్టర్ సంతోషి డెమో శ్రీనివాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల నియంత్రణపై కఠిన చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 : నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ. సి. పి.లు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు లతో కలిసి వ్యవసాయ,రెవెన్యూ,పోలీస్ శాఖల అధికారులతో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.నకిలీ పత్తి విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసే దళారులు, విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలానికి పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని,వారు సమన్వయంతో నకిలీ విత్తనాల సరఫరా చేసే దళారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసేలా రైతులకు వివరించాలని తెలిపారు.గ్రామాలలో దళారులు ఎవరైనా విడిగా పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.నకిలీ,నిషేధిత పత్తి విత్తనాల వినియోగం కారణంగా పెరిగే కలుపు తొలగించేందుకు గ్లైపోసిట్ మందు పిచికారి చేయడంతో భూసారం దెబ్బతింటుందని,క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పోలీసు,రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించాలని, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు.రైతులు ప్రభుత్వ అనుమతి గల విత్తనాలు మాత్రమే వినియోగించాలని తెలిపారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల వద్ద నకిలీ విత్తనాలు వాడకం వలన రైతులకు,పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు.లైసెన్సు లేని దుకాణాల ద్వారా విక్రయించే ఏ విత్తనమైన నకిలీ విత్తనంగానే పరిగణించబడుతుందని,రైతులు లైసెన్సు గల షాపుల ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని, సంబంధిత షాపుల వద్ద నుండి రసీదులు తీసుకోవాలని తెలిపారు.డిసిపి మాట్లాడుతూ... గత సంవత్సరము జిల్లాలో 17 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్టు చేయడం జరిగిందని, సుమారుగా 14 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. విత్తనం నాటే సమయానికి ముందే పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రారంభించి నకిలీ విత్తనాలను అరికట్టడంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారులు, ఏ డి ఏ లు,ఎస్సైలు,మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ ఇస్లాం :

ఆధ్యాత్మికత మరియు సమన్వయవాదం యొక్క సంప్రదాయం

భారతీయ ముస్లింలలో నేటి గుర్తింపు సంక్షోభాన్ని తరచుగా బాహ్య రాజకీయ శక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంగా చూస్తారు. అయితే, బాహ్య కఠిన భావజాలాల వల్ల స్థానిక, సమ్మేళన సంప్రదాయం క్షీణించడం అనే అంతే ముఖ్యమైన అంతర్గత పోరాటం కూడా జరుగుతోంది. ఇది మత ఆచరణలో మార్పును సూచిస్తుంది. దక్షిణాసియాలో ఇస్లాం పనిచేసే విధానంలో ఇది ఒక ప్రాథమిక మార్పు కూడా. భారతదేశంలో ఇస్లాం ఒక దిగుమతి చేయబడిన కఠినమైన మతం కాదు. బదులుగా, ఇది ఉపఖండంలోని సంక్లిష్టమైన సామాజిక మరియు సాంస్కృతిక స్వరూపానికి అనుగుణంగా మారగల సామర్థ్యం నుండి బలపడిన ఒక స్థానిక విశ్వాసం. ఈ వారసత్వం ఇప్పుడు కఠినమైన రచనాత్మక వివరణ భారతీయ ఇస్లాం యొక్క "భారతీయతను", దాని బలమైన నిర్వచన కాకుండా తప్పుగా చూస్తున్నాయి. మనం భారతీయ సమ్మేళనవాదంతో తరచుగా ముడిపడి ఉన్న భావోద్వేగాలను అధిగమించి, ఈ విశ్వాసాన్ని ఈ నేలకు స్వదేశీయం చేసిన మేధో మరియు సామాజిక చట్రాలను తీవ్రంగా పునరుద్ధరించుకోవాలి.

భారతదేశంలో ఇస్లాం యొక్క చారిత్రక విజయల కేవలం భాషలోనే కాకుండా, సామాజిక మరియు ఆధ్యాత్మిక భావనలలో కూడా అనుగుణంగా మారగల దాని సామర్థ్యంపై ఆధారపడి ఉంది. 13వ, 14వ శతాబ్దాల సూఫీ సంప్రదాయాలు, ఇస్లాం యొక్క విదేశీ మూలానికి మరియు భారతదేశంలోని సామాన్య ప్రజల జీవన వాస్తవికతకు మధ్య ఒక కీలకమైన వారధిగా నిలిచాయి. చిష్తి యొక్క ఖంకహాస్ మరియు సుహ్రావర్ది సంప్రదాయాల ఖార్జీలు కేవలం ఆధ్యాత్మిక ఆశ్రమాలు మాత్రమే కావు, అవి ఇస్లామిక్ తత్వశాస్త్రం, భారతీయ తాత్విక మరియు విభిన్న మత సంప్రదాయాలతో మమేకమయ్యే ప్రదేశాలుగా ఉండేవి. ఇది, స్థానిక సంప్రదాయాలు మరియు ఆచారాలకు అనుగుణంగా మారుతూనే, తన మూల పద్ధతులను నిలుపుకున్న ఇస్లాం రూపాన్ని సృష్టించింది. ఈ అనుకూలత, ఇస్లాం ఒక విదేశీ మతంగానో లేదా ఉన్నత వర్గాల మతంగానో మిగిలిపోకుండా, భారతదేశ సాంస్కృతిక గుర్తింపులలో ఒకటిగా మారేలా చేసింది. ఇది స్థానిక మాండలికాలు, రూపకాలు మరియు ఆచారాల ద్వారా నేటికీ వ్యక్తమవుతూనే ఉంది.

అయితే, ఇటీవలి దశాబ్దాలు మరింత స్వీయ-స్పృహతో కూడిన, సంస్కరణవాద ప్రేరణ వైపు ఒక మార్పుకు నాంది పలికాయి. కొన్ని ఉద్యమాలు శుద్ధీకరించబడిన' ఇస్లాం కోసం వాదించడం ప్రారంభించాయి. ఆధునిక యుగంలో, గ్రంథాల యొక్క ఈ అక్షరార్థ వ్యాఖ్యానం విశ్వ వలయం ద్వారా మరియు ఈ మార్పు ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా సృష్టించబడిన విషయ వ్యాప్తి ద్వారా మరింతగా బలపడింది. ఈ భావజాలం, దర్గాల ఆరాధన, పండుగల వేడుకలు మరియు ఉమ్మడి సాంస్కృతిక ఆచారాలలో భాగస్వామ్యం వంటి లక్షణాలతో కూడిన, కలుషితమైన లేదా దారి తప్పిన భారతీయ ఇస్లాంగా వర్గీకరించబడిన దానికి వ్యతిరేకంగా, ఒక శుద్ధమైన ఇస్లాంను ప్రదర్శిస్తుంది.

ఈ సాంస్కృతిక నష్టం వల్ల భారతీయ ముస్లింలు మేధోపరంగా ఆపారమైన మూల్యం చెల్లించారు. ఇది ఆ సమాజాన్ని తమ వారసత్వాన్ని అనుమానంతో చూసేలా ప్రేరేపిస్తోంది. భారతదేశపు వైవిధ్యభరితమైన సమాజంలో కలిసిమెలిసి జీవించడానికి, వర్తిల్లడానికి వీలు కల్పించే సాధనాలను అది కోల్పోతోంది. సమ్మేళనవాదం (సింక్రటిజం) భారతీయ ముస్లింలు తమ మతపరమైన గుర్తింపును రాజీ పడకుండా విస్తృత భారతీయ కథనంలో పాలుపంచుకోవడానికి వీలు కల్పించింది. ఉమ్మడి భాషలు, కవిత్వం, వాస్తుశిల్పం మరియు సంగీతం ఒక ఉమ్మడి నాగరికతా భూమికను అందించాయి. ఏకపక్ష అక్షరార్థవాదం కోసం దీనిని విస్మరించే ప్రయత్నాలు, ముస్లింలను 'ఇతరులు'గా, వారి విధేయతలు మరియు సాంస్కృతిక అనుబంధాలు వేరేచోట ఉన్నాయని చిత్రీకరించే బాహ్య మతపరమైన కథనాన్ని ఆ సమాజం అనుకోకుండా ధృవీకరించేలా బలవంతం చేస్తున్నాయి.

ఈ కఠినత్వం తరచుగా ఇస్లామిక్ న్యాయశాస్త్ర యొక్క వాస్తవికతను విస్మరిస్తుంది. ఇది చారిత్రాత్మకంగా సందర్భం (జమాన్) మరియు ప్రదేశం (మకాన్) యొక్క ప్రాముఖ్యతను గుర్తించింది. అబుల్ కలాం ఆజాద్ లతో సహా భారతీయ ఇస్లాం పండితులు, మతం తన పరిసరాల ప్రత్యేకతలతో మమేకం కావాలని అర్థం చేసుకున్నారు. ఆజాద్ ముత్తహిదా భౌమియత్ (సమ్మేళన జాతీయవాదం) యొక్క దృక్పథాన్ని వ్యక్తీకరించారు, ఇది కేవలం రాజకీయ వ్యూహం మాత్రమే కాకుండా ఒక వేదాంతపరమైన వాదన. ఆయన వాదించినదేమంటే ఇస్లాం యొక్క సార్వత్రిక సందేశాన్ని భారతదేశ చారిత్రక మరియు భౌగోళిక వాస్తవాలతో ఏకీకృతం చేయవచ్చు.

సందర్భరహితమైన అక్షరార్థ అక్షరార్థవాదం వైపు పయనించడం ఈ మేధో వారసత్వాన్ని తిరస్కరించడాన్ని సూచిస్తుంది. ఇది విశ్వాసంతో కూడిన దృఢమైన, విశ్లేషణాత్మక సంబంధాన్ని బాహ్య రూపాలకు కట్టుబడి ఉండటంతో భర్తీ చేసి, రక్షణాత్మకమైన మరియు ప్రతిచర్యాత్మకమైన ఇస్లాం రూపాన్ని సృష్టిస్తుంది. అందువల్ల, భారతీయ ఇస్లాం యొక్క సమ్మేళన మరియు ఆధ్యాత్మిక మూలాలను పునరుద్ధరించడం భవిష్యత్తుకు అత్యంత ఆవశ్యకం.

దీని అర్థం. ఒకరి విశ్వాసాన్ని వారి సొంత సాంస్కృతిక సందర్భంలో నిర్వచించుకునే హక్కును పునరుద్ఘాటించడం.

భారతదేశంలోని ఇస్లామిక్ అనుభవంలో దర్గాలు, మసీదులు కేంద్రంగా ఉన్నాయని గుర్తించడం ఇందులో ఇమిడి ఉంది. సూఫీ-భక్తి పరస్పర చర్యలు సన్నగిల్లినవి కాదు, అవి నూతన ఆచరణా రూపాలను సృష్టించిన ఆధ్యాత్మిక సమావేశాలని అర్థం చేసుకోవడం దీని ఉద్దేశం. ఈ వారసత్వాన్ని పరిరక్షించడం అంటే భారతదేశ సామాజిక నిర్మాణాన్ని పరిరక్షించడమే.

పక్షపాతం మరియు శుద్ధతావాదం అనే రెండు శక్తుల ద్వారా తమ గుర్తింపును చదును చేయడాన్ని ప్రతిఘటించడమే నేటి భారతీయ ముస్లింల ముందున్న సవాలు. ఆధ్యాత్మికత మరియు సమ్మేళన సంప్రదాయాన్ని గౌరవించడం వెయ్యి సంవత్సరాలుగా విశ్వాసాన్ని నిలబెట్టింది, నిలబెడుతూనే ఉంటుంది.. భారతీయ ముస్లింలు ప్రస్తుత కఠినమైన, విభజనవాద భావజాలాలకు శక్తివంతమైన ప్రత్యామ్నాయ కథనాన్ని అందించగలరు.

ఇస్లాం అనేది మనుగడ కోసం ఏకాంతం అవసరమయ్యే పెళుసైన దిగుమతి కాదని, బహుళత్వపు వెలుగులో ఎల్లప్పుడూ వర్ధిల్లుతున్న ఒక స్థితిస్థాపక, సజీవ సంప్రదాయమని వారు నిరూపించగలరు. భారతీయ ఇస్లాం భవిష్యత్తు, సంకోచం లేకుండా ముస్లింగా మరియు నిస్సందేహంగా భారతీయంగా ఉండగల దాని సామర్థ్యంలోనే ఉంది -- ఈ సమ్మేళనం కేవలం ఒక అవకాశం మాత్రమే కాదు, చారిత్రాత్మకంగా ఒక వాస్తవం.

డి ఎమ్ ఎఫ్ టి సీసీ రోడ్లు పనులు ప్రారంభం

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 : మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో సీ సీ రోడ్డు పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సాయి కిరణ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కారుకూరి రాంచేందర్,టీపీసీసీ జాయింట్ కన్వీనర్ నాథరీ స్వామి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగతి సత్యనారాయణ పెర్కపల్లి గ్రామ పంచాయతీ లోని 6 వ వార్డులో డి ఎమ్ ఎఫ్ టి 5 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే వినోద్ వెంకట స్వామి ఆదేశానుసారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కారుకూరి రాంచేందర్ నాయకత్వంలో టీపీసీసీ జాయింట్ కన్వీనర్ నాథరీ స్వామి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ సమక్షంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో బెల్లంపల్లి నియోజకవర్గం అధికార ప్రతినిధి బత్తుల రవి లంబాడి తండా సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్ ఉప సర్పంచ్ రంగా ప్రశాంత్,పెర్కపల్లి సర్పంచ్ జరుపుల సాయికిరణ్,ఉప సర్పంచ్ సింగతి శ్యామల,వార్డ్ సభ్యులు బోలిశెట్టి సుధాకర్,అచ్చే స్వామి,చిలుముల వెంకట స్వామి,పెర్కపల్లి కాంగ్రెస్ నాయకులు బాకం కొమురయ్య,సందేలా మల్లేష్,సింగతి ప్రభాకర్ బాకం అంజయ్య,ముత్తె కొమురయ్య,కుదిరే తిరుపతి, సందేలా రాజశేఖర్,బాకం నాగేష్, కుదిరే బాపు,కుదిరే రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పీ ఎన్ జీ ఏర్పాటుపై కలెక్టర్ సమీక్ష

రాజన్న సిరిసిల్లజిల్లా, ఏప్రిల్ -08 (ప్రజాబలం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలో పీ ఎన్ జీ (పైప్డ్ నాచురల్ గ్యాస్) కనెక్షన్ల ఏర్పాటు పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఓసీఎల్ అధికారి రాహుల్ సింగ్, పౌర సరఫరాల శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమావేశమయ్యారు.పెద్దపల్లి జిల్లా రామగుండంలో పీ ఎన్ జీ (పైప్డ్ నాచురల్ గ్యాస్) ద్వారా సరఫరా అవుతుందని అధికారులు తెలిపారు. తర్వాత కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో పీఎన్ జీ ద్వారా సరఫరా చేయనున్నామని అధికారులు వివరించారు.కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా అధికారి ఎల్ బుచ్చిబాబు, ఈఈ సుదర్శన్ రెడ్డి, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఉద్దిన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, మిషన్ భగీరథ, విద్యుత్, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా జిల్లాలో నేర నియంత్రణ, పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించబడనుంది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, టెక్నాలజీ వినియోగంతో పోలీసింగ్ను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన భద్రత అందించడమే లక్ష్యమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాల మానిటరింగ్ ఈ కేంద్రం ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, వెల్ఫేర్ ఆర్ ఐ సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీకి జర్నలిస్టుల ఎంపిక....

నాగర్ కర్నూల్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా పలువురు జర్నలిస్టులను ప్రభుత్వం ఎంపిక చేసింది. టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, డైలీ న్యూస్ పేపర్కు చెందిన సీనియర్ జర్నలిస్టు పలుస విజయ్ కుమార్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిగా జి. సాయిలు సాగర్, ఫోటో జర్నలిస్టు ప్రతినిధిగా నేతాజీ గౌడ్, మీడియం డైలీ న్యూస్ పేపర్ నుండి ఎం. శ్రీనివాసులు, ఉర్దూ డైలీ న్యూస్ పేపర్ నుండి ముబిన్ అహ్మద్ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి అక్రిడేషన్ కమిటీకి ఎంపిక చేసినందుకు తెలంగాణ మీడియా అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

చలివేంద్రాన్ని ఏర్పాటు

రాజన్న సిరిసిల్ల జిల్లా,ఏప్రిల్ 8 (ప్రజాబలం ప్రతినిధి)సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ నాగేంద్రచారి ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విచ్చేసిన పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఫార్మసీ సభ్యులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ఏర్పాటు

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 8 వాజేడు ములుగు ను కలుపుతూ అంతర్ రాష్ట్ర సరిహద్దుగా చతిస్గడ్ మహారాష్ట్ర బీజాపూర్ సుకుమా ములుగు జిల్లాకు సరిహద్దులుగా ఉన్నాయి దీనితోయాసంగి(రబీ)2025 - 26 సీజన్ ప్రారంభమైన సందర్భంగా ఇతర రాష్ట్రాల సరిహద్దుల నుండి ములుగు జిల్లాకు వచ్చే వరి ధాన్యం తనిఖీ చేయుటకు గాను అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామమునందు ఏర్పాటు చేయడం ఏర్పాటు చేయుటకు గౌరవ అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి ప్రారంభించారు. వీరితోపాటు ములుగు జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీ సయ్యద్ షా ఫైసల్ హుస్సైని పాల్గొన్నారు కార్యక్రమంలో జిల్లా మేనేజర్,పౌరసరఫరాల కార్పోరేషన్ శ్రీమతి ఎస్ కృష్ణవేణి, తాసిల్దార్ వాజేడు శ్రీనివాస్ డిప్యుటి తాసిల్దార్ సివిల్ సప్లైస్ విజయ్ కుమార్, డిప్యూటి తాసిల్దార్ వాజేడు రాంసింగ్ ఇతర రెవెన్యూ,వ్యవసాయ శాఖ అధికార్లు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com